




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 294, పేజీలు : 10+4 వెల : 6.50


## బెంగాల్ కొత్త గవర్నర్‌గా ఆనంద్ బోస్ ప్రమాణం

5లో

## 'సుప్రీం'లో మరో నాలుగు కొత్త బెంచ్‌లు



## ప్రధానికి తలూపేవారే ఎన్నికల చీఫ్‌లా?

● ఫిర్యాదులు వస్తే ప్రధానిపై చర్యలు తీసుకోగలరా? ● ఇసి స్వతంత్ర వ్యవస్థగా ఉన్నదా? ● శేషన్ తరహా సిఇసిలు అవసరం ● గోయల్‌ను ఎన్నికల కమిషనర్‌గా నియమించడంలో ఆంతర్యం ఏమిటి? ● నియామక ఫైళ్లు సమర్పించండి ● కొరడా ఝుళిపించిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ, నవంబరు 23:** భారత ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామకాలకు సంబంధించి అనుసరించిన విధానాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. అంతేకాకుండా ఈనెల 19వ తేదీ అరుణ్‌గోయల్‌ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియామకం చేసిన సందర్భానికి సంబంధించిన ఫైళ్లు మొత్తం నివేదించాలని ఆదేశించింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం గోయల్ నియామకంలో ఎలాంటి విధానం జరిగింది. అత్యవసరంగా వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న వెనువెంటనే ఎన్నికల కమిషనర్‌గా నియమించడంలో ఆంతర్యం ఏమిటని సందేహాలు వ్యక్తంచేసింది. స్వతంత్ర వ్యవస్థ అవసరమని, కొల్లిజియం లాంటి వ్యవస్థను ఏర్పాటుచేసి అందులో ఛీఫ్‌జస్టిస్‌ను కూడా ఏర్పాటుచేయాలని దాఖలైన పిటిషన్లపై సుప్రీం ధర్మాసనం విచారణచేస్తూ ఘాటైన వ్యాఖ్యలుచేసింది. అరుణ్‌గోయల్ నియామకాన్ని హక్కుల కార్యకర్త, న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ కోర్టుదృష్టికి తెచ్చారు. జస్టిస్ కెఎంజోసేఫ్ అధ్యక్షతన ఉన్న ≫2



## పిసిసి కొత్త చీఫ్‌గా గిడుగు రుద్రరాజు

### ప్రచార కమిటీ చైర్మన్‌గా హర్షకుమార్, మీడియా కమిటీకి తులసిరెడ్డి

**విజయవాడ,నవంబరు 23, ప్రభాతవార్త:** ఎపి పిసిసి అధ్యక్షునిగా పార్టీ సినియర్ నేతగా వున్న రుద్రరాజును నియమించారు.ఆయన నియమాక పత్రాన్ని ఎఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్వయంగా ప్రకటించారు.ఇదే సందర్భంలో సుంకర పద్మశ్రీ, మస్తాన్‌వలీ, జంగా గౌతమ్‌ను ఏఐసిసి నియమించింది. క్యాక్రమాల కార్యాచరణ కమిటీ అధ్యక్షునిగా మాజీ ఎంపీ ≫2

# ● ప్రతి బుధవారం మంత్రులు సెక్రటేరియట్‌లో ఉండాలి

### ఇతర సమయాల్లో ప్రజలతో మమేకమవ్వాలి: సిఎం జగన్ ఆదేశం

### 'గడపకు,గడపకు' కార్యక్రమంలో విధిగా పాల్గొనాలి

### గ్రామ, వార్డు సచివాలయాలను పర్యవేక్షించాలి: సిఎం



**విజయవాడ.నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరో కిలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర మంత్రులు విధిగా ప్రతి బుధవారం సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.సాధారణ సమయంలో తమ మంత్రిత్వ శాఖల కార్యకలపాలను పర్యవేక్షిస్తూ అధికార యంత్రాంగం నుంచి అభివృద్ధికి సంబంధించి సమగ్ర పురోగతిని తెలుసుకోవాలని కోరారు.అంతేకాకుండా ప్రతి మంత్రి తాము ఇన్‌చార్జీగావున్న జిల్లా నియోజకవర్గాల్లోను. తమ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గడప, గడప కార్యక్రమాల్లో నిర్దిష్ట వారాల్లో, తేదిల్లో పాల్గొవాలని సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి వారి అవగాహన కల్పించాలనికోరారు. నియోజకవర్గాల్లోన్ని అన్ని గ్రామ సచివాలయాలను కవర్ చేసుకుంటూ అక్కడి పనితీరు సమీక్షించాలన్నారు. వాటి పరిధిలో అమలు చేసిన వాగ్దానాలు,చేయాల్సిన పనులపై అధికారుల నుంచి నివేదికలు తీసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సందర్భంలో మంత్రులు నిరంతరం ప్రజలతో మమైకమవ్వాలని ఆయన ఆదేశించారు. దీంతో పాటుగా మంత్రులు తమ,తమ శాఖలపై పట్టుతో పాటుగా ప్రభుత్వ విధానాలపై సమగ్ర అవగాహన కలిగివుండాలని ముఖ్యమంత్రి మంత్రులకు మార్గదర్శనం చేసారు.ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం మంత్రులందరికి తాజా మార్గదర్శకాలపై ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రులు సచివాలయంలో ఖచ్చితంగావారంలో ఒకరోజు అందుబాటులో ఉండటం వలన కార్యనిర్వాహణా వ్యవహారాలు వేగవంతంగా జరుగుతాయని ముఖ్యమంత్రి జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఆయా మంత్రిత్వ శాఖకు నిర్దేశించిన చాంబరుల్లో మంత్రులు ఉండటం వలన వివిధంశాలకు సంబంధించి ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులను పరిష్కరించడానికి వీలుచేకూరుతుంది. దీనితో పాటుగా ఆయన మంత్రిత్వ శాఖల కార్యనిర్వాహక వర్గం పని తీరును పర్యవేక్షించడానికి వీలు చేకూరుతుంది. ముఖ్యమంత్రి జగన్ అమలులోకి తీసుకుని వచ్చిన నవరత్నాలు పథకాలతో పాటు,వివిధ సంక్షేమ కార్య క్రమాలు కార్యచరణలో అమలు చేసే సందర్భంలో 25 మంత్రిత్వశాఖల ప్రత్యక్ష,పరోక్ష ప్రమేయం వాటితో ఉంటుంది.ఈ దశలో ఆయా పథకాలకు సంబంధించి అమలు విషయంలో ఆయా మంత్రిత్వశాఖల్లో కార్యనిర్వాహక వ్యవస్థ మందగిస్తే ఆ ప్రభావం ఖచ్చితంగా ≫2



## జి20 సన్నాహక సదస్సు: చంద్రబాబుకు ఆహ్వానం

### డిసెంబరు 5న బాబు ఢిల్లీకి

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్‌లో వచ్చే ఏడాది నిర్వహిస్తున్న జీ-20 దేశాల కూటమి సమావేశ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 5న ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తుంది.ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా హోదాలో విపక్షనేత చంద్రబాబుకు ఆహ్వానం అందించింది.ఇందులో పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు డిసెం ≫2

## అంగన్‌వాడి పోస్టుల భర్తీపై స్టే ఎత్తివేత

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్ వాడి సూపర్‌వైజరు పోస్టుల భర్తీకి ఇప్పటి వరకు అడ్డంకిగా మారిన స్టేను ఏపీ హైకోర్టు ఎత్తివేసింది.దీంతో ఈ పోస్టుల భర్తీకి ఏపీ ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లయింది. అంగన్‌వాడీ సూపరవైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎపి ప్రభుత్వం ప్రారంభించింది.ఈ క్రమంలో నియామక ప్రక్రియలో అవకతవకలుజరిగాయంటూ గతంలో కొంత ≫2

## సత్యసాయి శతజయంతి యేడాదిపాటు సాగాలి

### లక్షలాదిమందికి ప్రాణదాత.. శాంతిదూత

### 150 దేశాలలో సాయిసంస్థ సేవలు అమోఘం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



బుధవారం ప్రశాంతినిలయంలో జరిగిన సత్యసాయి జయంతి వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువైన సత్యసాయి బాబా ఓ శాంతిదూత, లక్షలాది మంది ప్రాణదాత... అవతార పురుషుడని కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాలు సభామందిరంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఓ వ్యక్తి సకలజనులచేత మతాలకు, కులాలకు అతీతంగా పూజించ ≫2

## హింస, విద్వేషాలకు వ్యతిరేకంగానే జోడో యాత్ర: రాహుల్

5లో






బుధవారం గోవాలో జరుగుతున్న 'ఇఫి' వేడుకల్లో డైరెక్టర్ ఖుస్నోరా, తదితరులు

# సెక్రటేరియట్‌లో ఉండాలి

ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అందుకనే ఆయన ప్రతి పర్యాయం అధికారుల సమావేశంలో క్షేత్రస్థాయి నుంచి కమీషనర్ స్థాయి వరకు, ప్రత్యేకించి జిల్లాలో కింది స్థాయి నుంచి కలెక్టరుల వరకు నిరంతరం విధుల నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తున్నారు. ఈ విషయంలో ఆయన పదే, పదే జిల్లా కలెక్టరు, సమాంతరం, ఆపై అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యకలపాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అంతేకాకుండా సాధ్యమైనంత వరకు జిల్లా కలెక్టరు నెలలో 15 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. పల్లె నిద్రలు చేయాలంటూ ఆదేశాలు జారీచేసారు. తాను సైతం గ్రామాల యూనిట్లుగా అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు నేరుగా వస్తానని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఇప్పటికే ఆయన క్షేత్రస్థాయి పర యటనలు ప్రారంభించాల్సి ఉండగా, బడ్జెట్ సమావేశాలు తదితరంశాల దృష్ట్యా కార్యక్రమాన్ని ఏప్రిల్ మాసాంతానికి వాయిదా వేసుకున్నట్లు సిఎంఒ వర్గాల సమాచారం. అధికారులు, ముఖ్యమంత్రి దిశలో మంత్రులు ఉండాలని జగన్ అభిలషిస్తున్నారు. గతంలో మంత్రులు ప్రతి మంగళవారం, బుధవారం విధిగా సచివాలయానికి రావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు, ఇందుకు అనుగుణంగా ఆయన మంత్రివర్గ సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేసారు., అయితే పరిపాలనా పరంగా ప్రభుత్వం తీసుకుని వచ్చిన సౌలభ్యత తదితరంశాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వారంలో ఒక రోజు ఖచ్చితంగా మంత్రులు సచివాలయంలో ఉండాలని ఆదేశించారు. అంతేకాకుండా వార్షికప్రణాళిక రూపకల్పన, శాసనసభా సమావేశాలు, మంత్రివర్గం విధానపరంగా నిర్ణయాలు తీసుకునే సందర్భాల్లోను మంత్రులు ఖచ్చితంగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని జగన్ నిర్దేశించారు. సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలు తీర్చడానికి వీలుగా ప్రభుత్వం చేపట్టిన పనులు క్షేత్రస్థాయిలో ఏలా జరుగుతున్నాయనే అంశంపై మంత్రులు ఇకపై తరచుగా పర్యవేక్షణ నిర్వహించాలి. గ్రామసచివాలయాలంటే ఇంచుమించుగా కీలక సచివాలయ విధులన్ని ప్రజల దగ్గరకు వచ్చాయనే భావన, వాస్తవం వారిలో బలపడే రీతిలో మంత్రులు ప్రజల మధ్యలో ఉండి కల్పించాలని జగన్ ఆకాంక్షిస్తున్నారు. నిజానికి గ్రామ సచివాలయాలు 523 పౌరసేవలను, 10 నుంచి 12మంది ఉద్యోగుల ద్వారా రెండు వేలమంది ప్రజలకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందిస్తుంది. అంటే దాదాపు ప్రభుత్వ విధాన నిర్ణయాలు గ్రామస్థాయిలో అమలు జరిగిపోతున్నాయి. ఈ దశలో రాష్ట్ర కార్యనిర్వాహణ వ్యవస్థ(సచివాలయం) ప్రాధాన్యత కీలక నిర్ణయాల దృష్ట్యా మాత్రమేననే విషయాన్ని కార్యచరణ పరంగా మంత్రులు ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రి మంత్రులకు ఆదేశించినట్లు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మంత్రులు వారంలో ఒక పర్యాయం అంటే ఖచ్చితంగా బుధవారం విధిగా సచివాలయానికి రావడంద్వారా మరింత ప్రయోజనం ఉంటుందంటున్నారు. దీని వలన గ్రామ సచివాలయాలు పరిధి దాటిన సమస్యలను, ఇతరత్రాలను పరిష్కరించడానికి వీలవుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడుతున్నారు. ఈ విధానం గతంలో అమలులో ఉన్నా కోవిడ్ అనంతర పరిస్దితుల్లో మంత్రులంతా ఆయా సందర్భాల్లో తప్పించి అందుబాటులో ఉండటంలేదని ముఖ్యమంత్రి ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుసుకున్నారు. ఆయా కార్యాలయాల పరిధిలో ఏ పని పెండింగ్ ఉండకూడదని ఆయన మంత్రులకు స్పష్టం చేసారు.

# ఎన్నికల చీఫ్‌లా?

ధర్మాసనం ఎన్నికలసంఘానికి సంబంధించి దాఖలయిన పిటిషన్లపై విచారణచేస్తూ అరుణ్‌గోయల్ నియామకాన్ని కూడా ప్రస్తావించింది. ప్రశాంత్‌భూషణ్ తన వాదనను వినిపిస్తూ గోయల్ జటిలే రిటైర్ అయిన ఐఎఎస్ అధికారి అని వెనువెంటనే కేంద్ర ఎన్నికల సంఘంలో ఒక కమిషనర్‌గా నియమితులయ్యారన్నట్లు గుర్తుచేసారు. చీఫ్ రాజీవ్‌కుమార్, మరో కమిషనర్ అనూప్‌చంద్రపాండేలతోపాటుమూడో కమిషనర్‌గా గోయల్ ఉన్నారన్నారు. గతగురువారం వరకూ అరుణ్‌గోయల్ సెక్రటరీస్థాయిలోప్రభుత్వంలోపనిచేసారని, హఠాత్తుగా ఆయనకు విఆర్ఎస్ ఇచ్చారని, శుక్రవారమే ఆయన్ను ఎన్నికల కమిషనర్‌గా నియమించారని ప్రశాంత్‌భూషణ్ స్పష్టంచేసారు. 60 ఏళ్లవయసులో ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ గోయల్ రిటైర్ కావల్సి ఉండగ కూడా ఆయన చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది లేవనెత్తిన అభ్యంతరాలను కోర్టు తిరస్కరించింది. అటార్నీజనరల్ ఆర్ వెంకటరమణి మాట్లాడుతూ వ్యక్తిగత అంశాలను బెంచ్‌పై ప్రస్తావించడం తగదని అన్నారు. దీనిపై బెంచ్ న్యాయమూర్తులు స్పందిస్తూ ఈనియామకాల్లో అనుసరిస్తున్న విధానం మేం చూడాలనుకుంటున్నామని, ఈ అంశాన్ని వ్యక్తిగత అంశంగా పరిగణించలేమని, ఆనరికార్డుల్లోనే పరిశీలిస్తామన్నారు. రేపటివరకూ మీకు వ్యవధి ఇస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఎన్నికలసంఘం వెబ్‌సైట్‌ప్రకారం అరుణ్‌గోయల్ సోమవారం అంటే నవంబరు 21వ తేదీ ఛార్జితీసుకున్నారు. 1985 బ్యాచ్‌పంజాబ్‌కేడర్ ఐఎఎస్ అధికారి. సెక్రటరీగా రాజీనామాచేసారని, భారత భారీ పరిశ్రమల శాఖలో 37 ఏళ్లకుపైగా సర్వీసులో ఉన్నారని ప్రశాంత్‌భూషణ్ గుర్తుచేసారు. 2025 ఫిబ్రవరిలో రాజీవ్‌కుమార్ ఆపదవినుంచి వైదొలిగిన వెంటనే అరుణ్‌గోయల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ అవుతారు. ఇందుకోసమే గోయల్‌ను హడావిడిగా ఎన్నికల కమిషనర్ నియమించారని వాదనలు వినిపించారు. ఎన్నికల కమిషనర్ అంటే స్వయంప్రతిపత్తితో ఉండాలని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు టిఎన్‌శేషన్ తరహా ప్రముఖులు అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. శేషన్ పనిచేసిన తర్వాతే ఎన్నికల కమిషనర్‌గురించి ప్రజలకు తెలిసిందని న్యాయమూర్తులు కూడా వివరించారు. అవసరమైతే ప్రధానమంత్రినిసైతం అభిశంసించే సమర్థత కలిగి ఉండాలని, ఆస్థాయి ఇపుడు ఉందా అని కోర్టుప్రశ్నించింది. అధికారంలో కొనసాగేందుకు ప్రభుత్వాలు తమకు అనుకూలమైనవారిని నియమించుకోవడం సహజమని అయితే ఎన్నికల కమిషన్ లాంటి స్వయంప్రతిపత్తిసంస్థలకు ఎంతమాత్రం తగదని న్యాయవాది భూషణ్ పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయించడంకంటే ఈ నియామకం వ్యవస్థ ఒక విస్తృత స్థాయి కమిటీ నిర్ధారించడమే మంచిదని, ఇపుడు ఈ మర్మం ఎంతోఅవసరం అని కోర్టు అభిప్రాయపడింది. ఈసందర్భంగా కోర్టు రాజ్యాంగంలోని 324వ అధికరణం ప్రస్తావించింది. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన అధికరణం కూడా గుర్తుచేసింది. కమిషనర్ల నియామకానికి సంబంధించి ఒక విధానం ఉండాలని, ఇందు కోసం ఒక చట్టం పార్లమెంటును రూపొందించి ఆమోదింపచేయాలని, ఈఎంపిక విధానంపైనే స్పష్టమైన చట్టం ఉండాలని నిర్దేశించిందని, దురదృష్టవశాత్తూ 72 ఏళ్లుగా అదిరాలు ఎక్కడా లేదని ధర్మాసనం గుర్తుచేసింది. 1991లో ఉన్న చట్టం ప్రభుత్వం ప్రస్తావించింది. ప్రధాని ఆధ్వర్యంలోని కేబినెట్ రాష్ట్రపతికి పంపించే సాంప్రదాయం ప్రస్తావించింది. అయితే ఈకేబినెట్‌నిర్ణయం ఒక అధికారిని ఎంపికచేయడం మాత్రమేనని కోర్టు మరకలుచేసింది. ఎన్నికలసంఘం నియామకాల్లో కోర్టుప్రమేయంపై అతి తక్కువ సంఖ్యలు నలు అత్యంత అరుదుగా మాత్రమే ఉన్నాయని, ఎన్నికల సంఘం కమిషనర్ హోదాను పరిరక్షించడమే తమ కర్తవ్యమని ప్రభుత్వ న్యాయవాదిచేసిన వాదనను కోర్టు తిరస్కరించింది. సీనియర్ అధికారులతో జాబితా రూపొందుతుందని, న్యాయశాఖకు జాబితా వెళుతుందని, ఆతర్వాతప్రధానికి వెళుతుందని ప్రభుత్వ న్యాయవాది వెంకటరమణి తెలిపారు. ప్రస్తుత వ్యవస్థ సజావుగా సాగుతోందని, కోర్టు జోక్యంచేసుకోవాల్సిన అవసరం లేదని వాదించారు. దీనిపై ధర్మాసనం న్యాయమూర్తులు స్పందిస్తూ ప్రస్తుత వ్యవస్థ సక్రమంగా లేదని తాము చెప్పడంలేదని, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత కొనసాగాలన్నదే తమ అభిమతమని అన్నారు. కోర్టు ఈనియామక ప్రక్రియలో జోక్యం అనవసరమని, ప్రభుత్వం నియమించే ప్రతి ఒక్కరిపైనను కోర్టుదృష్టికి తీసుకురావడం కష్టమని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అయితే ప్రస్తుత కమిషనర్ నియామకమే నిబంధనలకు అనుగుణంగా జరిగిందా లేదాఅన్నది పరిశీలించాలనుకుంటున్నామని, సుప్రీంకోర్టు విధిగా జోక్యం చేసుకుంటుందని ఐదుగురుసభ్యుల ధర్మాసనం స్పష్టంచేసింది. అంతేకాకుండా ఎన్నికలసంఘంలో సిఇసి, కమిషనర్ల నియామకానికి కొలీజియం వంటి వ్యవస్థను ఏర్పాటుచేయాలంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ కెఎంజోసెఫ్, జస్టిస్ అజయ్‌రస్తోగి, జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ సిటిరవికుమార్‌లతోకూడిన ధర్మాసనం ఈ నియామక కమిటీలో భారతప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాలని అభిప్రాయపడింది. ప్రస్తుత వాతావరణంలో ప్రభుత్వం తమకు ఎస్ అని తలూపే వ్యక్తులకే ఎన్నికల చీఫ్‌గా బాధ్యతలు కట్టబెడుతోందని, అది స్వతంత్ర వ్యవస్థ ఎలా అవుతుందని పేర్కొంది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వస్తే ప్రభుత్వం నియమించిన సిఇసి ప్రధానిపై చర్యలు చేపట్టగలదా అని ప్రశ్నించింది. అలాంటప్పుడు వ్యవస్థను నిర్వీర్యం చేయడం కాదా అని ప్రశ్నించింది.



బుధవారం కాంబోడియాలో 'ఇండియా-ఆసియాన్' రక్షణ మంత్రుల సదస్సులో భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## నాన్ క్యాడర్ ఎఎస్పీలకు ప్రభుత్వం శుభవార్త

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నాన్‌క్యాడర్ ఎఎస్పీలకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆయా జిల్లాలకు అదనపు ఎస్పీ లుగా పనిచేస్తున్న వీరందరిని అదే క్యాడర్‌లో ఎస్పీ లకు పదోన్నతి కల్పించి నియమించింది. వారిని ఏ జిల్లాలకు ఎస్పీలుగా బదిలీచేయాలనే దానిపై సీని యార్టీ జాబితాను సిద్ధం చేసింది. డీజీపీ కార్యవర్గాల సమాచారాన్ని అనుసరించి నేడో రేపో వారికి ఎస్పీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు.

## విజయవాడ రైల్వే కోర్టుకు హాజరైన మాజీ మంత్రి ముద్రగడ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తుని ఘటనలో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ దాడి ఘటనలో విజయవాడ రైల్వే కోర్టుకు కాపు నేత .మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం హాజరయ్యారు. కాపు లకు బిసి ఇవ్వాలనే నినాదంపై తునిలో సభానంతరం జరిగిన అల్లరల సందర్భంలో అక్కడి రైల్వే స్టేషన్‌పై దాడి జరిగింది. రత్నాచల్‌పై కొందరు విధ్వంసక శక్తులు జొరబడి దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనతో సంబందం లేని ముద్రగడపై టీడీపీ హయంలో పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ ఘటనపై విచారణకు ముద్రగడ హాజరయ్యారు. అయితే కేసు వాయిదా పడింది

## చంద్రబాబుకు ఆహ్వానం

బరు5న ఢిల్లీ వెళ్ళనున్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతనజరిగే ఈసమావేశంలోజీ-20 సదస్సుపై ప్రధానంగా చర్చజరుగుతుంది. దీని ద్వారా రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం తెలుసుకోనుంది. డిసెంబర్5న సాయంత్రం 5గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఈ సమావేశం జరుగుతుంది. ఇందు కోసం అన్ని పార్టీల అధ్యక్షులకు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రులు అర్జున్‌రాం మేఘ్వాల్, మురళీధరన్‌లు ప్రత్యేకంగా ఫోన్‌చేసి ఈ బేటీ ముఖ్య ఉద్దేశం, అజెండాలోని కీలకంశాన్ని వివరించారు. కాంగ్రెస్, బీఎస్పీ, వైకాంగ్రెస్, టిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీల అధ్యక్షులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. వామపక్షాలు సహా ఇతరపార్టీల నేతలతో అర్జున్‌రాం మేఘ్వాల్, మురళీధరన్‌లు మాట్లాడి కార్యక్రమ అజెండాను వివరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఇండోనేషియాలోని బాలిలో జరిగిన కార్యక్రమంలో జీ-20 దేశాల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

### వారం - వర్జ్యం

**24-11-2022 గురువారం**

**శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ**

పాడ్యమి రా.02-44; అనూరాధ రా.09-04

వర్జ్యం రా.02-22 ల 03-53

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 248735
2nd Prize Rs.7000/- 88662
3rd Prize Rs.3500/-
13189 17855 19327 35709 36190
73000 73266 78592 88477 92311
4th Prize Rs.200/-
0256 0357 2275 2383 3258 3271 4461
6285 6828 7803
5th Prize Rs.100/-
0147 0312 1615 1898 3283 4981 5104
6133 9481 9889
6th Prize Rs.50/-
0014 0701 2154 3402 5025 6539 8817
0044 0834 2170 3410 5111 6617 9052
0065 0862 2202 3463 5161 6635 9064
0082 0964 2302 3484 5226 6830 9206
0129 0984 2404 3492 5249 6935 9587
0219 0997 2512 3533 5383 6979 9648
0331 1071 2518 3585 5385 7320 9781
0374 1128 2667 3689 5417 7360 9847
0389 1318 2820 3690 5439 7385 9967
0433 1355 2845 3758 5615 7724 9971
0478 1367 2881 3927 5905 7824
0568 1368 2915 4260 5973 7868
0577 1446 2947 4809 6251 8217
0641 1799 2964 4970 6325 8263
0677 1936 3100 4986 6467 8457

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 546589
2nd Prize Rs.7000/- 49191
3rd Prize Rs.3500/-
25584 26534 42348 53307 63138
69277 72747 80069 86133 98888
4th Prize Rs.200/-
0102 0674 1072 1766 3426 3767 5915
8166 8308 8630
5th Prize Rs.100/-
0750 1371 2147 4074 4126 4594 5129
6720 7045 9940
6th Prize Rs.50/-
0020 1888 4403 5599 6588 8269 9090
0486 2083 4480 5616 6595 8274 9142
0489 2121 4670 5689 6719 8293 9143
0553 2655 4689 5776 7034 8347 9184
0796 2725 4702 5804 7276 8413 9613
0815 2823 4746 6088 7341 8482 9681
1041 3177 4769 6103 7388 8538 9725
1094 3235 4988 6170 7431 8548 9761
1096 3358 5004 6208 7609 8549 9856
1388 3481 5183 6270 7676 8627 9926
1453 3728 5224 6286 7769 8715
1463 3764 5320 6308 7812 8775
1627 3782 5532 6314 7841 8781
1727 3933 5579 6455 7910 8798
1750 4251 5593 6461 8151 8944

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 827652
2nd Prize Rs.7000/- 29324
3rd Prize Rs.3500/-
12956 13862 16080 22260 26311
46171 51232 66800 76816 88332
4th Prize Rs.200/-
0475 1460 2314 2970 4092 4479 5346
7171 7759 7944
5th Prize Rs.100/-
1816 1969 2444 2568 2697 3191 3766
7959 8551 9329
6th Prize Rs.50/-
0260 1402 3003 4127 5477 6941 8764
0262 1442 3122 4425 5505 7073 9049
0289 1466 3178 4461 5534 7139 9085
0400 1530 3214 4471 5699 7169 9162
0401 1744 3294 4476 5788 7376 9178
0607 1745 3301 4514 5970 7408 9401
0911 1924 3329 4543 6098 7651 9562
0952 1956 3362 4567 6146 7761 9739
0956 2169 3409 4720 6347 7762 9956
0992 2353 3510 4729 6436 7876 9968
1160 2631 3763 5086 6660 7981
1164 2734 3787 5092 6699 8016
1202 2744 3795 5114 6714 8154
1336 2773 3989 5395 6830 8368
1396 2889 4118 5405 6851 8442

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 954673
2nd Prize Rs.7000/- 88526
3rd Prize Rs.3500/-
22481 22659 30963 47458 53612
67246 70089 77269 81167 97980
4th Prize Rs.200/-
0656 1569 2948 5030 6936 7626 7846
9232 9330 9641
5th Prize Rs.100/-
0018 1264 1791 3633 4135 5854 6462
6470 6686 9280
6th Prize Rs.50/-
0010 1945 3487 4513 5798 7517 9037
0023 1997 3542 4654 5894 7551 9045
0057 2028 3559 4682 5932 7832 9090
0343 2165 3589 4954 6127 8017 9391
0389 2265 3606 4966 6201 8033 9625
0716 2693 3710 4999 6204 8070 9631
0790 2724 3852 5201 6344 8156 9893
1121 2848 4051 5231 6601 8423 9897
1153 2882 4103 5246 6725 8512 9904
1221 2898 4104 5525 6830 8692 9906
1540 2928 4127 5528 7172 8713
1581 2931 4235 5584 7192 8770
1642 3100 4303 5616 7273 8823
1754 3111 4401 5708 7399 8937
1930 3148 4479 5763 7472 9006

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 147896
2nd Prize Rs.7000/- 57393
3rd Prize Rs.3500/-
09036 11745 16107 19675 29271
38517 41744 44482 73987 82239
4th Prize Rs.200/-
0279 0701 1420 2582 2608 4809 6734
6941 6978 9105
5th Prize Rs.100/-
0557 1262 1619 1685 2173 2200 3406
3508 7468 8147
6th Prize Rs.50/-
0051 1840 3342 5034 6265 7713 8976
0330 1874 3574 5047 6704 7737 9192
0411 2047 3610 5136 6709 7773 9200
0514 2165 3691 5204 6837 7961 9343
0561 2285 3885 5270 6864 7993 9390
0762 2363 3938 5322 6930 8185 9474
0766 2503 4003 5527 6991 8189 9611
1109 2640 4048 5585 7201 8490 9759
1224 2770 4197 5741 7220 8674 9809
1284 2842 4237 5752 7233 8759 9878
1342 2959 4339 5777 7362 8779
1416 2999 4524 5985 7413 8790
1584 3042 4651 5995 7487 8794
1654 3077 4862 6056 7526 8803
1758 3139 4886 6227 7706 8960

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 876724
2nd Prize Rs.7000/- 53446
3rd Prize Rs.3500/-
05416 20220 23032 35092 44252
58537 58956 74470 79690 91111
4th Prize Rs.200/-
0083 1915 2272 4927 5615 6634 6932
7883 8163 9596
5th Prize Rs.100/-
1832 2857 4496 4838 6873 7602 7890
7944 8263 9800
6th Prize Rs.50/-
0049 1694 2822 5000 6478 7357 8621
0147 1702 2871 5066 6498 7423 8727
0193 1790 2912 5123 6518 7477 8913
0520 2018 3081 5234 6591 7540 8926
0552 2044 3351 5338 6675 7562 9345
0639 2046 3614 5372 6691 7740 9439
0763 2068 4053 5574 6860 7852 9464
0816 2290 4253 5608 6950 7927 9497
0948 2436 4422 5763 6995 8011 9626
0988 2453 4424 5797 7071 8160 9663
1033 2490 4575 6068 7116 8168
1339 2548 4576 6194 7192 8227
1358 2663 4644 6199 7243 8306
1486 2716 4818 6249 7259 8526
1495 2766 4949 6258 7288 8569

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 268147
2nd Prize Rs.7000/- 64409
3rd Prize Rs.3500/-
00263 01701 07264 09187 11414
34424 41885 80614 82035 85109
4th Prize Rs.200/-
1049 1087 1386 2248 6361 7511 8830
9179 9629 9653
5th Prize Rs.100/-
0024 0806 2385 4079 6446 6584 8159
8370 8657 8944
6th Prize Rs.50/-
0195 1531 2895 4295 6146 7477 9266
0204 1641 2896 4405 6206 7510 9310
0305 1677 2912 4453 6411 7603 9336
0387 1764 3025 4898 6468 7664 9355
0447 1811 3131 5071 6554 7794 9381
0486 1971 3303 5185 6723 8028 9520
0491 2096 3643 5215 6862 8058 9526
0531 2107 3749 5233 6904 8088 9532
0818 2209 3950 5499 6920 8168 9778
0869 2381 3979 5507 6989 8324 9821
1029 2394 4061 5728 6990 8399
1124 2497 4089 5736 7021 8543
1127 2570 4157 5752 7066 8820
1137 2693 4237 5988 7384 8867
1340 2892 4288 6056 7446 8979

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 645729
2nd Prize Rs.7000/- 97442
3rd Prize Rs.3500/-
03323 07587 24253 37316 40476
56912 59591 72932 77817 96515
4th Prize Rs.200/-
0047 1496 2066 3041 3073 4357 4857
6447 7623 7926
5th Prize Rs.100/-
0142 2597 2865 3743 4132 6120 7769
8918 8922 9454
6th Prize Rs.50/-
0123 1368 2857 4080 5271 6526 8596
0273 1637 2859 4220 5295 6748 8734
0294 1685 2953 4291 5477 7108 8930
0295 1758 3057 4335 5605 7179 8933
0341 1782 3089 4627 5754 7188 9337
0345 1790 3268 4700 5928 7292 9409
0368 1839 3314 4726 6044 7413 9592
0445 2119 3462 4781 6076 7431 9682
0684 2326 3480 4863 6087 7482 9826
0802 2413 3665 4951 6215 7650 9854
1006 2453 3706 4993 6235 7833
1018 2502 3831 5060 6293 7915
1160 2548 3840 5141 6352 8061
1199 2612 3953 5164 6380 8064
1286 2810 4062 5207 6411 8553

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 524136
2nd Prize Rs.7000/- 34875
3rd Prize Rs.3500/-
00669 09514 16658 23433 40724
69174 74104 85885 90664 93473
4th Prize Rs.200/-
1163 3413 3563 5162 7040 7548 7995
9465 9543 9854
5th Prize Rs.100/-
0031 1353 1707 2989 3194 3229 4807
6281 8468 9105
6th Prize Rs.50/-
0032 1762 3256 4867 5852 7234 9220
0058 1837 3259 4968 5948 7336 9254
0206 1931 3268 5012 6048 7377 9317
0315 2029 3343 5195 6065 7620 9336
0325 2101 3411 5328 6184 7671 9669
0525 2503 3494 5394 6229 7919 9679
0559 2506 3505 5401 6240 7940 9700
0651 2547 3698 5413 6311 8034 9786
0846 2560 4134 5439 6314 8078 9842
1062 2868 4187 5459 6326 8448 9850
1076 2906 4632 5462 6484 8461
1197 2975 4647 5473 6682 8528
1245 3013 4692 5706 7056 8766
1412 3027 4699 5762 7068 9160
1623 3200 4822 5835 7229 9164

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 635547
2nd Prize Rs.7000/- 53392
3rd Prize Rs.3500/-
00222 08916 16543 17673 21109
36044 44543 65971 73365 95497
4th Prize Rs.200/-
0001 1633 2898 3170 3282 3824 6055
8172 8841 9144
5th Prize Rs.100/-
1425 2762 3196 3258 3493 4681 7209
8630 9432 9548
6th Prize Rs.50/-
0012 1801 2705 4539 6302 7368 9501
0561 1829 2895 4659 6412 7432 9539
0670 1834 2967 4951 6471 7463 9622
0697 1900 2974 5149 6480 7700 9791
0808 1924 2987 5249 6531 7825 9796
0948 2004 3075 5263 6581 7932 9801
1149 2006 3100 5366 6601 8107 9806
1153 2149 3270 5405 6629 8369 9843
1172 2222 3835 5597 6901 8429 9861
1445 2246 3913 5845 6989 8567 9909
1492 2259 3954 5855 6994 8710
1610 2353 4037 5895 7014 8936
1624 2450 4087 5943 7028 9222
1684 2667 4489 5947 7035 9362
1727 2669 4537 6224 7307 9376

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:23/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 187536
2nd Prize Rs.7000/- 76259
3rd Prize Rs.3500/-
19360 21202 32549 32948 43787
54302 65407 76894 87113 98249
4th Prize Rs.200/-
0504 1832 2798 2881 4108 5706 6934
7809 7999 9424
5th Prize Rs.100/-
0195 0237 0853 1222 1531 1881 3751
6896 7151 7798
6th Prize Rs.50/-
0083 1024 2780 4048 5431 7778 8912
0108 1156 2813 4122 5513 7847 8924
0191 1267 2951 4230 5547 8013 9074
0247 1470 2965 4382 5698 8051 9100
0344 1523 3073 4459 5760 8057 9108
0370 2019 3142 4461 6191 8094 9155
0442 2021 3300 4548 6348 8141 9279
0666 2164 3401 4610 6449 8216 9303
0672 2260 3455 4685 6566 8239 9668
0739 2339 3593 4689 6607 8265 9901
0767 2417 3624 4910 6744 8463
0841 2585 3739 5003 7046 8560
0869 2588 3757 5200 7533 8584
0918 2613 3878 5214 7596 8636
0930 2701 4016 5276 7636 8885

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 153128
2nd Prize Rs.7000/- 29746
3rd Prize Rs.3500/-
18573 29314 31627 42258 53462
64954 75212 75368 86906 97572
4th Prize Rs.200/-
1246 1498 2090 3586 3887 5383 6439
7638 8230 9733
5th Prize Rs.100/-
0356 1811 1852 2630 4189 4332 5021
5820 7087 9980
6th Prize Rs.50/-
0090 1931 3104 4501 5798 7988 8963
0106 1940 3204 4566 6308 8109 9155
0130 1944 3255 4574 6657 8140 9161
0386 2011 3401 4589 6717 8156 9389
0402 2118 3526 4742 6744 8383 9477
0454 2120 3530 4833 6792 8406 9642
0721 2255 3675 4963 6839 8427 9723
0833 2295 3718 4990 6866 8458 9786
0937 2357 3769 4998 6929 8506 9918
1261 2383 3895 5373 7079 8528 9943
1447 2410 3920 5509 7307 8574
1488 2435 4188 5541 7657 8752
1734 2699 4277 5544 7682 8793
1848 2880 4286 5693 7705 8816
1907 3045 4395 5740 7717 8912

## భర్తీపై స్టే ఎత్తివేత

మంది హైకోర్టు పిటిషన్‌ను దాఖలు చేసారు. దీనిప ఏపీ హైకోర్టు విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం పోస్టుల భర్తీపై స్టే విధించింది. బుధవారం ఈ స్టేను ఎత్తివేస్తూ నిబంధనల ప్రకారం పోస్టుల భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 600 అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి మార్గ ం సుగమమయింది. దీంతో ప్రభుత్వం సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. ఈ విచారణ సందర్భంలో అభ్యర్ధులకు రాత పరీక్షలో 45 మార్కులు, వైవాలో 5 మార్కులు ఉండాయి, అయితే రాత పరీక్ష నిర్వహించిన అధికారులు వైవా నిర్వహిస్తున్నారని పిటిషనరుల తరపు న్యాయవాది నర్రా శ్రీనివాస్ హైకోర్టులో వాదించారు. ఈ క్రమంలో నిబంధనలు ప్రకారం పోస్టులను భర్తీ చేయాలంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. భర్తీపై ఉన్న స్టేను వెంటనే ఎత్తివేసింది.

## గిడుగు రుద్రరాజు

పల్లం రాజు నియమితులయ్యారు. ప్రచార కమిటీ చైర్మన్ హర్షకుమార్‌ను నియమించారు. మీడియా. సోషల్ మీడియా కమిటీ చైర్మన్‌గా తులసిరెడ్డి నియమితుల్యారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని కొత్త కమిటీల నాయకులు తెలిపారు.

### గుడివాడలో యువకుడిపై కత్తితో దాడి

**గుడివాడ, నవంబరు 23 ప్రభాతవార్త:** గుడివాడలోని ఓవర్‌బ్రిడ్జిపై బ్లేడ్ బ్యాచ్ అరాచకాలు సాగిస్తోంది. ప్రతిరోజూ రాత్రి సమయాలలో ఈ బ్యాచ్ గంజాయి సేవించి ఒంటరిగా వెళుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతుంది. స్థానికంగా ఉన్న ఒక రైస్ మిల్లులో గోపాల్‌కుమార్ (32)కూలీగా జీవిస్తున్నాడు. భోజనంపార్శిల్ తెచ్చుకునేందుకు వెళుతుండగా డబ్బులు ఇవ్వాలంటూ ఈ బ్యాచ్ డిమాండ్ చేసింది. దీనికి గోపాల్‌కుమార్ నిరాకరించడంతో కత్తులతో మెడ, వీపులపై దాడి చేశారు.

# యేడాదిపాటు సాగాలి

బడడం, ఆరాధించబడడం, ప్రేమించబడడం సామాన్యమైన విషయం కాదని, దైవాత్ములకే అది సాధ్యమని అలాంటి కోవకు చెందిన వారే శ్రీసత్యసాయి బాబా అన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ 150 దేశాలలో తమ సేవా సంస్థల ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వాలు చేయలేనటువంటి ఎన్నో పనులను భగవాన్ సత్యసాయి బాబా చేసి చూపించారని, ఉచిత వైద్యం, విద్య, త్రాగునీరు ను అందించి ఆదర్శప్రాయునిగా నిలిచారన్నారు. బాబా ఓ తత్వవేత్త, శాస్త్రవేత్త, మార్గదర్శకుడని, శాస్త్రజ్ఞులు కూడా చేయలేనటువంటి ఎవరికీ అంతుచిక్కనటువంటి అనేక అంశాలకు మార్గనిర్దేశం చేసి దేశానికి, దేశ, పేద ప్రజలకు అందించినటువంటి ఓ గొప్ప మానవరూపం దాల్చిన భగవంతునిగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలితీర్చిన అన్నదాత, దాహార్తితో తహతహలాడే సందర్భంలో గ్రామీణ ప్రాంత వాసులకు దాహార్తిని తీర్చిన అపరభగీరథుడు సత్యసాయి అన్నారు. బాబా అంటే ఓ సదేశం, ఓ ఆధ్యాత్మిక గని, ఓ వెలుగు, ఓ విశ్వాసం, ఓ నమ్మకం, ఓ స్నేహితుడు, ఓ ధైర్యం, మనందరి గురువు, భక్తిభావం, అందరి కష్టాలు, బాధలలో పాలు పంచుకునే దైవస్వరూపుడన్నారు. 2004లో హైదరాబాద్ నుండి తాను మొట్టమొదట ఎమ్మెల్యేగా బాబా ఆశీస్సులతో గెలుపొందిన తరుణంలో వేలాది మంది చిన్న పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో ఆఖరి శ్వాసతో ఉన్న సమయంలో నిరుపేదలకు ఉచితంగా ఈ దేశంలో గుండె ఆపరేషన్లు చేసే వైద్య శాలలు ఏవైనా ఉన్నాయంటే బాబా జన్మస్థలమైన పుట్టపర్తి అని చెప్పేవారమన్నారు. ఎల్.కె.అధ్వానితో కలసి పుట్టపర్తికి వచ్చిన సందర్భంలో అద్వాని తనకు చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, 1975లో ఎమర్జెన్సీ సమయంలో అద్వాణిని బెంగుళూరు జైలులో ఉంచగా, ఆయన సతీమణి కమల అద్వాణి తమ సన్నిహితుల సూచన మేరకు ప్రశాంతి నిలయంకు రాగా, భక్తుల మధ్యలో ఉన్న ఆమెను చూస్తూ మీ భర్త జైలు నుండి నెలలో విడుదల అవుతారని చెప్పిన మేరకే అద్వాణి జైలు నుండి బయటకు వచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంలో గుర్తు చేశారు. బాబా సూచించిన 5 డిలను ఆచరిస్తే వ్యక్తులు, వ్యవస్థలు ఎంత ఉన్నత స్థాయికి అయిన చేరవచ్చన్న బాబా సూక్తిని ఈ సందర్భంగా వివరించారు. 5 డిలు అంటే డెడికేషన్(అంకితభావం), డివోషన్ (భక్తిభావం), డిసిప్లేన్(క్రమశిక్షణ), డిస్క్రిమినేషన్(వ ంచిచెడుల తారతమ్యం), డిటర్మినేషన్ (సంకల్పం) వీటిని నేటి మోడీ ప్రభుత్వంలో ఆచరణలో పెడుతూ దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నామన్నారు. బాబా సూక్తి అయిన లవ్‌ఆల్ సర్వ్‌ఆల్ మేరకు నేటి కేంద్ర ప్రభుత్వం సైతం సబ్‌కా సాథ్...సబ్‌కా వికాస్...సబ్‌కా విశ్వాస్ అన్న మోడి నినాదంతో ముందుకెళుతున్నదన్నారు. సత్యసాయి బాబా సేవా సంస్థలు చేపట్టిన వైద్యసేవలును దృష్టిలో పెట్టుకొని ఆ నాడు వైఎస్.రాజశేఖర్ రెడ్డి సైతం మందకృష్ణమాదిగా, తాను చేసిన డిమాండ్ మేరకు ఆరోగ్యశ్రీ పథకాన్నితీసుకు వచ్చారన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అమరావతి, శ్రీశైలం, సింహాచలం, భద్రాద్రి రామాలయం తదితర దేవాలయాలలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. 2025వ సంవత్సరంలో జరిగే శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు యేడాది పాటు జరిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపనున్నట్లు తెలియజేశారు. నరేంద్రమోడితో కలసి తాను పూర్తీ స్థాయిలో శతజయంతి వేడుకల్లో నిమజ్ఞమౌతామన్నారు. బాబా నడియాడిన ప్రాంతాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులను కదిలించి వేడుకలకు సన్నద్ధం చేయాల్సిన ఆవశ్యకత ఉందని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందుకు అనుగుణంగా ఇప్పటి నుండే సన్నాహాలు చేయాలన్నారు. శతజయంతి ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు దశ, దిశ,నిర్దేశం చేస్తారని, భక్తులందరూ ట్రస్ట్ నిర్ణయాలకు తగ్గట్టు మసలుకొని, సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు సామాన్యం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. తీర్థ యాత్రలు చేస్తారు. చర్చలు వాయిదా.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సంయమనం పాటించండి. గృహ ప్రాప్తి.

**తుల:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ఉద్యోగులకు స్థాన చలనం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మకరం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆచి తూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** వివాదాలు తీరుతాయి. అకారణంగా సంఘర్షణకు లోనవుతారు.

**మీనం:** ఒర్పుతో వ్యవహరిస్తారు. మీ మంచి తనమే మీకు శ్రీరామ రక్ష. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.61కోట్లు

మరణాలు-66.29 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 360

మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 12

మృతులు -0

# తిరుమల ఘాట్‌లో చినుకు పడితే తప్పని వణుకు!



## కొండచరియలపై భక్తుల్లో వీడని భయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇటీవల కురుస్తున్న వర్షాలతో కలియుగవైకుంఠం ఏడుకొండలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డుపై ప్రయాణం చేయడానికి భక్తుల్లో అంతర్మథనం, కొంతవరకు వణుకు తప్పడంలేదు. వర్షాలకు కొండల్లోంచి మట్టి,చిన్నచిన్న రాళ్లు జారిపడుతున్నా ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ విజిలెన్స్, అటవీ శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇబ్బంది లేకుండా తొలగిస్తున్నారు.గత ఏడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన భారీ వరదలకు రెండోఘాట్‌లో భారీగా కొండచరియలు విరిగి పడటం, ఘాట్‌రోడ్డు కిలోమీటర్లు దూరం దెబ్బ తింది. అప్పట్లో ఏకంగా మూడునాలుగు రోజులు తిరుమలకు పరిమితంగానే వాహనాలను అనుమ తించారు. అంతేగాక ఘాట్‌లో కొండచరియలు, బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందనే కారణంతో సాయంత్రం 6గంటల తరువాత కొండకు వాహనాలను నిలుపుదలచేసిన విషయం విదితమే. ఇలా నెలరోజులపాటు రెండోఘాట్‌లో వాహనాల ప్రయాణానికి అసౌకర్యంగా మారింది,ఈ నేప ధ్యంలో జోరు వర్షాలు కురిసినా తిరుమలకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా కొంతవరకు మరమ్మతులు చేసి పటిష్ట శాశ్వత చర్యలు తీసుకున్నారు. ఏడాది తరువాత మళ్ళీ గత రెండునెలలుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నా ప్రమాదస్థాయిలో ఘట్‌పరిస్థితి లేదు. ఇప్పుడు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నాలుగురోజుల నుంచి జోరువర్షం, ముసారు వానలు కురుస్తుండటంతో మళ్లీ ఘాట్‌లో ఎక్కడైనా మట్టికొట్టుకువచ్చి రాళ్లు జారిపడతాయే మోనని ఆందోళన యాత్రికుల్లో రేకెత్తిస్తోంది. దీనికితోడు వర్షాలకు ఘాట్‌లో వాహనాలు నిదా నంగా రాకపోకలు సాగించాలని విజిలెన్స్ సిబ్బంది హెచ్చరిస్తున్నారు. తిరుమలకు అలిపిరి నుంచి రెండోఘాట్‌లో 18 కిలోమీటర్లు దూరం దట్టమైన అడవిమధ్యలో రోడ్డును నిర్మించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2013లో ఇదే తరహాలో భారీ వరదలకు ఘాట్‌లో కొండచరియలు విరిగిపడి వాహనాలకు అంతరాయం ఏర్పడింది. అప్పట్లోనే 12వ కిలోమీటరు నుంచి లింకురోడ్డుపై వాహనా లను ట్రాఫిక్ మళ్లించి మొదటిఘాట్‌లో కొండకు చేరుకునేలా చూశారు.

ఆ తరువాత అదే స్థాయిలో 2021లో భారీ వరదలతో ఏకంగా రెండో ఘాట్‌లో రోడ్లు దెబ్బ తిన్నాయి. ఎక్కడికక్కడ రోడ్లు తెగి రవాణా స్తంభించింది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత ఘాట్‌ను పూర్తిస్థాయిలో నిర్మించి వాహనాలకు అనుమతించారు. అడపాదడపా వానలు కురుస్తున్నా ఇబ్బందికర పరిస్థితులు ఎదురుకాలేదు. మళ్ళీ ఇప్పుడు చిరుజల్లులు, ముసారు వర్షంతో కొండల్లోంచి జారుతున్న వర్షపునీటితో ఘాట్‌లో ఎక్కడైనా మట్టి, బండరాళ్ళు జారిపడతాయేమోననే ఆందోళన భక్తుల్లో, వాహనదారుల్లో మెదులుతోంది. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అధికంగా ఉండటం, రోజువారీగా 90వేలమంది వరకు చేరుకుంటుండటంతో ఘాట్‌లో ఎలాంటి అవాంతరాలు కలగకుండా, అసౌకర్యం లేకుండా రెండు ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు, అదనపు నిర్మాణాలు చేపట్టేందుకు గత ఏప్రిల్‌లోనే టిటిడి పాలకమండలి నిధులు విడుదలకు ఆమోదించింది.

రెండు ఘాట్‌లపై వరదలకు, ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకునేలా పటిష్టంగా ఆర్‌సిసిరోడ్లు, క్రాష్‌బారియర్స్ నిర్మాణానికి మొదటి విడతగా 20కోట్లు రూపాయలు, రెండవ విడతగా 15కోట్లు రూపాయలు మంజూరుచేసింది. ఈ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిస్థాయిలో ఘాట్‌లో భద్రత కల్పించినట్ల వుతుంది. ఇప్పటికే రెండోఘాట్‌లో లింకురోడ్డు నుంచి మొదటిఘాట్‌లో మోకాళ్లపర్వతం వరకు ఉన్న మార్గాన్ని అన్ని విధాలా రవాణాకు సౌకర్యంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు కురుస్తున్న ముసారు వర్షాలకు ఘాట్‌లో మరింత జాగ్రత్తలు, పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



9 ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న పీఎస్ఎల్‌వీ సీ-54 రాకెట్

## భూ పరిశీలనతో పాటు సముద్రాల అధ్యయనానికి

# ఇఓఎస్-06 ఉపగ్రహం

## 26న షార్ నుంచి పిఎస్ఎల్‌వీ సి-54 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), నవంబరు 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు మరో శక్తివంతమైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఇఓఎస్-06 పేరుతో రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాన్ని రూపొందించి పీఎస్ఎల్‌వీ సీ-54 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. ఈ నెల 26న మధ్యాహ్నం 11.56 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఇఓఎస్ 06తో పాటు మరో 8 ఉపగ్రహాలను కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. అయితే ప్రయోగం జరిగిన తర్వాత మొదట అంతరిక్షంలో ప్రవేశించేది మన భూ పరిశీలన ఉపగ్రహమే. 1117 కిలోల బరువుఉన్న ఈ శక్తివంతమైన ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలో రాకెట్ ప్రవేశపెట్టనుంది. ఆ తర్వాత మిగిలిన 8 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా జారవిడుస్తుంది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించిన ఇఓఎస్ 06 ఉపగ్రహం సముద్రాల అన్వేషణ, భూపరిశీలనకు ఉపయోగపడనుంది. ఈ సిరీస్‌లో 6వ ఉపగ్రహం ఇది. ఇంతకుముందు ఇటువంటి ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించి ఉంది. మన పెద్ద ఉపగ్రహం అంతరిక్షంలో చేరిన తర్వాత రాకెట్ దిశను మార్చుకొని వేరే కక్ష్యలోకి చేరి మిగిలిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించి ఉన్నారు. ఇండో-భూటాన్ సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం ఐఎన్ఎస్ 2బి బరువు 18.2 కిలోలు కాగా, ఆనంద్ శాటిలైట్ బరువు 16.51 కిలోలుగా ఉంది. థైబోల్ట్ పేరుతో ఉన్న ధృవా స్పేస్ వారి రెండు ఉపగ్రహాల బరువు కలిసి కేవలం 1.45 కిలోలే. వీటితో పాటు యూఎస్ఏ స్పేస్ ఫ్లైట్ ఉపగ్రహాలు ఆస్ట్రో క్యాస్ట్ శ్రేణిలో నాలుగు కలిపి 17.92 కిలోల బరువు కలిగి ఉన్నాయి. ఈ ఉపగ్రహాలన్నింటినీ మన పీఎస్ఎల్‌వీ సీ-54 రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఇప్పటికే ఇస్రోకు అనేక విజయాలు అందించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 56వ పీఎస్ఎల్‌వీ ప్రయోగం. ఎక్స్ఎల్ తరహాలో ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో నిర్మించిన పీఎస్ఎల్‌వీలలో ఇది 24వది.

## ఈనెల 26 నుంచి కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయస్థాయి మహాసభలు

### మంగళగిరిలో 3రోజులపాటు నిర్వహణ



**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త:** కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ త్రైవార్సిక జాతీయస్థాయి మహాసభలు ఈనెల 26,27,28 తేదీల్లో మంగళగిరి సమీపంలోని సికె కన్వెన్షన్ హాలులో జరగనున్నాయి.. ఈ సభల్లో పాల్గొనేందుకు దేశనలుమూలల నుంచి ఎలక్టెడ్ డెలిగేట్స్ హాజరుకానునానరు. ఈసభల సందర్భంగా విజయవాడలోని హోటల్స్‌లో భారీమొత్తంలో గదులు, వసతికోసం ఏర్పాటు చేశారు.. తెలుగు వ్యక్తి, యువ నాయకుడు జనరల్ సెక్రటరీ ఆఫ్ కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ అయిన రవి కుమార్ ఆధ్వర్యంలోఎండి అండ్ సిఇఒ ఆఫ్‌కెనరా బ్యాంకు ఎల్‌వి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా మరెందరో అతిరథ మహారథుల మధ్య ఈ సభలుఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు ముమ్మరంచేశారు.. కెనరా బ్యాంకు ఆఫీసర్స్ ఐక్యతకు చిహ్నంగా, పారదర్శకతకు ప్రతిరూపంలో, సమస్యకు సమాధానంతో ఎల్లవేళలా ఆఫీసర్స్ శ్రేయస్సు కోరుకునే సిబిఓఎని కేరింగ్ బ్రదర్ ఆఫ్ ఆల్ కెనరైట్స్ అని వర్ణించుకుంటారు.. ఆఫీసర్స్ యొక్క జీవన శైలికి అనువుగా, మేనేజ్‌మెంట్ లక్ష్యాలు చేరుకునేలా ఈ సభల్లో కొన్ని తీర్మానాలు చేయనున్నారు.

## ఢిల్లీలో వేంకటేశ్వర వైభవోత్సవాలు

### తిరుమల ఆలయంలో జరిగే సేవలు భక్తుల చెంతకు



**తిరుమల, నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య,వారపు ఆర్జితసేవలను నిర్వహిస్తున్న తరహాలోనే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాల పేరుతో ఐదురోజులు ఉత్సవాలు నిర్వహించేందుకు టిటిడి సిద్ధమవుతోంది. తిరుమలకు రాలేని, వచ్చినా కొన్ని సేవలను వీక్షించలేని సామాన్యభక్తుల చెంతకు స్వామివారి సేవలన్నిటీని జరిపించి భక్తులు దర్శించుకునేలా 2023 జనవరిలో దేశరాజధాని ఢిల్లీనగరంలో వైభవోత్సవాలను ధార్మిక సంస్థ టిటిడి చేపట్టనుంది. సాధారణంగా తిరుమల ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా వేంకటేశ్వర స్వామికి తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రోజువారీగా, వారాంతపు సేవలుగా బుధవారం సహస్రకళశాభిషేకం,గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, నిజపాదదర్శనం సేవలు జరుగుతాయి. అయితే ఇదే తరహాలో ఢిల్లీలో కూడా వైభవోత్సవాలుజరిపించి చివరిరోజు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

## స్థానిక రైల్వే ప్రాజెక్టుల మంజూరు అధికారం డిఆర్‌ఎంలదే

### రైల్వే బోర్డు ఆదేశాలు జారీ..

**గుంతకల్లు రైల్వే, నవంబరు 23 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలోని డివిజన్లకు సంబంధించిన అభివృద్ధి పనులను మంజూరుచేసే అధికారం, పరిధులను నిర్ణయిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. రైల్వే డివిజన్ల పరిధిలో పనులన్నింటినీ కలిపి ఒకే గొడ్లుగు కింద చేపట్టబోవు అభివృద్ధి పనులను చేపట్టేందుకు మంజూరు చేసే ఆర్థిక అధికార పరిధిని ప్లాన్ హెడ్-16 కింద ట్రాఫిక్ సదుపాయాల కల్పన, రైల్వే స్టేషన్ యార్డుల పునర్నిర్మాణం తదితర పనులకు సంబంధించి రూ.1.5 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంతోపాటు, ప్లాన్ హెడ్-29, రోడ్డు భద్రతా, లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించిన పనులకై రూ.2.5 కోట్ల రూపాయలు, ప్లాన్ హెడ్-30లో, ఆర్‌ఓబి, ఆర్‌యుబిలకై రూ.ఒక కోటి రూపాయలు, పాన్ హెడ్-33 సిగ్నల్, టెలికాం పనులకై రూ.2.5కోట్లు ప్లాన్‌హెడ్-36లో విద్యుత్, టిఆర్‌డి తదితర పనులకై రూ.2.5 కోట్లు, ప్లాన్ హెడ్-42, రైల్వే వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగా రాల పనులకు సంబంధించి రూ.2.5 కోట్లు, ప్లాన్‌హెడ్-51లో, సిబ్బందికి మౌలిక సదుపాయాల కల్పనకై రూ.2.5కోట్లు, ప్లాన్‌హెడ్-53లో, వినియోగదారుల మౌలిక సదుపాయాల కల్పనకై రూ.2.5 కోట్ల ప్లాన్ హెడ్-64లో, పేర్కొన్న ఇతర అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.2.5 కోట్ల రూపాయల వరకు ప్రాజెక్టు పనులను,నిధులను మంజూరు చేసే అధికారాన్ని రైల్వే బోర్డు డిఆర్‌ఎంలకు కల్పించింది.

## విద్యార్థులు మాత్రమే హాస్టళ్లలో ఉండేలా చూడండి

### గురుకుల విద్యార్థులకు ముఖ హాజరు పెట్టండి

### అధికారులకు మంత్రి మేరుగ నాగార్జున ఆదేశం

**సచివాలయం, నవంబర్23, ప్రభాతవార్త:** ఎస్సీ హాస్టళ్లలో అక్రమంగా నాన్ బోర్డర్లను హాస్టళ్ల నుంచి తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహ రించాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి మేరుగ నాగార్జున అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలపై మంత్రి నాగార్జున సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొన్ని పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో నాన్ బోర్డర్లు తిష్టవేసారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఆక్రమంగా హాస్టళ్లలో ఉంటున్న నాన్ బోర్డర్లు కారణంగా విద్యార్థులతో పాటు హాస్టళ్ల సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థులు విద్యార్థులు తప్ప బయటి వ్యక్తులు ఎవరూ ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం గురుకులాల్లో అధికార సిబ్బందికి అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని విద్యార్థులకు కూడా అమలు చేయాలని, ఒకసారి గురుకులంలోకి అడుగు పెట్టిన తరువాత మళ్లీ బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో తప్ప ఒంటిరిగా బయటకి వెళ్లకుండా చూసుకోవాలని ఆధికారులదే బాధ్యత అన్నారు. మూడు దశల్లో మొత్తం 3013 హాస్టళ్లలను రూ.3364 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్ కాటి హర్షవర్ధన్, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి పావనమూర్తి, అకడమిక్ మానిటరింగ్ అధికారి సంజీవరావు, ఎస్సీ హాస్టల్స్ డిప్యూటి డైరక్టర్ లక్ష్మీసుధ, డీఎస్ టెక్నికల్ యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముసారు వానకు కొండపై తగ్గని భక్తులు

**తిరుమల,నవంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో చిరుజల్లులతో కూడిన ముసారు వాన కురుస్తున్నా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గడం లేదు. బుధవారం ఉదయానికి సామాన్యభక్తులు స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు కంపార్టుమెంట్లకే పరిమితమయ్యారు. పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన కూడా ఎక్కువగా వస్తున్నారు. సాయంత్రానికి సాధారణ సర్వదర్శనం కోసం భక్తులు కంపార్టుమెంట్లలో వేచివున్నారు. సాయంత్రంవరకు 52వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్న దర్శనం చేసుకున్నారు. ఉదయం, సాయంత్రం ముసారువర్షంతో భక్తులు తడుస్తూ ఆలయం వెలుపలకు చేరుకుంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి మరిన్ని రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 23 ప్రభాతవార్త :** కేరళలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07053 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు డిసెంబర్ 05, 12, 19, 26, జనవరి 02, 09 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07054 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్ల డిసెంబర్ 07, 14, 21, 28 జనవరి 04, 11 తేదీలలో కొల్ల నుంచి ప్రతి బుధవారం తెల్లవారు జామున 2:30 గంటలకు బయల్దేరి గురువారం ఉదయం 10:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైల్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రధానితో భేటీ తరువాత పవన్ ఎందుకు మిన్నకున్నారో వెల్లడించాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**విజయవాడ,నవంబరు23,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనంటూ ఆవేశంగా మాట్లాడిన జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ ఆ దిశలో ఎందుకు ఆలోచన చేయడం లేదని సీపీఐ జాతీయకార్యదర్శి డాక్టర్ కొనకళ్ళ నారాయణ వ్యాఖ్యానించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పొత్తుల అంశంపై కీలకవ్యాఖలు చేసారన్నారు. పవన్ కల్యాణ్ ఏబాటలో నడవాలను కుంటున్నారో ఒక స్పష్టతకు రావాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో బేటీ కావడానికి ముందు ఒక రకంగాను, ఆతరువాత ఒక రకంగాను ఉన్నార న్నారు. ప్రధానిని కలిసిన తరువాత పవన్ కల్యాణ్ మిన్నకుండి పోయారో చెప్పాలన్నారు.ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ,వైకాంగ్రెస్ పార్టీ దోబుచులాటలాడుతున్నాయన్నారు.పేరుకే విమర్శలు,ప్రతి విమర్శలు తప్పించి, భారతీయ జనతాపార్టీ, వైకాంగ్రెస్‌పార్టీ కలసే పనిచేస్తున్నా యన్నారు.కేంద్రంలో భారతీయ జనతాపార్టీ, వైకాంగ్రెస్ పార్టీ అరాచకాలను అరికట్టాలంటే అందరు కలిసి రావాల్సివుందన్నారు.ఇష్టం ఉన్నా లేకున్నా తెలుగుదేశం పార్టీ,జనసేన, వామపక్ష పార్టీలు కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. అప్పుడే ప్రజలకు,రాష్ట్రానికి మేలు జరుగుతుంద న్నారు. పవన్ కల్యాణ్ గతంలో వ్యాఖ్యానించి నట్లుగా ప్రభుత్వ ఓటు చీలకుండా తమతో కలిసి రావాలన్నారు.ఈ విషయంలో తన వైఖరి స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ విధానాలు అనుచితంగా ఉన్నాయ న్నారు. ప్రభుత్వం పూర్తి ప్రజా వ్యతిరేకతతో పని చేస్తుందన్నారు.ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల న్నారు. కేంద్రం నుంచి ప్రభుత్వానికి రావాల్సిన నిధులు,.ప్రత్యేక హోదా ,విభజనహామీలవిషయంలో ప్రభుత్వం ఎందుకు మెతక వైఖరి అవలంభిస్తోందో వెల్లడించాలన్నారు.

# వర్షంలోనూ శివయ్య సేవకు భక్తులు

## రాహుకాల పూజలకు రద్దీ

## 20వేల మందిపైగా దర్శనం

**శ్రీకాళహస్తి,నవంబరు 23 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాల యంలో బుధవారం తుఫాను తాకడితో ముసార పట్టుకున్నా భక్తులు ఖాతరు చేయక శివయ్య సేవల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా రాహుకాల సమయంలో రద్దీ అధికంగా కనబడింది.తిరుమలలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అక్కడ దర్శనం చేసుకున్న వారు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వస్తున్నారు.

దాంతో రద్దీ పెరుగుతుంది,బుధవారం శ్రీకాళహస్తి రెవెన్యూ కారాలయ వద్ద 15.6 మి.మీలు తొట్టంబేడు మండల కేంద్రం వద్ద 17.4 మి.మీల వర్షపాతం నమోదైంది. ఇప్పుడిప్పుడే చెరువులకు నీరు చేరుతుంది. స్వర్ణముఖి నదికి వరదవస్తుంది. ఎప్పుడూ రద్దీగా ఉండే శ్రీకాళహస్తీశ్వరాల యంలో బుధవారం ఓ వైపు వర్షం మరోవైపు లక్ష బిల్వా ర్చన కుంకుమార్చనల ముగింపుతో భక్తులు కిట కిట లాడారు.బుధవారంం సుమారు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు మూడున్నర వేల మంది జరిపించుకున్నారు.

**పూజల వివరాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం వర్షంలోనూ రద్దీ తగ్గలేదు.రూ.200 ప్రత్యేక దదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి 1309 మంది, రూ.50ల టిక్కెట్లు కొనుగోలు చేసి 1762 దర్శనం చేసుకున్నారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజల వివరాలు పరిశీలిస్తే రూ.500 టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు 1982 మంది, రూ.750ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 820 మంది, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసి 148,రూ.2500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 235 మంది, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి 50 మంది పూజలు జరిపించుకున్నారు.,కాగా అభిషేకాలు కూడా 60జరిగాయి. ప్రసాదాలు సుమారు 19వేలు అమ్ముడు పోయాయి.కేశ ఖండన 20 మంది జరిపించుకున్నారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు రాని జింఖానాలు

## డైట్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లు

**రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో గల గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకొంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు జింఖానాలను ఈఏడాది ఇవ్వలేదు. రెండుడివిజన్లల్లో 34బాలురు వసతిగృహాల్లో 5,459 మంది విద్యార్థులు, 29 బాలికల వసతిగృహాల్లో 5,658 మంది విద్యార్థినీ విద్యాబ్యాసం చేస్తున్నారు. ఈఏడాది 11, 117 మంది విద్యార్థినీ, విద్యార్థు లకు 9780 రగ్గులు, 2550 దుప్పట్లును ఇచ్చా మని ఇన్‌చార్జి ట్రైబుల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థులు నిద్రించే సమయంలో వినియోగించే జింఖానాలను ఇవ్వలేదన్నారు. ఈ విద్యాసంవత్స రంలో గిరిజన సంక్షేమ వసతి గృహాలకు నిత్యా వసర వస్తువులు సరఫరా చేసినందుకు సంబందిత కాంట్రాక్టర్లకు ఐదునెలలుగా బిల్లులుకాలేదని అంతర్మథనం చెందుతున్నారు. ఈవిషయంపై ఇన్‌చార్జి డి.డి.ని ఫోన్‌లో వివరణకోరగా బిల్లులను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరక్టర్ వారికి పంపామన్నారు. సుమారు రూ.6 కోట్లు కాంట్రాక్టర్లకు రావాల్సి ఉంటుందని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు సమస్యలు, సౌకర్యాలను ఉన్నతస్థాయి అధికారులు తనిఖీలను చేయాలని గిరిజనులు కోరుతున్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**

**EMPLOYMENT NOTICE**

1. ECHS invites applications to engage following Non-Medical staff on contractual basis in 16 x ECHS Polyclinics under the AOR of HQ TASA, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of ESM and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) | Interview Date |
|---|---|---|---|---|---|
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 04 | 01 x Anantapur, 01 x Guntur, 01 x Mahabubnagar & 01 x Secunderabad-II (Monda Market) | 19 Dec 22 |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 03 | 01 x Eluru, 01 x Giddalur & 01 x Guntur | |
| Safaiwala | Literate | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Khammam, 01 x Mahbubnagar, 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Secunderabad-II (Monda Market) | 20 Dec 22 |
| Female Attendant | Literate | 16,800/- | 01 | 01 x Gulbarga | |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application. | 28,100/- | 01 | 01 x Regional Centre, Hyderabad | |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 28,100/- | 02 | 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Regional Centre Hyderabad | 21 Dec 22 |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 19,700/- | 03 | 01 x Golconda, 01 x Guntur & 01 x Vijayawada | |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Kurnool 01 x Mahbubnagar, 01 x Nellore, 01 x Regional Centre, Hyderabad & 01 x Secunderabad-II (Monda Market) | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No 7382361574 & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **3. Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State. 4. Last Date of Receipt of Applications. 07 December 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. **6.** Only candidates meeting the Qualitative Requirements should apply. **7.** Attach photocopy of all documents alongwith the application form. **8.** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **9.** No TA/DA is admissible. **10.** Knowledge in Computers is desirable. **11.** In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node.

వార్త

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.

-డేనియల్ వెబ్‌స్టర్

# నిరుద్యోగ భూతం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ దశాబ్దాల తరబడి పెద్దలు పదేపదే చెబుతూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా యువజన అభ్యున్నతికి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ప్రబలిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీయువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారుకూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి అత్యంత అగమ్యగోచరంగా మారిపోతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా కనీసం జీవించడానికి అవసరమైన కనీస సంపాదనకు నోచుకొని దుర్భర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం దొరక్క నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే ఇంజినీరింగ్, మెడికల్ చేసిన అత్యంత ప్రతిభావంతులైన యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాదిరూపాయలు ఇక్కడి ప్రజల ధనంతో తాము చదువుకున్నామన్నది వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో ప్రపంచ వ్యాప్తంగా చూసినా మనదేశంలో అగ్రస్థానంలో ఉంది. అందులో తెలుగురాష్ట్రాలు అగ్రపీఠంలో ఉన్నాయి. వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడ సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. స్వయం ఉపాధి పథకాల ద్వారా కొందరికి చేయూత లభిస్తున్నా ఆర్థిక, రాజకీయ అండదండలున్నవారే అధికశాతం దక్కించుకోగలుగుతున్నారు. రాజకీయ పార్టీలకు ఉద్యోగాల కల్పన అనేది ఒక ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది.రాబోయే దశాబ్దంలో ఇరవైఐదు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్న స్పష్టమైన హామీతో నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి 2014 అధికారంలోకి వచ్చింది. కానీ ఏమేరకు ఆ వాగ్దానాన్ని పూర్తి చేసిందో అర్థంకాదు. మొన్న మార్చి 2020 నాటికి దేశంలో వివిధ ప్రభుత్వవిభాగాల్లో దాదాపు తొమ్మిదిన్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రప్రభుత్వమే ప్రకటించింది. ఏ విభాగాన్ని తీసుకున్నా దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఒకపక్క కనీస ఆరోగ్యవసతులు అందక దేశంలో లక్షలాది మంది మరణిస్తుంటే మరొకపక్క ఆరోగ్యరంగంలో దాదాపు నాలుగున్నర లక్షల వైద్యులు సహాయక సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. కొవిడ్ కష్టకాలంలో సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక విద్యారంగంలో ఖాళీలకు అంతే లేకుండాపోతున్నది. పదవీవిరమణ చేసిన స్థానాల్లో భర్తీ జరగడంలేదు. ఇక నాణ్యమైన విద్యాబోధన ఎలా వస్తుందో అర్థంకాదు. పోలీసు, న్యాయవ్యవస్థ శాఖల్లోనూ ఖాళీల సమస్య తీవ్రంగానే ఉంది. ప్రతి లక్ష జనాభాకు 195 మంది పోలీసు సిబ్బంది ఉండాలని అధికార లెక్కలు స్పష్టం చేస్తుంటే వాస్తవంగా ఉన్నది 155 మంది మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష జనాభాకు 141 పోలీసు పోస్టులు మంజూరు చేసినా వాస్తవంగా 113కి మించి లేదు. ఇక తెలంగాణలో లక్ష జనాభాకు 209 పోస్టులు మంజూరు అయినా ప్రస్తుతం ఉన్నది 130మంది మాత్రమే. న్యాయవ్యవస్థ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. పెరుగుతున్న జనాభాకు, అవసరాలకు అనుగుణంగా పోస్టులు పెంచకపోతేపోయారు ఉన్నపోస్టులు భర్తీ చేయకుండా ఖాళీలు పెంచుకుంటూపోతున్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీకరణ చేపట్టి మూడు దశాబ్దాలు గడిచిపోయినా నేటికీ నిరుద్యోగ భూతం దేశాన్ని పట్టి పీడిస్తూనే ఉంది. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది నిరుద్యోగులకు తీరని కలగా మిగిలిపోతున్నది. ఏదిఏమైనా రానురాను నిరుద్యోగభూతం భారత్‌లో విజృంభించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యం కాదు. అందులో మరోవాదనకు తావులేదు. కానీ వారు జీవించడానికి ఏదోఒక ఉపాధి కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇప్పటికైనా అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.ఇందులో ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్రబాధ్యతతో ముందుకు నడవాల్సిన యువతరం ఇలా నీరసించి, నిరుత్సాహంలో మునిగితేలడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

అపరిపక్వ మనస్సు ఒక జీవి నుండి మరొక జీవి వద్దకు గెంతుతూ పోతుంటే, పరిణతి చెందిన మనస్సు నింపాదిగా నిలబడుతుంది.



హారీ ఏ ఓవర్‌స్ట్రీట్

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధానకారణం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీ బ్యాగులకొరత వల్లధాన్యం కాంట కోసం వ్యవసాయదారులు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటే రాబోయేరోజుల్లో సమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలోఅక్టోబర్ నెలచివరి వారంనుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీ బ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరత కారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కులం కార్డు వాడకండి!

మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు రాష్ట్రమంత్రివర్గంలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదంటూ వ్యర్థప్రేలాపనలకు దిగారు. వీరికి కులం తరపున మాట్లాడే హక్కు ఎవరిచ్చారు. వీరేమైనా కమ్మకుల సంఘం అధ్యక్షులా? మరేదైనా ప్రత్యేక అర్హత కలిగి ఉన్నారా? గత మూడున్నర సంవత్సరాల నుంచి పాలక పక్షంనుంచి కమ్మకులస్తులు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రే కుల ప్రస్తావనతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్,సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఆధారరహిత ఆరోపణలు, అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. పాలకపక్షం వారు సామాజిక మాధ్యమాల్లో, ఇతరత్రా కులంపేరుపెట్టి వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.రాజకీయ లబ్ధికోసం కల్పిత వార్తలతో ఇతర కులాల వారిని కమ్మకులంపైకి ఉసిగొల్పుతున్నారు. పాలనలో లోపాలను మీడియాలో ప్రచురిస్తే తప్పులు సరిదిద్దుకోకుండా కులం బురద పూస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటుచేస్తున్నపలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంవల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికివిఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నులకొద్దీ ట్రాక్టర్ల ద్వారాతెచ్చి నిత్యంసముద్రాలలో పడవేయడంతో సముద్ర జలాలుకాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతి వారిని శారీరకంగా,మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోట్ల చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలాఉందోఅద్దంపడుతోంది.దీన్నికట్టుదిట్టం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రజాధనం వృధాకాదా?

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన వివిధ దశల్లో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తిచేయకుండా ఏవేవో సాకులు చెబుతూ కాలయాపన చేయడంతో ఎంతో ప్రజాధనంవృధా అవుతున్నది. రాజధాని అమరావతిలో అన్నీపాడు పెట్టారు. వివిధ దశల్లో ఉన్న 30లక్షల గృహ నిర్మాణాలను పూర్తిచేయలేదు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా కుప్పిగంతులు వేస్తున్నారు. ఆయా నిర్మాణాలు రాష్ట్రప్రగతి కోసం, ప్రజల అవసరాల కోసం ప్రజల డబ్బుతో చేపట్టినవి.పాలకుల్లో విజ్ఞతలోపించివితండ, బాధ్యతారాహిత్య వాదనలతో తిరోగమన విధానాలతో రాష్ట్రాని భ్రష్టు పట్టించారు. ఈవిధంగా ప్రజావ్యతిరేక పాలన సాగుతు న్నా ఏ మేధావీ నోరువిప్పడంలేదు.వారి రహస్యఎజెండాఏమిటో మరి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మంచి సినిమాలు రావాలి

ఎంత కాదనుకున్నా సినిమా, క్రికెట్ మన జీవితంలో ఒక భాగం అయ్యాయి. సినీ పరిశ్రమపై ఆధారపడి వేలాది మంది ప్రత్యక్షంగా, లక్షలాదిమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. మంచి సినిమాలు వస్తే జనం వాటిని ఆదరిస్తారు. మంచి కథ, కథనం లేకపోతే భారీ బడ్జెట్‌తో తీసిన చిత్రాలు అయినా పరాజయాన్ని మూటగట్టుకుంటాయి. సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటిపైన సినిమాలు తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ప్రేక్షకులకు ఒక మంచి మెసేజ్ ఇచ్చే సినిమాలు వస్తే యువత కూడా మంచిదారిలో పయనిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్లలో 'వెనుకబాటు'ను సమీక్షించాలి

గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు, ఆర్థిక వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది.

చిమ్మె.జాన్‌బర్నబాస్

విద్యలో, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్ అగ్రకుల పేదలకు ఇవ్వడం రాజ్యాంగబద్ధమేనంటూ 7నవంబర్ 2022న భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఈ కోటా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఏ విధంగానూ దెబ్బతీయదనీ, రాజ్యాంగ విలువలకు కట్టుబడే ఉందనే భావనతో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భిన్నాభిప్రాయాలతో కూడుకొన్నది. ఐదుగురు జడ్జీలలో ఇద్దరు ఇచ్చే తీర్పులో తమ వ్యతిరేకతను కూడా తెలియచేశారు.మెజారిటీ నిర్ణయం మేరకు తీర్పును చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ యు.యు లలిత్ నేతృత్వంలో దినేశ్ మహేశ్వరి వెల్లడి చేశారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసి పేదలను విస్మరించడం సరికాదనే భావనతోనే ఉన్న ఇద్దరు సభ్యులలో ఒకరు. మరొకరు జస్టిస్ రవీంద్ర భట్. వీరు 103వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. సమాన అవకాశాలు ప్రయోజనాలు కల్పించడానికి రిజర్వేషన్లను ఒక శక్తివంతమైన ఆయుధంగా రూపొందించారు. ఇప్పుడు కొత్తగా ఆర్థిక కొలమానాల ఆధారంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం ఆమోదయోగ్యమే. అయితే ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసిలు ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారన్న ఒకే కారణంతో వారిని ఈ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం కొత్తగా అన్యాయం చేయడమే. వీరు సమాజంలో నిరుపేదలుగా ఉన్నప్పటికీ ఇతరుల పేరుతో ఈ రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించారు. వాస్తవానికి కులం, తరగతితో సంబంధం లేకుండా అత్యంత నిరుపేదలను దీని పరిధిలోనికి తీసుకోవాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం అగ్రకులాలకు మాత్రమే అవకాశం కల్పించినట్లయింది. రాజ్యాంగపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తింపు పొందిన ప్రజలను పూర్తిగా ఈ రిజర్వేషన్ల నుంచి విస్మరించడం వివక్ష తప్ప మరొకటి కాదు. ఇది సమానత్వ సిద్ధాంతాన్ని ధ్వంసం చేస్తోంది.అందువల్ల 103వ రాజ్యాంగ సవరణ ఏకపక్షంగా ఉంది అంటూ జస్టిస్ రవీంద్రభట్ తన భిన్నాభిప్రాయాన్ని తెలియచేశారు. దానికి చీఫ్ జస్టిస్ యుయు లలిత్ ఏకీభవించారు. మిగతా సభ్యులైన జస్టిస్ జె.బి. పార్థీవాలా,జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ బేలా.ఎం.త్రివేదిలు అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్లు ఉండాలనే భావనతో ఉన్నప్పటికీ మొత్తం రిజర్వేషన్ల విధానం పట్ల తమతమఅభిప్రాయాలను తెలియచేశారు. 'సమాజంలో అసమానతలనేవి ఉన్నప్పుడు సమతుల్య సమాజాన్ని సాధించే లక్ష్యంతో అందరినీ కలుపుకొని పోవడానికి ప్రభుత్వపరంగా తీసుకున్న దృఢమైన చర్యే రిజర్వేషన్ అని జస్టిస్ దినేశ్ మహేశ్వరి అభిప్రాయం వ్యక్తం చేశారు.అది సామాజికంగా, విద్యాపరంగా, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకొని రావడానికి ఉద్దేశించిన పరికరమొక్కటే కాదు, ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న ఏతరగతినైనా, వర్గాన్ని అయినా చేర్చుకొని వారి బలహీనతకు పరిష్కారం చూపే మార్గం కూడా. ఈ నేపథ్యంలో కేవలం ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగంలోని ఏముఖ్యమైన లక్షణాన్నీ ఉల్లంఘించదు. ఇప్పుడున్న రిజర్వేషన్లకు అదనంగా ఆర్థికంగా బలహీనవర్గాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం వలన 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించినప్పటికీనీ అది రాజ్యాంగ సిద్ధాంతాలకు నష్టం చేకూర్చదు అని అన్నారు. ఇందుకు కారణం ఆ సీవింగ్ పరిధి మార్చడానికి వీలులేనిది కాకపోవడమే. ఆ సీవింగ్ కేవలం అధికరణం 15(4), 15(5), 16(4)ల కింద కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే వర్తిస్తుంది అని పేర్కొన్నారు.అలాగే జస్టిస్ జె.బి పార్థీవాలా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రిజర్వేషన్లు అనేవి సామాజిక, ఆర్థిక న్యాయం చేయడానికి ఉన్నవి.అవి స్వార్థ ప్రయోజనంగా మారే అవకాశమివ్వకూడదు. వెనుకబడిన తరగతులకు చెప్పుకోదగ్గ స్థాయిలో




విద్య,ఉద్యోగాల్లో ఆమోదయోగ్యమైన ప్రమాణాలను అందుకున్నారు. అందువలన వారిని వెనుకబడిన తరగతుల జాబితాలోనుంచి తొలగించాలి. తద్వారా నిజంగా సాయం అవసరమైన వారిపై దృష్టి పెట్టడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెనుకబడిన తరగతులను నిర్ధారించే మార్గాలను గుర్తించే విధానాలను సమీక్షించాల్సిన అవసరం చాలా ఉంది. స్వార్థ ప్రయోజనాలుగా మారేలా రిజర్వేషన్లు నిరవధికంగా కొనసాగకూడదు అంటూ పేర్కొన్నారు. అలాగే జస్టిస్ బేలా ఎం. త్రివేది అభిప్రాయం వ్యక్తం చేస్తూ పై ఇరువురి అభిప్రాయాలతో ఏకీభవించిన జస్టిస్ బేలా ఎం.త్రివేది రిజర్వేషన్లను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్యానంతరం సమాజ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా మొత్తం రిజర్వేషన్లను పునఃపరిశీలించాలి. 2020లో 104వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్,శాసనసభల్లో ఆంగ్లో ఇండియన్లకు రిజర్వేషన్లు రద్దుచేశారు. అదే తరహాలో రాజ్యాంగంలోని అధికరణ15,16 కింద కల్పించిన రిజర్వేషన్లు, ప్రాతినిధ్యాలకు నిర్దిష్ట గడువు విధిస్తే అది సమతుల్యమైన కుల,వర్గ రహితమైన సమాజానికి మార్గం సుగమమం చేస్తుంది అంటూ ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ తీర్పు భారత సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పాలకవర్గ దృక్పథానికి అనుకూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ స్వభావానికి ప్రతిబింబించే విధంగా ఉన్నది. అందుకే భారతీయ జనతాపార్టీ పెద్దలు దీనిని స్వాగతించారు. భారత ఉన్నత న్యాయ వ్యవస్థ చాలా కాలంగా అఫిర్మేటివ్ ఆక్షన్ లేదా కాంపెన్సేటరీ డిస్క్రిమినేషన్ భావనను సమర్థిస్తూ వచ్చింది. ముఖ్యంగాఎన్ఎమ్ థామస్ (1976), ఇంద్రసాహ్నీ (199జీ) కేసులలో వెలువరించిన తీర్పులు ఈ విషయంలో మైలురాళ్లుగానిలిచిపోయాయి. రాజ్యాంగ నిర్దేశిత సమానత్వసూత్రానికి అనుగుణంగా ఉన్నత న్యాయస్థానాలు ఆ తీర్పులు వెలువరించాయి. అయితే ఆ భావనను అమలుపరిచేందుకు కొన్ని కఠినషరతులు విధించాయి. అవి ఏమనగా లబ్ధిపొందే సామాజికబృందాన్ని తార్కికంగా, నిర్ధాయకంగా నిర్వచించితీరాలి. ఆ సామాజిక సముదాయం ప్రతికూలతలు, అల్పప్రాతినిధ్యానికి గురవుతుందనడానికి గట్టిరుజువులు ఉండితీరాలి. రిజర్వేషన్ సదుపాయం కల్పించేందుకు ఇది తప్పనిసరి. రిజర్వేషన్ విధానంలో ఎటువంటి మార్పులు అయినాసరే వాటిపై మొత్తంగా విధించిన గరిష్ట పరిమితిని ఉల్లంఘించకూడదు. ఆమోదయోగ్యం కాని విధంగా అర్హత లేదా సమర్థతను కొత్తరిజర్వేషన్లు ప్రభావితం చేయకూడదు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం పైనాలుగు అంశాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదనిపిస్తోంది.ఈడబ్ల్యుఎస్ కోటాలను సమాకూర్చడంలోనూ,వాటివల్ల ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అర్థం చేసుకోవడంలోనూ మెజారిటీ న్యాయమూర్తులు విఫలమైనట్లు అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా 2019లో ఈడబ్ల్యుఎస్ చట్టసవరణను తీసుకొచ్చిన తర్వాత ఒకసర్వే నిర్వహించారు. దేశవ్యాప్తంగా 445 ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులలో 28 శాతానికిపైగా అగ్రకులాల పేదలే అని నిర్ధారణ అయింది. పూర్వనిబంధనల ప్రకారం కల్పించిన రిజర్వేషన్లకు నిర్దేశితగరిష్ట పరిమితి యథాతథంగా ఉంటుందనడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమైన విషయం. అది సమర్థనీయంకాదు. గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు,ఆర్థిక వెనుకబాటుతనంప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది. కాబట్టి ఇప్పుడివ్వబడిన సుప్రీంకోర్టు తీర్పుపాలకవర్గ, హిందూ ఫాసిస్ట్ దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగాఉన్నదని స్థూలంగా చెప్పవచ్చు.అయితే ప్రజాస్వామికవాదులు,ఆయాసామాజిక వర్గాలు ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పేదల అభ్యున్నతికై కొత్త రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామనే ఆర్థిక న్యాయాన్ని సుప్రీంకోర్టు వ్యక్తపరిచినప్పటికీనీ, మొత్తం పేద ప్రజలలో 81.5 శాతంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, ఒబిసిలోని నిరుపేదలను ఆ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం పేదలలోని నిరుపేదలకు సమాన అవకాశాలను, సామాజిక న్యాయాన్ని నిరాకరించడమే అవుతుంది. ఇదే అసలైన ప్రజాస్వామిక, రాజ్యాంగ బద్ధమైన సూత్రీకరణ. •

(రచయిత:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్)

# సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం కృషి

మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికై నిరంతరం పరితపిస్తూ వారి బంగారు భవిష్యత్తుకై ప్రణాళికలు రూపొందిస్తూ విద్యాశాఖలో ఉన్నతమైన మార్పులు తీసుకువస్తుంది. పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో సకల వసతులతో గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కారు. రాష్ట్రంలో వెనుకబడిన పేదవర్గాల వారికి ఉచిత విద్యను అందించాలని దృఢమైన సంకల్పంతో ముందుకుపోతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటివి ప్రతియేటా పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా సకలవసతులు కల్పిస్తూ బడిపిల్లలు బడిలోనే ఉండే విధంగా కఠినమైన నిబంధనలు అమలు చేస్తుంది. తెలంగాణలో కొత్తగా సైనిక స్కూల్ కేంద్రీయ విద్యాలయాలు వ్యవసాయ కళాశాలలు హెల్త్ యూనివర్సిటీలు అందుబాటులోకి తీసుకువచ్చి తెలంగాణ విద్యారంగం దేశానికే ఆదర్శంగా ఉండాలని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్పు, బిసివిద్యార్థులు విదేశాలలో చదవడానికి మహాత్మాజ్యోతిరావు పూలే బిసిఓవర్సీస్ స్కాలర్‌షిప్పు, మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పు అందిస్తూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మెస్‌చార్జీల పెంపు వంటివి స్కూల్ విద్యార్థుల దగ్గరనుండి కాలేజ్ విద్యార్థుల దాకా వారి సంక్షేమానికి కృషిచేస్తూ మహాత్మాజ్యోతి రావుపూలే, అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణంగా అందరికి ఉచిత విద్య అందించాలని భావించి ప్రతియేటా నూతన గురుకులాలు, కళాశాలలు మంజూరు చేస్తూ ఈమధ్యన మెడికల్ కాలేజీలను ప్రారంభించి ఉన్నత విద్యతోపాటు విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలో ఐటిహబ్ ఏర్పాటు ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా నూతన విద్య పద్ధతులను చేకూరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాలు సాధ్యమైనంతవరకు అందించే ప్రయత్నం కూడా చేస్తుంది. ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని తీర్మానించింది. ఆర్థికంగా పలు కారణాల ద్వారా పై చదువులకు దూరమైన వారి కోసం దూర విద్యాకేంద్రాలను తీసుకువచ్చింది రాష్ట్రప్రభుత్వం. ఉన్నత



విద్యకు సంబంధించిన యూనివర్సిటీలను సర్వసుందరంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తుంది. గత ప్రభుత్వాలతో పోలిస్తే నేడు విద్యావ్యవస్థ మరింత పటిష్టం చేకూరిందని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగిందని అంటున్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా వసతి భోజన సౌకర్యంలో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు క్లాస్‌లు నిర్వహించడం, స్టడీ మెటీరియల్స్ అందిస్తూ స్టడీ సెంటర్‌ల ద్వారా నీట్ ఐఐటి వంటి ప్రవేశపరీక్షలకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇది పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలంగాణలో ఉన్న లైబ్రరీలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలందరికి పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా చూస్తూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుని సమర్థవంతంగా విద్యాసంస్థలను నిర్వహించి గడ్డుకాలం నుంచి బయటపడటం జరిగింది. ఆ సమయంలో విద్యార్థులు నష్టపోకుండా ఆన్‌లైన్ ద్వారా పాఠాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత పిల్లలకు కూడా దూరదర్శన్ ద్వారా పాఠాలు ప్రసారం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పలు నివేదికల్లో విద్యారంగానికి పలు అవార్డులు రావడంవిశేషం. మహిళ అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యకాలంలో మహిళా యూనివర్సిటీని తీసుకురావడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు మరో తీపికబురు అందించింది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినుల ఆరోగ్య, సంరక్షణ కోసం ఈ యేడాది నుంచే బడ్జెట్‌లో సిఎం కెసిఆర్ పాఠశాల, కళాశాలలో ఉచితంగా హెల్త్‌కిట్ల పంపిణీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇందుకుగాను మొత్తం రూ.69.52 కోట్లతో హెల్త్‌కిట్ల కొనుగోలు పంపిణీ కోసం ప్రభుత్వ పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగింది. మహిళలు, వెనుకబడిన బలహీనవర్గాల వారి ఉన్నత విద్యకు రిజర్వేషన్ కల్పించింది తెలంగాణ సర్కార్. ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఉత్తీర్ణత పెరుగుదలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ మధ్యన 'మన ఊరు మన బడి' కార్యక్రమం ద్వారా కూడా ప్రభుత్వబడుల బలోపేతానికి కృషి చేస్తుంది. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా ప్రయత్నిస్తుంది. •

# సహనం ద్వారానే సమస్యలు పరిష్కారం

రావుశ్రీ

మనం అంతా బలహీనులం, తప్పులు చేసేవారం. పరస్పర అవగాహనతో అర్థం చేసుకొని, తప్పులు మన్నించుకుని, శాంతియుతంగా జీవించే మార్గం ప్రకృతి న్యాయం అని ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయిత ఒల్టేర్ తెలిపిన మాటలు వాస్తవమే కదా. ప్రతీ వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక సమయంలో అసహనం ప్రదర్శించుట జగమెరిగిన సత్యం. కరెంట్‌పోయి, కంప్యూటర్ ఆగిపోతే అంతే ఎక్కడలేని కోపం చాలా మందికి వచ్చేస్తూ ఉంటుంది. ఇలా ప్రతీ చిన్న విషయానికి ఇటీవల కాలంలో చాలా మందికి అసహనం జీవితంలో భాగం అయిపోతుంది. దీనివలన కుటుంబ సభ్యుల మధ్య, స్నేహితుల మధ్య ఆగాదాలు పెరిగిపోతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా మత, జాతి, ప్రాంతీయ, సాంస్కృతిక సంబంధమైన అసహనాలు ప్రపంచ యుద్ధాలకు కారణమై అనేక కోట్ల మంది ప్రాణాలు కోల్పోవడానికి, ఆస్తులు ధ్వంసం అవడానికి కారణం అయింది. మానవ చరిత్రలో రెండవ ప్రపంచ యుద్ధ ఘటనలు మాయని ముద్రలు వేశాయి. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తాజా ఉదాహరణ. మనదేశంలో హిట్‌స్పీచ్‌లతో తరచూ ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. మనదేశంలో ఎమర్జెన్సీ రోజులు నేటికీ మన కళ్లముందు కదలాడుతూ ఉండుట గమనార్హం. ప్రపంచ మానవ సహజమే అనేక మతాలు, కులాలు, జాతులు, భాషలు, రంగులు, సంస్కృతి సంప్రదాయాలు సమ్మేళనం. ఒకరినొకరు అర్థం చేసుకుని, గౌరవించుకుంటూ కొనసాగితేనే ప్రపంచంలో శాంతికపోతం ఎగిరి, సమస్త మానవాళి మనుగడ ఆహ్లాదకరంగా అభివృద్ధి చెంది, మానవజాతి మహోత్సవం వెల్లివిరుస్తుంది. లేనిఎడల మారణహోమం భగ్గుమంటూ మహాప్రవంలా ముంచెత్తుతుంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు, క్రుసేడ్లు, దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్షత, గోద్రా అల్లర్లు, దేశ విభజన, ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్ పరిణామాలు, మయన్మార్, బంగ్లాదేశ్, సిరియాలో జరుగుతున్న మత సాంఘిక, రాజకీయ ఘర్షణలు, రువాండా, బోస్నియా అల్లర్లు, షాహిన్‌బాగ్ ఉదాతం ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, పాలస్తీనా, ఇజ్రాయెల్, ఘర్షణలు, కరోనా కాలంలో ఏర్పడిన కుటుంబ సభ్యులు మధ్య వివిధ దేశాల మధ్యఏర్పడ్డ అసహనాలు, అమెరికాలో ఇటీవల జార్జ్ ఫ్లాయిడ్‌పైదాడి, యువత ఆత్మహత్యలు ఇటువంటి అంశాలు అన్నింటికీ కారణం అసహనమే. ఫేక్‌న్యూస్, గాసిప్స్, కార్టూన్లు, మత, ప్రాంతీయ, భాషా, లింగ, కుల సంబంధించిన అంశాలు కూడా మానవుని మధ్య, ప్రపంచవ్యాప్తంగా గొడవలు, అశాంతికి కారణం అవుతూ, ప్రాణ ఆస్తి నష్టాలు కలుగుతున్నాయి. అనేక ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచ జ్ఞానం కలిగిన నేటి సమాజంలో కూడా అనేక చోట్ల వివిధ ప్రాంతాల్లో అసహనం మూలంగా ఆస్తిప్రాణ నష్టాలు జరుగుతూ ఉండటం పట్ల పౌర సమాజం దిగ్భ్రాంతి చెందుతుంది. సహనం కన్నా సముద్రం చిన్నది అన్నారు పెద్దలు. మహాత్మాగాంధీ మనదేశానికి అహింస ద్వారానే స్వాతంత్ర్యం సాధించారు. మార్టిన్‌లూథర్ కింగ్ తన మాటల ద్వారా సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నాలు చేశారు. 1964లో పౌరహక్కులు సాధించుట జరిగింది. 1945లో ఐక్యరాజ్య సమితి చార్టర్‌లోనే సమస్యలు పరిష్కారానికి శాంతిఓర్పు అనే అంశాలకు పెద్దపీట వేసింది. 1995లో 185 దేశాలు చేసిన పారిస్ ఒప్పందం అనుసరించాలి అని కోరుతున్నారు. ప్రతీపౌరుడు, దేశం స్నేహానికి, శాంతికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం చేసుకోవాలి. యువత నిజానిజాలు గ్రహించి, శాంతిగా, ఓర్పుతో నిర్ణయాలు తీసుకుని ప్రయాణించాలి. ఉద్రేకాలు పడరాదు. సామాజిక మాధ్యమాలు ఆచితూచి ప్రసారాలు చేయాలి. రేటింగ్ పెంచుకోవడంపై దృష్టి తగ్గించుకోవాలి. సెల్‌ఫోన్ వినియోగం, సీరియల్స్ ప్రభావం, డబ్బు, ర్యాంకులు, గ్రేడులు సాధన కోసం విపరీతంగా ఒత్తిడికి గురి అయి, అసహనం ప్రదర్శించుట జరు గుతుంది. మత్తులకు బానిసలు అగుట కూడా అశాంతికి కారణ మవుతుంది. సమస్యలు పెంచుకోవడం జరుగుతుంది. కుటుంబ సభ్యుల మధ్య కూడా గొడవలు, విడాకులు పర్వం కొనసాగుతోంది. ఇది సమాజానికి మంచి పరిణామం కాదు. కావున ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది. శాంతియుతంగా స్నేహపూర్వకంగా చర్చలు జరిపి, సామరస్య వాతావరణం నెలకొల్పాలి. పరిష్కార మార్గాలు కనుగొనాలి. ఒత్తిడి, స్ట్రెస్ తగ్గించుకోవాలి. యోగా, ధ్యానం ఆరోగ్య సూత్రాలు పాటించాలి. మితాహారం భుజించాలి. పరిశుభ్రమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలి. జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు పాటించాలి. అహింస, సత్యం, శాంతి వంటి లక్షణాలు చిన్నారులు, యువత మెదళ్లకు ఎక్కించాలి. నైతిక విలువలు, మానవతా విలువలు నేర్పాలి. స్వీయనియంత్రణ పాటించే విధంగా తర్ఫీదు ఇవ్వాలి. తల్లిదండ్రులు, టీచర్లు, సామాజిక మాధ్యమాలు సరైన సూచనలు, సలహాలు ఇస్తూ ప్రజల మధ్యసత్సంబంధాలు మెరుగుపరుచుట ద్వారా వసుధైక కుటుంబంగా ఈ ప్రపంచం మారుతుందని ఆశిద్దాం. •

# బెంగాల్ కొత్తగవర్నర్‌గా ఆనంద్‌బోస్ ప్రమాణం



**కోల్‌కత్తా, నవంబరు 23:** పశ్చిమబెంగాల్ నూతన గవర్నర్‌గా సివి ఆనంద్‌బోస్ పదవీబాధ్యతలు స్వీకరించారు. కోల్‌కత్తా హైకోర్టు చీఫ్.స్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆయన చేత రాజ్‌భవన్‌లోప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్రన టకేబినెట్, మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ, లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ బిమన్‌బోస్ తదితర ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈకార్యక్రమానికి హాజరుకాలేదు. మణిపూర్ గవర్నర్ లా.గణేశన్‌నుంచి ఆనంద్‌బోస్ బాధ్యతలు స్వీకరించారు. జగదీప్‌ధంకర్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడంతో తాత్కాలికంగా మణిపూర్ గవర్నర్ బాధ్యతలునిర్వహించారు. 1977 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి అయిన బోస్ కేంద్రంలో కార్యదర్శిగాను, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గాను, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రధాన కార్యదర్శి హోదాలోకూడా పనిచేసారు. రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వం మధ్య తీవ్రస్థాయిలో వివాదాలు నడుస్తున్న సమయంలో కొత్త గవర్నర్‌నియామకం చర్చనీయాంశం అయింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోకూడా ఇదే తరహా వివాదాలునడుస్తున్నాయి. ఇటీవలివరకూ పశ్చిమబెంగాల్‌లోకూడా ఇదే విధమైన ప్రతిష్టంభన రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వాలమధ్యనడిచింది. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విపక్షనేత హాజరుకాకపోవడంపై సువేందు సోషల్‌మీడియాలో స్పందించారు. ఈ కార్యక్రమంలో సీటింగ్ ఏర్పాట్లపైనే ఆయన నిరసన ప్రకటించారు. ఇటీవల బిజెపినుంచి టిఎంసికి పార్టీ ఫిరాయించిన నేతల తర్వాత తనకు సీటును ఏర్పాటుచేసారని అందుకే తాను పాల్గొనలేదన్నారు.

# మోర్బి విషాద ఘటనలో సంచలన నిజాలు!
## తుప్పుబట్టిన కేబుళ్లు, వదులైన బోల్టులు



**గాంధీనగర్, నవంబరు 23:** 135 మంది అమాయకులు చనిపోయిన గుజరాత్ మోర్బి కేబుల్ బ్రిడ్జ్ విషాద ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రమాదానికి కారణం బ్రిడ్జిని పునరుద్ధరించేందుకు నియమించిన కాంట్రాక్టర్లేనని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్థానిక కోర్టుకు సమర్పించిన ఈ నివేదిక కీలక విషయాలను వెల్లడించింది. బ్రిడ్జిని పునరుద్ధరించిన కాంట్రాక్టర్లు కేవలం మెటల్ ఫ్లోరింగ్‌ను మాత్రమే మార్చారని నివేదిక పేర్కొంది. తుప్పుపట్టిన కేబుళ్లు, వదులుగా ఉన్న బోల్టులు, విరిగిన యాంకర్ పిన్స్ వంటి కీలక సమస్యలను పట్టించుకోలేదని తెలిపింది. కొత్తగా వేసిన మెటల్ ఫ్లోరింగ్ వల్ల వంతెన బరువు పెరిగినట్లు వెల్లడించింది. అసలు వంతెన పునరుద్ధరించేందుకు నియమించిన రెండు సంస్థలను బ్రిడ్జిలకు మరమ్మతులు చేసే అర్హతే లేదనే షాకింగ్ విషయాన్ని నివేదిక బహిర్గతం చేసింది. ప్రజల కోసం బ్రిడ్జిని తిరిగి ఓపెన్ చేసే ముందు సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఒరెవా గ్రూప్ ఎలాంటి నిపుణుడి సలహా తీసుకోలేదని నివేదిక స్పష్టం చేసింది. ఘటన జరిగిన అక్టోబరు 30న ఈ సంస్థ 3,615 టిక్కెట్లను విక్రయించిందని, బ్రిడ్జికి రెండువైపులా ఉన్న బుకింగ్ ఆఫీస్‌ల మధ్య సమన్వయం లేదని చెప్పింది. బ్రిడ్జి కూలినప్పుడు సామర్థ్యానికి మించి 2250-300 మంది దానిపై ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ బ్రిడ్జిని రినోవేట్ చేసేందుకు గుజరాత్‌లోని ధ్రాగధ్రాకు చెందిన దేవ్ ప్రకాశ్ సొల్యూషన్ సంస్థను నియమించింది ఒరెవా సంస్థ. ఈ బ్రిడ్జ్ నిర్వహణ బాధ్యతలను ఒరెవానే చూసుకుంటోంది. మరమ్మతులు చేసినప్పుడు బ్రిడ్జి మెటల్‌ను మాత్రమే మార్చామని దేవ్ ప్రకాశ్ సొల్యూషన్స్ కోర్టులో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మొత్తం 9 మందిని అరెస్టు చేశారు అధికారులు. వీరిలో ఒరెవా గ్రూప్ మేనేజర్లు దీపక్ పర్కేష్, దినేశ్ దావే సహా ఈ సంస్థకు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు.

దేవ్ ప్రకాశ్ సొల్యూషన్ సంస్థ ఓనర్లు ప్రకాశ్ పర్మార్, దేవంగ్ పర్మార్ కూడా అరెస్టయ్యారు. వీరంతా బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# హింస విద్వేషాలకు వ్యతిరేకంగానే
# భారత్‌జోడో యాత్ర
## బిజెపిపై జోడోయాత్రలో రాహుల్ ధ్వజం



**బోదర్లి (ఎంపి), నవంబరు 23:** భారత్‌జోడో యాత్ర విద్వేషం, హింసకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న యాత్ర అని, విద్వేషం పునాదులపై దేశాన్ని విభజించి పాలిస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. ఇందులోభాగంగానే విద్వేషాన్ని సమాజంలో మరింతగా విషప్రచారంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారత్ జోడోయాత్ర మహారాష్ట్రనుంచి మధ్యప్రదేశ్‌లోని బోర్దాలి గ్రామంలోకి ప్రవేశించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస, విద్వేషాలనుంచి దేశాన్ని పరిరక్షించి సర్వమత సమానత్వంకోసమే జోడోయాత్రను కొనసాగించదలిచినట్లు చెప్పారు. వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్యానర్లు చేతబూని రాహుల్‌కు ఎదురేగి గ్రామంలోని స్వాగతం పలికారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానాపాటోల్ మూడురంగుల కాంగ్రెస్ పతాకాన్ని మధ్యప్రదేశ్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్‌కు అందచేసారు. రాష్ట్రంలో జోడోయాత్ర 12 రోజులపాటు కొనసాగుతుంది. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 380 కిలోమీటర్ల యాత్రకొనసాగుతుంది. ఆ తర్వాత రాజస్థాన్‌కు చేరుతుంది. ఆరువేల జనాభా ఉన్న బోదర్లి గ్రామం మొత్తం అరటి ఆకులతో అలంకరించారు. ఈప్రాంతంలో అరటి తోటల పెంపకం ప్రధాన వ్యవసాయంగా సాగవుతోంది. జానపద నృత్యాలతో కళాకారులు రాహుల్‌కు స్వాగతం పలికారు. శ్రీనగర్‌కు యాత్ర చేరుకునేవరకూ ఏశక్తి కూడా జోడోయాత్రను ఆపలేదని కమల్‌నాథ్‌పేర్కొన్నారు. ఈసందర్భంగా రాహుల్‌మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగంపెరిగిపోయిందని, ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. యువతలో భయం బీజాలను నాటుతోందని, యువత, రైతులు, కార్మికుల్లో విషబీజాలు నాటుతోందని ఆరోపించారు. ఫలితంగానే దేశంలో హింస ప్రజ్వరిల్లుతోందన్నారు. దేశంలో విద్యను ప్రైవేటీకరిస్తున్నారని, ఒక కార్మికుని కుమారుడు ఇపుడు ప్రైవేటు వైద్యకళాశాలల్లో వైద్యవిద్యను అభ్యసించలేని దుస్థితినెలకొందని అన్నారు. పరిశ్రమలు, ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు అన్నీ కూడా దేశంలోని ఇద్దరుముగ్గురుపారిశ్రామిక వేత్తలచేతుల్లోనే నడుస్తున్నాయని, చివరకు రైల్వేలు కూడా వారి చేతుల్లోకి వెళ్లిపోతాయని ఆయన అన్నారు. ఇదే భారత్‌కు జరుగుతున్నఅన్యాయయమని ఈతీరును ఎంతమాత్రం సహించబోమన్నారు. సామాన్యమానవుడి జేబుల్లోంచి సొమ్ము ఇపుడు పెట్రోలు, వంటగ్యాస్ కొనుగోలుకే సరిపోతోందని, ఈసొమ్ముకూడా ఈ ముగ్గురు పారిశ్రామికవేత్తల చేతుల్లోకే వెళుతున్నదని ఆరోపించారు. ఎంపిసిసి చీఫ్ కమల్‌నాథ్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలో జోడోయాత్ర అత్యంత విజయవంతంగా ముగుస్తుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్, ఎంపి అసెంబ్లీలో విపక్షనేత గోవింద్‌సింగ్, మాజీ కేంద్ర మంత్రులు సురేష్ పచౌరి, అరుణ్‌యాదవ్‌లు కూడా జోడోయాత్రలోపాల్గొన్నారు. కమల్‌నాథ్‌మాట్లాడుతూ రాహుల్‌సోదరి ప్రియాంక గాంధీ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, బుర్హన్‌పూర్‌లమధ్యలో రాహుల్‌తో కలిసి జోడోయాత్రలోపాల్గొంటారని ప్రకటించారు. యాత్రకు సంబంధించి విస్తృత ఏర్పాట్లుచేసామని అన్నారు. మధ్యప్రదేశ్ కూడా రాజస్థాన్‌తో కలిపి వచ్చే ఏడాది అసెంబ్లీఎన్నికలకు వస్తోంది. ఒక గ్రూపు ఎమ్మెల్యేలు పార్టీని వీడటంతో కాంగ్రెస్ అదికారాన్ని కోల్పోయింది.

రాష్ట్రంలో యచాత్ర మాల్వా నిర్మార్ప్రాంతం మీదుగా వెళుతుంది.

# తండ్రి సమాధి కోసం వేలమైళ్లు పయనం!



**చెన్నై, నవంబరు 23:** చనిపోయిన తన తండ్రి సమాధికోసం వేలమైళ్లదూరం వెతుక్కుంటూ వెళ్లి చివరకు తండ్రి సమాధిని చేరిన తనయుడి ఉదంతం విస్తుగొలుపుతోంది. తమిళనాడుకు చెందిన తిరుమారన్(56) అనే వ్యక్తి తన తండ్రి సమాధికోసం వెతుక్కుంటూ మలేసియాకు చేరుకున్నాడు. గూగుల్‌సాయంతో వెదుక్కుంటూ తండ్రిసమాధిని చేరి నివాలులర్పించాడు. సమాధిని చూసిన వెంటనే కన్నీటిని ఆపుకోలేకపోయాడు. తిరుమారన్‌తండ్రి పేరు రామసుందరం అలియస్ పూంగుండ్ర. ఆతడు తన భార్య రాధాబాయితో కలిసి గతంలో మలేసియా వెళ్లాడు. అక్కడే టీచర్‌గా పనిచేస్తూ బతికేవారు. 1967లో ఆయన చనిపోయాడు. అప్పటికే రాధాబాయి గర్భిణి కావడంతో భర్తకు అక్కడే అంత్యక్రియలునిర్వహించి తిరిగి తమిళనాడుకు వచ్చేసింది. కొంతకాలం తర్వాత ఆమెకు తిరుమారన్ జన్మించాడు. తర్వాత ఆమె కూడా పరమపదించింది. తల్లితండ్రులు ఇద్దరూ లేకపోవడంతో తిరుమారన్ ఒంటరి వాడై పోయాడు. తండ్రిని చూడకపోయినా ఆతని సమాధినైనా చూడాలనే ఆశ పెరిగింది.బతికుండ గానే తల్లిచెప్పిన వివరాల ఆధారంగా మలేసియాలో వారి నివాసప్రాంతాన్ని, తన తండ్రి పనిచేసిన స్కూల్‌ను వెతికి సాధించాడు. స్కూలు ఇమెయిల్ అడ్రస్ లభించింది. సాయంకోరుతూ మెసేజ్ పంపించడంతో ప్రిన్సిపాల్ స్పందించాడు. తండ్రి సమాధిని గుర్తించాడు.

# 64.61 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 66.29 లక్షల మంది మృతి

**జెనీవా, నవంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. చిన్న చిన్నదేశాలకు ఈ వైరస్ ఉధృతి కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 64.41 కోట్లమందికివైరస్‌సోకి66.29 లక్షలమందిచనిపోయారు. మరో 36,200 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.70 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.57 లక్షలమందిచనిపోయారు. మరో 7613 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.15 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 35.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.62 లక్షలమంది చనిపోయారు. మరో 8001 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.78 కోట్లకుపైగా కరోనా కేసులు నోదుకాగా 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9463 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 67.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 13.34 లక్షలమరణాలు సంభవించాయి.

# రూ.8లక్షల ఆదాయం ఉన్న వారికి పన్ను మినహాయించాలా?: మద్రాస్ హైకోర్టులో పిటిషన్



**చెన్నై, నవంబరు 23:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవలే కొట్టివేసింది. రిజర్వేషన్లను సమర్థించింది. అయితే ఆర్థిక వెనుకబాటు తనానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రూ.8 లక్షల ఆదాయపరిమితి ఇప్పుడు కీలక అంశంగా మారింది. ఒకవైపు రిజర్వేషన్ల కోసం రూ.8లక్షల వరకు ఆదాయం కలిగిన వారిని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలని చెబుతూ, మరోవైపు రూ.2.5లక్షల ఆదాయం దాటిన వారిపై ఆదాయపన్ను ఎలా వేస్తారంటూ మద్రాస్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్‌తో కూడిన మద్రాస్ హైకోర్టు ధర్మాసనం దీనిపై కేంద్ర న్యా శాఖ మంత్రి, ఆర్థిక శాఖ, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ విభాగానికి నోటీసులు జారీచేస్తూ, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. కన్నూర్‌కు చెందిన రైతు, డిఎంకె పార్టీకి చెందిన శ్రీనివాసన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఫైనాన్స్ యాక్ట్ 2022లోని పారాగ్రాఫ్ ఏ, పార్ట్ 1లోని మొదటి షెడ్యూల్‌ను పక్కన పెట్టాలని పిటిషనర్ కోరారు. ఒక కటుంబ స్థూల ఆదాయం రూ.7, 99,999 వరకు ఉంటే ఆర్థికంగా వెనుక బడిన వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాన్ని పొందేం దుకు అర్హులంటూ ప్రభుత్వం ఆదాయపరిమితిని నిర్ణయించింది. కనుక యేటా రూ.7,99,999 ఆదాయం కలిగిన వారి నంఉచి ఆదాయపన్ను వసూలు చేయడానికి అనుమతించకూడదు. ఎందు కంటే పన్నులను వసూలు చేసేందుకు అనుసరిస్తున్న విధానంలో హేతబద్ధత కానీ, సమానత్వం కానీ లేవు అని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒక వర్గం రిజర్వేషన్లకు అర్హులంటూ ఆదాయ పరిమితిని నిర్ణయించిన ప్రభుత్వం, అదే విధానాన్ని సమాజంలోని ఇతర వర్గాలకూ వర్తింపచేయడమే కాకుండా, పన్నులు వసూలు చేయరాదని కోరారు. ఈ కేసులో కోర్టు తీర్పునకు ఎంతో ప్రాధాన్యం ఉండనుంది.

# అమెరికా పర్యాటక వీసాకు 1000 రోజుల వెయిటింగ్ లిస్ట్!





**న్యూఢిల్లీ, నవంబరు 23:** విహార యాత్రకో లేదా బిజినెస్ టూర్ కోసమో అమెరికా వెళ్లాలనుకుంటున్నారా? అయితే మీరు మూడేళ్లు ఆగాల్సిందే! అవును మరి! అమెరికా పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు 1000 రోజుల వెయిటింగ్ లిస్ట్ ఉంది. అంటే నాన్‌త ఇమ్మిగ్రెంట్ విభాగంలో ఎవరైనా బి1, బి2 వీసాపై అమెరికా వెళ్లేందుకు దరఖాస్తు చేసుకుంటే వారికి 2025 జూన్ లేదా జులైలో వీసా అపాయింట్ మెంట్ లభిస్తుందన్నమాట. భారత్ నుంచి అమెరికాకు వెళ్లాలనుకునే నిపుణులు, విద్యార్థులు, పర్యాటకుల కోసం అమెరికా ఎంబసీ వివిధ రకాల వీసాలను జారీ చేస్తుంది. ఇందు కోసం దరఖాస్తు దారులకు వీసా అపాయింట్‌మెంట్ కోసం పట్టే సమయాన్ని అమెరికా విదేశాంగ శాఖకు చెందిన వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అయితే ఆయా ఎంబసీ, కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూలను నిర్వహించే సిబ్బంది తదితర అంశాలను బట్టి ఈ సమయాన్ని ప్రతి వారం అప్‌డేట్ చేస్తుంటారు. భారత్‌లో ఢిల్లీ ఎంబసీతోపాటు హైదరాబాద్, చెన్నై, ముంబయి, కోల్‌కతా కాన్సులేట్ల నుంచి వీసా జారీ సేవలు అందిస్తోంది. తాజాగా ఈ కేంద్రాల నుంచి వీసా కోసం నిరీక్షణ సమయాన్ని అమెరికా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించగా ముంబయి ఎంబసీ నుంచి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్వ్యూ అపాయింట్ మెంట్ కోసం 999 రోజుల నిరీక్షించాలని చూపిస్తోంది. అంటే దాదాపు 31 నెలలు వేచి చూడాలన్నమాట. ఇదే వీసా కోసం హైదరాబాద్ నుంచి దరఖాస్తు చేసుకుంటే 994 రోజులు, చెన్నై నుంచైతే 948 రోజులు, ఢిల్లీ నుంచి 961 రోజులు, కోల్‌కతా నుంచి 904 రోజుల అపాయింట్‌మెంట్ వెయిట్ టైం ఉంది. అయితే ఇతర వీసాలకు ఈ వెయిటింగ్ లిస్ట్ కాస్త తక్కువగానే ఉంది. హైదరాబాద్ ఎంబసీ నుంచి స్టూడెంట్స్ , ఎక్స్ఛేంజ్ వీసాల అపాయింట్‌మెంట్ వెయిట్ టైం 366 రోజులుగా ఉంది. వీసా ఇంటర్వ్యూల సమయం భారీగా ఉండటంపై గతంలోనూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ కరోనా వైరస్ విజృంభణ సమయంలో లాక్‌డౌన్‌తో పాటు సిబ్బంది కొరత కారణంగా వీసా జారీ ప్రక్రియ ఆలస్యమవుతోందని కేవలం కొత్తగా వీసా పొందేవారికే నిరీక్షణ సమయం ఎక్కువగా ఉంటోందని వెల్లడించింది. అయితే వీసా జారీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా ఇంటర్వ్యూల సమస్యలను అగ్రరాజ్య విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ దృష్టికి తీసుకెళ్లారు.

# అఫ్తాబ్ నన్ను నరికి చంపేస్తాడు
## 2020లోనే పోలీసులకు ఫిర్యాదు చేసిన శ్రద్ధా



**న్యూఢిల్లీ, నవంబరు23:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న శ్రద్ధావాకర్ హత్యకేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. నిందితుడు ఆమెను ముక్కలుగా కోసి ఢిల్లీలోని అటవీ ప్రాంతంలో విసిరినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. తనకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందని ఆమె ముందుగానే భయపడినట్లు తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం మహారాష్ట్రలోని వసాయ్‌లో ఆమె చేసిన ఫిర్యాదు బట్టి ఈ విషయం వెల్లడవుతోంది. ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రద్ధా, అఫ్తాబ్ సహజీవనం చేస్తోన్న సమయంలో రెండేళ్ల క్రితం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. అఫ్తాబ్ ఆమె మీద చేయిచేసుకున్నాడు. ఊపిరాడకుండా చేసి, చంపాలని చూశాడని ఆ ఫిర్యాదులో పేర్కొంది. నన్ను చంపి, ముక్కలు చేసి, విసిరేస్తానని బెదిరించాడు. నన్ను కొట్టి ఆరునెలలు అయింది. కానీ చంపేస్తానని బెదిరించడంతో ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోయాను అని దానిలో ఆమె పేర్కొంది. ఇదివరకు ఆమె మొహంపై గాయాలతో ఉన్న ఫొటో ఒకటి బయటకు వచ్చింది. అదే యేడాది తన స్నేహితుడికి ఆమె దానిని షేర్ చేసింది. తీవ్ర వెన్ను గాయాలు కావడంతో అప్పుడు ఆమె ఆసుపత్రిలో కూడా చేరిందని ఆ స్నేహితుడు వెల్లడించాడు. అయితే ఈ రెండు ఘటనలు ఒకటేనా లేదా తెలియాల్సి ఉంది. ఆ ఫిర్యాదులో ఆమె అఫ్తాబ్ కుటుంబం గురించి ప్రస్తావించింది. ఈ ప్రవర్తన గురించి అతడి తల్లిదండ్రులకు తెలుసు. వారికి మేం కలిసి ఉంటున్నామని కూడా తెలుసు. వారు అప్పుడప్పుడు మా దగ్గరకు వచ్చేవారు. మా పెళ్లికి ఆశీస్సులు కూడా ఉన్నాయి అని చెప్పిన ఆమె అతడితో కలిసి ఉండటానికి ఇష్టం లేదని ఫిర్యాదులో పేర్కొంది. అయినప్పటికీ శ్రద్ధా అతనితోనే ఎందుకు కలిసుందనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2020లో మహారాష్ట్రలో ఆమె ఇచ్చిన ఫిర్యాదు గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకుంటున్నారు.

# భైంస్లా హెచ్చరికతో సచిన్ పైలట్‌కు ఇరకాటం
## జోడోయాత్రను అడ్డుకుంటామన్న హెచ్చరికలతో హైకమాండ్ గుస్సా




**న్యూఢిల్లీ, నవంబరు 23:** రాజస్థాన్‌లో కాంగ్రెస్‌నేత సచిన్‌పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో రాహుల్ భారత్‌జోడో యాత్రను అడ్డుకుంటామని కాంగ్రెస్‌నేత హెచ్చరించడంతో ఇపుడు సచిన్‌పైలట్‌కు ఇరకాటపరిస్థితి ఏర్పడింది. గుర్జార్ నేత విజయ్‌సింగ్ భైంస్లా తన విడియోసందేశంలో ఈ హెచ్చరికచేసారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లుపూర్తిచేసుకుందని, ఏడాదికాలం మాత్రమే ఉందని, ఇపుడు సచిన్‌పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, ఇదే జరిగితే మిమ్మల్ని రాజస్థాన్‌లో స్వాగతిస్తామని, లేనిపక్షంలో మేం వ్యతిరేకిస్తామని పేర్కొన్నాడు. ఈ వివాదం ఇపుడు సచిన్‌పైలట్‌కు వ్యతిరేకంగా మారింది. దీనిపై సచిన్ స్పందిస్తూ బిజెపి యాత్రను బ్లాక్‌చేయాలనిచూస్తోందని, ప్రజలకు అంతా తెలుసునని పేర్కొన్నారు. భైంస్లా అంతకుముందునుంచి సచిన్‌పైలట్‌కోసం తరచూ ఘర్షణలకు దిగిన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ మహారాష్ట్రలోనిర్వహించిన జోడో యాత్రలో పాల్గొన్న రోజునే ఈ డిమాండ్‌లేవనెత్తారు. 2019లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ కులనేతలతో ఒక ఒప్పందానికి కూడా వచ్చిందని, కోటా హామీ ఇచ్చిందని, ప్రస్తుతం గుర్జార్ కులం మొత్తం ముఖ్యమంత్రి పదవిలేకపోవడంతో ఎంతో నష్టపోతోందని అన్నారు. హైకమాండ్ తమకు వెన్నుచూపుతోందని అందుకే ఇపుడు జరిగితీరాలనికోరుతున్నామని, వెంటనే కోలుకుని గుర్జార్లకు న్యాయంచేయాలని భైన్‌స్లా ఒక టివి ఇంటర్వ్యూలోకూడా వెల్లడించారు. మేం ఇంకెంతకాలం వేచిచూడాలని, అందువల్లనే ఇపుడు వాదనకు దిగి తమ లక్ష్యం సాధించుకోవాలనిచూస్తున్నామని ప్రజల ఆకాంక్షలు, కోరికలకు అనుగుణంగా వెళ్లాలనుకుంటున్నామని గుర్జర్‌నేత చెప్పాడు. భైంస్లా హెచ్చరికలు రాజస్థాన్‌లో అశోక్‌గెహ్లోత్, సచిన్‌పైలట్ వర్గాలమధ్య ఉన్న విభేదాలు ఇప్పటికీ సమసిపోలేదని స్పష్టంచేస్తున్నాయి. కేవలం రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టడమే కాకుండా పార్టీ ప్రతిష్టను కూడా దెబ్బతీసేవిధంగా ఉందని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. రాజస్థాన్ వచ్చే ఏడాది ఎన్నికలకు వస్తోంది. ఇటీవలే సచిన్‌పైలట్ ముఖ్యమంత్రికి బహిరంగ సవాల్ విసురుతూ కాంగ్రెస్‌పార్టీ అశోక్ గోహ్లోత్ విధేయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, సెప్టెంబరులో పార్టీ నిబంధనలు ఉల్లంఘించారని చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు.రాజస్థాన్‌లో రాహుల్ జోడో యాత్ర కొనసాగు తున్నపుడైనా రెండువర్గాలు ఐక్యంగా కొనసాగుతాయని స్పష్టంగా చెప్పమన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 360, మృతులు 5
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,70,075

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 360 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,075కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,33,433 మంది కోలుకోగా 6046 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35, 309కి చేరగా,79,86,230 మంది వరకు కోలుకున్నారు.1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,459కి చేరింది.

# సుప్రీంలో మరో నాలుగు కొత్త బెంచ్‌లు: సిజెఐ



**న్యూఢిల్లీ, నవంబరు 23:** సుప్రీంకోర్టులో కొన్ని రకాల కేసులను మాత్రమే చూడడానికి సరికొత్త బెంచ్‌లను వచ్చే వారం నుంచి ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. నాలుగు రకాల అంశాలకు సంబంధించి విచారణలు నిర్వహించేందుకు వచ్చే వారం నుంచి ఈ సరికొత్త బెంచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. "సుప్రీంకోర్టులో నాలుగు ప్రత్యేక బెంచ్‌లు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నులు, భూ సేకరణ, వాహన ప్రమాదాల క్లెయిమ్‌లు వంటి అంశాలను విచారించనున్నాయి" అని తెలిపారు. ఓ కేసుకు సంబంధించి అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనకు సిజెఐ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే వారం ఏర్పడే స్పెషల్ బెంచ్ ఎదుటకు ఆ కేసును తీసుకెళ్లాలని సూచించారు. తనకు తెలిసినంత వరకు జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ భూసేకరణకు సంబంధించిన కేసులను విచారిస్తుందని వెల్లడించారు. ఇక ప్రత్యక్ష-పరోక్ష పన్నులకు సంబంధించిన కేసులను బుధ, శుక్రవారాల్లో స్పెషల్ బెంచ్ విచారించనుంది. ఈ కొత్త బెంచ్‌ల ఏర్పాటుతో పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని న్యాయశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రాజస్థాన్ కాంగ్రెస్ నేత కుమార్తె కిడ్నాప్

**జైపూర్, నవంబరు 23:** కూరగాయలు కొనుగోలుకు బయటకువెళ్లిన కాంగ్రెస్‌పార్టీనేత కుమార్తె కిడ్నాప్‌కు గురయింది. తనకూతురు కనిపించకపోవడంతో రాజస్థాన్‌లోని ఆ కాంగ్రెస్‌నేత వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసాడు. జైపూర్‌లోని కాంగ్రెస్‌నేత కేశావత్‌కుమార్తె అభిలాష(22) కనిపించకుండాపోయింది. ఆ యువతి కూరగాయల కొనుగోలుకు సోమవారం ఇంటినుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం 5.30 గంటలకు తన స్కూటీపై బయలుదేరి ఎన్ఆర్ఐ సర్కిల్ వద్దకువెళ్లింది. అయితే 6.05 గంటలసమయంలో తండ్రికి ఫోన్‌చేసి తనను కొంతమంది వెంబడిస్తున్నారని వెంటనే రావాలనికోరింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆమెఫోన్ కట్ అయిపోయింది. తన కూతురు కనిపించడంలేదని కిడ్నాప్‌కు గురయినట్లు అనుమానంగా ఉందని ప్రతాప్‌నగర్‌పోలీస్ స్టేషన్‌కువెళ్లి కుమార్తెకిడ్నాప్‌పై ఫిర్యాదులుచేసారు. మంగళవారం జైపూర్ పోలీస్ కమిషనరేట్‌కు కూడా కాంగ్రెస్ నేత గోపాల్‌కేసావత్ వెళ్లారు. తనకుమార్తెకిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదుచేసానని, త్వరగా ఆమెను వెదికి పట్టుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపాల్‌కేసావత్ ఆతని కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు. అభిలాష ఆచూకీకోసం పోలీస్‌బృందాలు ఏర్పాటుచేసారు. ఎయిర్‌పోర్టురోడ్డులో ఆమె ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజిని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

# రూ.11 లక్షల అక్రమ మద్యం స్వాధీనం

## ఇద్దరు నిందితులు అరెస్టు

**చిత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త:** చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ పరిధిలో గుడిపాల పోలీసులు బుధవారం తెల్లవారుజాము మండలంలోని చిత్తూరు- వేలూరు రోడ్డు గొల్లమడుగు క్రాస్‌లో వాహనాలు తనిఖీ చేస్తూ 11 లక్షల రూపాయల కర్నాటక అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అలాగే వీరి నుండి ఒక బొలోరో వాహనం, ఒక ద్విచక్రవాహనంను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. చిత్తూరు నగర డిఎస్పీ కె.శ్రీనివాసమూర్తి పోలీస్ గెస్ట్‌హౌస్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో గుడిపాల ఎస్ఐ రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బంది గొల్లమడుగు క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేసే సమయంలో అటువైపు అనుమానస్పదంగా వచ్చిన బొలోరో వాహనంను నిలుపుదల చేసి తనిఖీ చేస్తే అందులో భారీ మొత్తంలో కర్నాటక అక్రమ మద్యం పట్టుబడిందన్నారు. ఈ బొలోరో వాహనానికి ద్విచక్రవాహనంలో ఒకరు ఎస్కార్ట్ నిర్వహిస్తుండగా అతనితో పాటు బొలోరో వాహనం నడిపే డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లు వివరించారు. చిత్తూరు లాలుగార్డెన్‌కు చెందిన ఎస్.అన్వర్‌భాషా అతని స్నేహితులతో కలసి గత కొద్దిరోజులుగా కర్నాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం టెట్రా ప్యాకెట్లు, క్వాటర్ బాటిళ్ళు తీసుకువచ్చి ఇక్కడ ఎక్కువ ధరలకు అమ్మి లాభాలు ఆర్జించేవారన్నారు. ఈ క్రమంలో అన్వర్‌భాషా కర్నాటక రాష్ట్రంలో పరిచయం వున్న ఒక వ్యక్తి ద్వారా 4,464 టెట్రా మద్యం ప్యాకెట్లు, బాటిళ్ళు కొనుగోలు చేసి హోసూరు మీదుగా ఆంధ్రాకు బుధవారం తెల్లవారుజాము తీసుకువస్తున్నారన్నారు. వీరికి తవణంపల్లి మండలం అరగొండకు చెందిన అనంతరాజ్ అనే ఒక వ్యక్తి ద్విచక్రవాహనంలో ఫైలెట్‌గా వుంటూ దారి చూపిస్తూ వస్తున్నాడన్నారు. గుడిపాల ఎస్ఐ రాజశేఖర్‌కు అనుమానం రావడంతో ఫైలెట్ అనంతరాజ్‌తో పాటు బొలోరో వాహనంను నిలిపి తనిఖీ చేయగా అందులో భారీ ఎత్తున కర్నాటక మద్యం పట్టుబడిందన్నారు. నిందితులు అక్రమంగా తరిస్తున్న కర్నాటక మద్యం విలువ 5 లక్షల రూపాయలు వుండగా నిందితులు ఉపయోగించిన వాహనాల విలువ 6 లక్షల రూపాయలు వుంటుందని డిఎస్పీ శ్రీనివాసమూర్తి వివరించారు. ఈ సమావేశంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భోళాశంకరునికి అష్టోత్తర కలశాభిషేకం లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త:** పది రోజుల పాటు భక్తి శ్రద్దలతో నిర్వహించినో లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలు' బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురకుల్ సారధ్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పొరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్స వర్లకు ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. . భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి లక్ష బిల్వాలతో అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు ఆలయార్చకులు తెలిపారు.అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహిం చిన్నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించారు.శాస్త్రోక్తంగా శతశంఖాభిషేకం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల్లో భాగంగా బుధదవారం ముగింపు సందర్బంగా స్వామి గర్భగుడి ఎదురుగా స్వామి అమ్మవార్ల క లశాలను ఏర్పాటు చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకంకు 108 కలశాలను ఏర్పాటు చేశారు. పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి గావించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ప్రధాన కలశాలను ప్రదక్షిణ జరిపారు. ఆ జలాలతో అభిషేకించారు.స్వామి అమ్మవార్ల గర్భగుడుల వద్ద కుంభం (తిరుప్పావడ) నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ధూప దీప నైవేద్యం హారతులు, మంత్రపుష్పం నిర్వహించారు. పది రోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వా ర్చన, కుంకుమార్చనల లో వాడిన పత్రి కుంకుమలను భక్తి శ్రద్దలతో సన్నిధి వీది గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళి పవిత్ర జీవనది స్వర్ణముఃః నదిలో నిమజ్జనం జరిపారు. సాయంత్రం ప్రదోష కాలంలో ప్రకారం లోపల ఉత్స వం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఈఓ విశాగర్‌బాబు దంపతులు పాల్గొని సంకల్పం చేశారు. ఏర్పాట్లను ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు శ్రీనివాసురాజు, హరియాదవ్, అనువంశిక ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్,అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అచ్చితా గురుకకుల్,వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.

# దాతల ఆరోపణలపై సమగ్ర విచారణ

## విరాళాలు, కానుకల స్వీకరణపై సమూల మార్పులు

### - ఆలయ చైర్మన్, ఇఒలు

**కాణిపాకం, నవంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమై శ్రీమరదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయ ఉప ప్రధాన ఆర్చకులు ఎన్.సోమశేఖర్ గురుకల్‌పై దాతలు చేసిన ఆరోపణలపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. బుధవారం దేవస్తానం ఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులలో వారు మాట్లాడుతూ సదుంకు చెందిన విజయలక్ష్మీ అనే భక్తురాలు మణికంఠేశ్వరాలయం ఉప ప్రధాన ఆర్చకులు సోమశేఖర్ గురుకుల్‌పై మీడియా ద్వారా పలు ఆరోపణలు చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో దేవస్థానం అర్చకులపై దాతలు, భక్తులు ఇచ్చిన కానుకలు, విరాళాలపై అనేక ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల ఆరోపణలు ఎదుర్కొంటున్న ధర్మేశ్వర్ గురుకుల్‌ను సస్పెండ్ చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్‌పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దోషులు ఎవరైనా చట్టపరంగా శిక్షార్హులేనని, ఎవరికి ఎటువంటి మినహాయింపులు వుండవని తెలిసారు. స్వామివారి భక్తులు ఎటువంటి లావాదేవీలను అర్చకులతో గాని, మధ్యవర్తులతో గాని నిర్వహించరాదని తెలిపారు. భక్తులు, వెండి, బంగారు. వజ్రములు వంటి విరాళములు హుండీ ద్వారా గాని, నేరుగా కాని దేవస్థానంకు డొనేషన్ కౌంటర్ ద్వారా కాని సమర్పించాలని కోరారు. అలాగే తాము సమర్పించిన విరాళములు, కానుకలకు సంభందించి ఎప్పటికప్పుడు రశీదు పొందాలని తెలిపారు. సకాలలో రశీదు ఇవ్వనిచో రాతపూర్వకంగా తగిన ఆధారాలతో ఈఓకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దేవస్థానంకు తెలియకుండా అర్చకులకు, ఇతర మధ్యవర్తులకు ఇచ్చిన విరాళాలు, కానుకలకు సంభందించి దేవస్థానం ఎటువంటి బాధ్యత వహించదని ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. భక్తుల నుండి విరాళాలను, కానుకలను అర్చకులు స్వీకరించరాదని ఇదివరకే సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ఇకపై విరాళాలు, కానుకలను నేరుగా కాకుండా డొనేషన్ కౌంటర్ ద్వారా సమర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. భక్తులు, దాతలు ఇచ్చిన విరాళలు, కానుకలు విషయంలో ఎటవంటి అవకతవకలు జరుగలేదని స్పష్టం చేశారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలు కాపాడే బాధ్యత దేవస్తానంపై వుందని, భక్తుల కానుకలు, విరాళలు సీసీ కెమెరాలు, బద్రతా బలగాల నడుమ స్ట్రాంగ్ రూంలో భద్రంగా వున్నట్లు ఛైర్మన్, ఈఓలు తెలిపారు. దేవస్థానంకు భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకలు, బ్యాంకుల్లో వున్న డిపాజిట్లు వంటి వాటిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని వారు పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటతామని ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ఇదిలా వుండగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో కోట్లాది రూపాయల వ్యయ అంచనాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, భక్తులు అపోహలు మాని దేవస్థానంకు విరాళాలు అందించాలని మోహన్‌రెడ్డి, వెంకటేశులు కోరారు. ఈవిలేకరుల సమావేశంలో ఏఈఓ ఎస్వీ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాసంస్థలకు రూ.40.05కోట్లతో గంగనీరు

**తొట్టంబేడు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యున్నత విద్యాసంస్థలు ఐఐటి, ఐసర్‌లకు రూ.40.05కోట్లతో మంచినీటిని అందించుటకు చర్యలుతీసుకున్నారు. తెలుగుగంగ నుంచి సుమారు 21కిలోమీటర్ల పైపులైన్ల ద్వారా మంచినీటిని అందించనున్నారు. 2015లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. వీటి ప్రారంభోత్సవాన్ని అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు స్మృతిఇరానీ, వెంకయ్యనాయుడులు ప్రారంభించారు. అయితే నాలుగేళ్ళపాటు ఈవిద్యాసంస్థలకు భవనాలు లేక ఐఐటి తాత్కాలికంగా తిరుపతిలోని ఓప్రైవేటు విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించారు. మూడేళ్ళుగా ఐఐటి పూర్తిస్థాయిలో సొంతభవనాల్లో నిర్వహిస్తుండగా ఐసర్ భవనాలు నత్తనడకన సాగుతున్నాయి. రూ.40.05కోట్లతో మంచినీటి సరఫరాకు.. ఏర్పేడు వద్ద కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐసర్, ఐఐటి విద్యాసంస్థలకు మంచినీటి సరఫరాను రూ.40.05కోట్లతో చేపట్టారు. తెలుగుగంగ నుంచి 0.012టిఎంసిల నీటిని తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. ఐఐటి ద్వారా పనులు నిర్వహించిన కాంటాక్టర్లకు చెల్లింపులు చేయడానికి నిర్ణయించారు. తెలుగుగంగ కాలువ కాసరం సమీపం నుంచి తీసుకుని రావడానికి ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ పనులు చేపట్టింది. డిసెంబర్ నాటికి పనులు పూర్తిచేసి రెండు విద్యాసంస్థలుకు నీళ్ళు ఇవ్వాలన్న లక్ష్యంతో పనులు యుద్ద ప్రాతిపదికపై జరుగుతున్నాయి. అయితే ఈప్రాంతాల్లో ఈశాన్యరుతుపవనాల ద్వారా అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు వర్షాలు కురుస్తాయి. దాంతో పనులకు ఆటంకం కలుగుతుందని అధికారులు ఆందోళన చెందుతునా ఈలోపే పనులు వేగవంతం చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పేర్కొం టున్నారు. పైపులైన్ గమనం.. ఏర్పేడు మండల కేంద్రంకు సమీపంలోని ఐసర్, ఐఐటివిద్యాసంస్థలకు మంచినీటి దాహార్తిని తీర్చుటకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఈనేపథ్యంలో రూ.40.05 కోట్లతో ఏర్పాటు చేయనున్న పైపులైన్ తెలుగుగంగ-కెసికెనాల్ 66వ కిలోమీటరు నుంచి ప్రారంభమై పిల్లమేడు, చియ్యవరం, యల్లకారు రైల్వేస్టేషన్, పల్లంపేట, రాజజులపాళెం సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుకు నీటిని చేరుస్తారు. అక్కడ నుంచి సమీపంలోని విద్యాసంస్థలకు నీటిని అందించే విధంగా ప్రణాళికను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. అయితే యల్లకారు రైల్వేస్టేషన్ వద్ద రైల్వేలైన్ దాటించడానికి అండర్‌బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పూర్తియినట్లు సంబందిత ఆర్‌డబ్ల్యుఎస్ డిఈఈ శంకర్‌రెడ్డి వివరించారు. తెలుగుగంగ నుంచి సేకరించిన నీటిలో 0.007టిఎంసిలు ఐఐటికి, 0.005 టిఎంసిలు ఐసర్‌కు అందించనున్నారు. పైపులైన్ పనులు పూర్తికావస్తున్నందువల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండరాదని ఇప్పటికే ట్రైల్‌రన్‌కు పూర్తిచేశారు. పైపులైన్ నిర్మాణం పూర్తిచేశాక రాజులకండ్రిగ సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నుంచి సుమారు 3కిలోమీటర్లు ఉన్న ఐసర్‌కు పైపులైన్ వేసి



రాజులకండ్రిగ వద్ద సమ్మర్‌స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

నీటిని అందిస్తామని, అదేవిధంగా ఐఐటికి కూడా నీటిని అందించేందుకు పైపులైన్ ఏర్పాటు చేస్తామన్నారు. నీటిని విడుదల చేశాక నీటిని పూర్తిగా కేంద్ర సంస్థలే ప్యూరిఫయర్ చేసుకుని వాడుకుంటారు. ఈపనులను ఐసర్ ఎస్ఈ, ఐఐటి ఈఈలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేకంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు. యుద్ద ప్రాతిపదికపై ఐసర్ భవననిర్మాణం: కేంద్రప్రభుత్వం చేపట్టిన భవననిర్మాణానికి సుమారు ఏడు సంవత్సరాలపాటు నిర్లక్ష్యంనీడలో సాగినప్పటికి ప్రస్తుతం ఐసర్‌లో భవనాల నిర్మాణం శరవేగంగా యుద్ద ప్రాతిపదికపై సాగుతున్నాయి. అయితే ఇక్కడి విద్యార్థులకు తాత్కాలికంగా ఐఐటి నీడ ఆతిథ్యం ఇచ్చింది. వచ్చే ఏడాదికి ఐసర్ పూర్తిస్థాయిలో నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈమేరకు కేంద్రం కూడా నిధులు విడుదల చేయడానికి సుముఖత వ్యక్తంచేసినట్లు సమాచారం. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లి నుంచి ప్రారంభమవు తున్న తెలుగుగంగ కాలువ నీరు మండలంలో ఉన్న గ్రీన్‌ప్యానల్, కజారియా పరిశ్రమలతో పాటు చెన్నైవాసుల దాహార్తిని తీర్చుతున్న గంగ కాలువ పుత్తూరు ప్రజలకు కూడా తాగునీటిని అందించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా కేంద్ర విద్యాసంస్థలైన ఐఐటి, ఐసర్‌ల దాహార్తిని తీర్చేందుకు గంగ కాలువ నీరు ఉపయోగపడడం సంతోషం.



# తిరుమల ఆలయ తరహాలోనే తుల్జాపూర్ భవానీ ఆలయ భక్తులకు సౌకర్యాలు

## క్యూలైన్ల నిర్వహణ, అన్నప్రసాదంపై అధ్యయనం

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండకు నిత్యం లక్షమంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించు కుంటున్న విధంగానే మహారాష్ట్ర ఉస్మానాబాద్ జిల్లా తుల్జాపూర్ భవానీ ఆలయాన్ని ఏడాదిలో 80లక్షలమంది భక్తులు దర్శించుకుంటున్నారు. తిరుమల ఆలయంలో భక్తులకు వసతి, స్వామివారి దర్శనం, ఉచిత అన్నప్రసాదం అందిస్తున్న విధానంపై అధ్యయనం చేయడానికి తుల్జాపూర్ భవానీ ఆలయం అధికారులు, జిల్లా యంత్రాంగం బుధవారం తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో టిటిడి అధికారులు,పోలీసుఅధికారులు, విజిలెన్స్ తో కలసి ఆలయం, క్యూలైన్ల నిర్వహణ, గదుల కేటాయింపు, అన్నప్రసాదం పరిశీలించారు. తిరు మల తిరుపతి దేవస్థానం పరిపాలన విధానం, భక్తుల క్యూలైన్ల నిర్వహణ, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదాలు, ఆలయంలో భద్రత, కమాండ్ కంట్రోల్ పనితీరు, పరిశుభ్రత తదితర వాటిపై తుల్జాభవానీ ఆలయ అధికారులకు అర్థమయ్యేలా వివరించారు. దాతల విభాగం ద్వారా విరాళాల సేకరణ,దాతలకు ప్రయోజనాలు తదితర వాటిని వివరించారు. ఉస్మానాబాద్ జిల్లా కలెక్టర్ సచిన్, ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ సచిన్ అంబాసే, తుల్జాపూర్ ఎమ్మెల్యే రాణాజగ్జీత్‌సిన్హాపాటిల్, ఎస్పీ అతుల్‌కులకర్ణి, సిఇఓ రాహుల్‌గుప్తా, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, లైజాన్ అధికారి ఆనందరాజు, అన్నదానం ప్రత్యేక అధికారి శాస్త్రి, విజిఓలు బాలిరెడ్డి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు అందుకున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ దంపతులు

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** స్వధర్మ వాహిని ప్రచారయాత్రలో భాగంగా బుధవారం విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధజకారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి కళ్యాణదుర్గం పట్టణంలోని రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ స్వగృహంకు విచ్చేసిన సందర్భంగా స్వామివారి ఆశీస్సు లు అందుకుని రాష్ట్ర ప్రజలందరూ ఎల్లప్పుడూ



ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ కోరుకున్నట్లు తెలిసింది.

# అరణ్యంలో ఆకులాట.. లక్షల్లో బెట్టింగ్! - పట్టించుకోని పోలీసులు

**గంగవరం, నవంబరు 23, ప్రభాతవార్త :** గుట్టు చప్పుడు కాకుండా అరణ్యంలో ఆకులాట జోరుగా హుషారుగా జరుగుతుంది.పోలీసుల దాడులు లేకపోవడంతో ఈ వ్యవహారం జూదరల పాలిట మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్దిల్లుతుంది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని మేలుమాయి పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో మేలుమాయి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆద్వర్యంలో నిర్వహించే ఈ జూదంకు బయటి ప్రాంతాల నుండి కూడా భారీమెత్తున్న జూదరులు వస్తున్నారు.అటవీ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్ లైట్లు ద్వారా ఈ జూదం ఆడుతూ జూదరులు రెచ్చిపోతున్నారు.ఈ జూదం మాయలో పడి ఎంతో మంది బిచ్చగాళ్ళుగా మారుతున్నారు.ఈ జూదంలో రోజంతా శ్రమించే దినసరి కూలీలు,చిన్న చితక వ్యాపారులు రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్ము అంతా మూడు ముక్కలాటలో సర్వం పోగొట్టుకుంటూ రోడ్డున పడుతున్నారు.

# నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి: ఐజి త్రివిక్రమ్ వర్మ

## వార్షిక తనిఖీలో భాగంగా సింగరాయకొండ పోలీసు స్టేషన్ పరిశీలన

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు** నేర నియంత్రణపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని నేరాలను కట్టడి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని గుంటూరు రేంజ్ ఐజీ త్రివిక్రమ్ వర్మ తెలిపారు. బుధవారం సింగరాయకొండ పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీలోభాగంగా తనిఖీ నిర్వహించి కేసుల వివరాలు పోలీసు స్టేషన్ తీరుపై అడిగి తెలుసుకున్నారు. తొలుత ఐజీ త్రివిక్రమ్ వర్మకు ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ పోలీసు గౌరవ వందనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా ఐదు జిల్లాలను పరిశీలిస్తున్నామని ఆ విధంగానే సాధారణ తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా అన్ని జిల్లాల్లో నేర నియంత్రణకు పాత కేసుల్లో ఉన్న రౌడీషీటర్లను నేరాలకు అలవాటు పడ్డ నేరగాళ్ళపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, కట్టడి చేసే విధంగా ప్రతి జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలని ప్రకాశం జిల్లాలో ఎస్పీ మలికాగర్గ్ నేతృత్వంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రణ చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని అదే తరహాలో అన్ని జిల్లాల్లో ఏర్పాటు జరుగుతుందని అన్నారు. అర్ధరాత్రి 2గంటల నుంచి 5గంటల వరకు జాతీయ రహదారులపై పోలీసు నిఘా పెంచాలని గతంలో మాదిరిగా పోలీసులు తనిఖీలు చేసే సాధారణ తనిఖీ కాకుండా వాహనానికి జీపీఎస్ ద్వారా ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారని పోలీసులపై కూడా నిఘా పెంచామని తెలిపారు. ప్రధానంగా నిద్రమత్తులో ఉండే డ్రైవర్లు ఆ సమయంలోనే ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా పోలీసులు సైతం తమ వంతు పాత్రను ఖచ్చితంగా నిర్వర్తించాలని ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో ఫోక్సో కేసులపైన, మైనర్ మహిళలపై చేసే ఈవ్‌టీజింగ్‌లపై ప్రత్యేక నిఘా పెంచాలని కుటుంబ కలహాలతో హత్యలు జరుగుతున్నాయని, ముందుగానే పసికట్టి సమాచారం అందించాలని తెలిపారు. ఇదే సభలో 17వ తేదీన జరిగిన మహిళను హత్య చేసి నగదు అపహరణ కేసును చేధించి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించి రికార్డులు అందించారు. కేసు వివరాలు తెలుపుతూ స్థానిక హనుమాన్ నగర్‌లో ఒంటరి మహిళ నివసిస్తున్న నారాయణమ్మను నివాసం పక్కనే అద్దెకు ఉంటున్న వారే కుట్ర పన్ని పథకం ప్రకారం రెక్కి నిర్వహించి ఎవరు లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి చంపివేసి ఒంటిపై ఉన్న ఆభరణాలను దోచుకున్నారని ఈ కేసును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, జిల్లా ఎస్పీ మలికాగర్గ్ నేతృత్వంలో ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు, డీఎస్పీ నాగరాజు సమర్ధవంతంగా నేరం జరిగిన తీరును పరిశీలించి ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. నేరాలకు పాల్పడ్డ గొల్లపూడి అశోక్ తల్లి వరలక్ష్మీ, మహమ్మద్ జాఫర్, పరుసు సందీప్, అడక భూలక్ష్మీ, చీటితోటి రాజశేఖర్‌లను చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారంను స్వాధీనపరుచుకొని పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మలికాగర్గ్, సీఐ రంగనాథ్, ఎస్సై ఫిరోజ్ ఫాతిమా, ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొ న్నారు. శభాష్ పోలీస్: సింగరాయకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగనాథ్‌ను ఐజీ త్రివిక్రమ వర్మ ప్రత్యేకంగా అభినందించారు. గతంలో నేరాలపై అదుపు లేదని వచ్చిన కొద్ది రోజుల్లో పురోగతి నేర నియంత్రణపై చర్యలు చేయడంపై అబినందనలు తెలిపారు. ట్రాఫిక్ సమస్య నేరాలపై మహిళలపై దౌర్జన్యాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

# అభివృద్ధికి,సంక్షేమానికి రాజకీయం అడ్డంకి కాకూడదు

## - శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు

## - నందిగామలో దేశంలో ఎత్తయిన గాంధీ విగ్రహం

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధికి,సంక్షేమానికి రాజకీయం అడ్డంకి కాకూడదని శాసనసభ్యులు,ప్రఖ్యాత శ్వాసకోశ వైద్యనిపుణులు స్పష్టం చేసారు.గ్రామం నుంచి పట్టణం,నగరాలు అత్యంత ఆధునీకంగా తీర్చిదిద్దబడాలనే ఆకాంక్షతో సీఎం జగన్ ఆకాంక్షిస్తున్నారు.రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో అందరు పాలు పంచుకోవాలని కోరారు.తెలుగురాష్ట్రాల్లో చారిత్రకంగాను.జాతీయోద్యమంలోను కీలక భూమిక పోషించడమే కాకుండా.సాహిత్య అకాడమీ,జ్ఞానపీఠ్ అవార్డులు వచ్చిన కవులు,రచయితలు.అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సాంస్కృతిక రంగంలో గుర్తింపు పొందిన వ్యక్తులకు పుట్టినిల్లుగా నందిగామ సీమ ఉందన్నారు.దేశంలోనే అతి పెద్దదయిన మహాత్మాగాంధీ విగ్రహాని న్న నందిగామలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు న్యాయసంబంధమైన సమస్యలున్నా,ప్రజల సహకారంతో అధిగమిస్తామన్నారు.స్థానిక గాంధీసెంటర్‌లో వివిధ రాజకీయపక్షాలు, మేధావులు,విద్యావేత్తలు,వాణిజ్య ప్రముఖులు,సామాజిక సేవకులతో రౌండ్ టెబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంఎల్ఏ కీలక ప్రసంగం చేస్తూ ప్రజల ఆశ్శీస్సులతో వారి సహకారంతో తమ మూడున్నర ఏళ్ళ పాలనలో పరిపాలన చేసామన్నారు.రాజకీయాలకతీతంగా పట్టణానికి చెందిన తాము విద్యావైద్యం.ఆరోగ్యం,ఓపెన్ జిమ్, కోవిడ్ ఆస్పత్రి రూ.15కోట్లుతో మురుగునీటి వ్యవస్థ నిర్వాహణ,రెండు గారె బ్రజ్ స్టేషన్లు,నాడు,నేడు కింద 9 పాఠశాల అభివృద్ధి, మంచినీటి వ్యవస్థలను అభివృద్ధి చేసామన్నారు.అనేక రంగాల్లో నియోజకవర్గాన్ని అబివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులకు అడ్డుపడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలకు పట్టణానికి జరుగుతున్న మేలును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.నందిగామలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుతో పాటుగా అందరు ప్రముఖులు,రాజకీయవేత్త,స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఒక వరుస క్రమంలో విద్యుత్తు,లెజరు,వాటర్ పాలింగ్ సదుపాయంతో నగరాల తరహాలో ఏర్పాటు చేస్తామన్నారు.ఇందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్న దశలో కొందరు న్యాయసంబంధ సమస్యలు తెచ్చారన్నారు.వాటిని త్వరలో పరిష్కారం చేసుకుంటామన్నారు.ఉన్నత విద్యను అభ్యసించి మంచి ప్రాక్టీస్ ఉన్న దశలో రాజకీయాల్లోకి వచ్చింది ఊరు అభివృద్ధి కోసమేనన్నారు.ప్రజలు తమకు సహకరించాలన్నారు.శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రాంతమన్నారు.చిన్నప్పుడు ఊరి అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నామన్నారు.వాటిని సాకారం చేసే దిశలో వేస్తున్న అడుగులకు అందరు అండగా నిలవాలన్నారు. పేద ప్రజలు విధుల్లో చిరువ్యాపారాలు చేసుకుంటే వారి అభివృద్ధికి పూల,పండ్ల,ఇతర వస్తువుల అమ్మకాని ప్రత్యేక బజారు ఏర్పాటు చేసామన్నారు.వారి అభివృద్ధికి అడ్డంకి వారిని పక్కత్రోవపట్టించి ఇంకా వీధులకే వారిని పరిమితం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. నవ నందిగామ నిర్మాణానికి సహకరించాలన్నారు. నవ నందిగామ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపకుడు షేక్ కరీముల్లా(దుబాయ్), సామాజిక వేత్త కన్నెగంటి సజ్జనరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సదస్సు లో విద్యాసంస్థల అధినేతలు కాపా రవీంద్రనాథ్,ఆళ్ళరాంబాబు,అమరనేని రమేష్‌బాబు,జీడీఎంఎం గురివిందపల్లి వర ప్రసాదరావు. ప్రతిభా ఖాసీం, దీక్ష హనిప్, సమాచార హక్కు చట్టం కురగంటి హనుమంతరావు, సిపిఐ నాయకులు మన్నె నారాయణరావు,కాంగ్రెస్ నాయకులు కామా శ్రీనివాసరావు,గోపు నరేంద్ర,విశ్రాంత మండల విద్యా శాఖాధికారి కె.జెడ్ఎస్ కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు,నకిరికంటి విశ్వేశ్వ రరావుపారేపల్లి సాయిబాబు,గాంధేయవాది బిఎస్‌జికె సాయి, ఆర్డీవో రవీంద్రబాబు,ఎంఆర్వో నరసింహారావు,కమీషనర్ డాక్టర్ జయరాం పుర ప్రముఖులు పెసరమిల్లి శేఖరరావు,రామిరెడ్డి శ్రీధర్,చిరుమామిళ్ళ చైతన్య కుమార్, గుడివాడ సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం

**రేణిగుంట, నవంబరు 23 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డా.జి.వెంకటనాయుడు ముఖ్య అతిథిగా హాజరాయ్యరు. సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయ విధానం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ రైతులు విపరీతంగా రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోని సూక్ష్మ జీవులు నశించి సారవంతమైన భూమి నిర్జీవంగా మారుతున్నదని తద్వారా భవిష్య తరాలకు ఎదురయ్యే సమస్యల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా పండించి పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో అధిక ధర ఉంటుందని ఇందు కోసం అవసరమైన ఆర్గానిక్ సర్టిఫికేషన్ విధానం గురించి రైతులకు తెలిపారు. ముఖ్య అతిథి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు వెంకటనాయుడు మాట్లాడుతూ హరిత విప్లవ ఆవిర్భావం, పరిణామాల గురించి వివరిస్తూ తక్కువ రసాయన ఎరువులు, పురుగు మందులు వాడి అధిక దిగుబడినిచ్చే రకాల సాగు చేపట్టాలని, ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశివాలీ పాడి జాతుల ప్రాముఖ్యత, రసాయన ఎరువుల వాడకం ద్వారా పండిన ఆహార పదార్థాలు తినటం ద్వారా జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీచేశారు. కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు వెంకటనాయుడు, గ్రామీణ వికాస సమితి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి ఎల్.సూర్య నారాయణరెడ్డి, ప్రకృతి వ్యవసాయ రైతు, భవానీ బయో అగ్రోఫార్మ్ వ్యవస్థాపకులు ఎస్.రాజేంద్రనాథ్‌రెడ్డి, వెంచురా అగ్రిటెక్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి పెంచల కుమార్, ప్రకృతి వ్యవసాయ రైతు దామా అయ్యప్పనాయుడు, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త హెడ్ శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు సుధాకర్, దివ్య, శ్రీలత, పద్మజ, రాముకుమార్, కేవీకే సిబ్బంది, వడమాలపేట, రేణిగుంట, తిరుపతి రూరల్ మండలాల నుంచి 40 మంది రైతులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్లు

### 22 పతకాలు సాధించటం చారిత్రక రికార్డు

### -ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అభినందన

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :**ఇంటర్నేషనల్ గేమ్స్ పోటీల్లో ఈతల విభాగంలో ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ స్ అసోసియేషన్ స్విమ్మర్లు విశేష పరిశ్రమ, సాధన విజేతలుగా నిలిచిన జగ్గయ్యపేట స్విమ్మర్లు 22 పతకాలు సాధించటం చారి త్రక రికార్డు అని జగ్గయ్యపేట ఎంఎల్ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. నేపాల్‌లోని పొక్రాలో ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగిన 7వ ఎస్‌బికెఎఫ్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని విజయ పతకాన్ని ఎగురవేసిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ స్ అసోసియేషన్ స్విమ్మర్ల బృందం బుధవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన సందర్భంగా జగ్గయ్యపేట ప్రాంత స్విమ్మర్లు, పలువురు క్రీడాకారులు హైవే నుండి బైక్‌ర్యాలీతో స్వాగతించారు. పట్టణంలోని స్విమ్మింగ్‌పూల్ వద్ద స్విమ్మర్లును కలుసుకున్న ప్రభుత్వవిప్ ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు ఘనస్వాగతం పలికి పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ స్విమ్మర్లు జగ్గయ్యపేట ఖ్యాతిని విదేశాల్లోకూడా ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని మరింతగా విస్తరించారని ప్రశంసించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి జగ్గయ్యపేట ఖ్యాతిని నేల నాలుగు చరగులా విస్తరించాలని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఉదయభాను అన్నారు. డ్రీమర్స్ స్విమ్మర్ స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, టోర్నమెంట్స్‌కు టీమ్ మేనేజర్ అన్నంనేడి కళ్యాణ్, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్ తదితర సభ్యులను, 11 మంది స్విమ్మర్లు కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, పరిణం రమాదేవి, ఏనుగుల సీతరావమ్మ, రాయపూడి నీహారిక, తుమ్మడపు తిరుపతిరావు, చిట్యాల మోహనరావు (ఏసుపాదం), యంద్రాతి రామారావు, కె రామకేశవరావు, ఎన్ శ్రీనివాస్‌లను ఉదయభాను,రాఘవేంద్ర కొనియాడారు. నలుగురు మహిళలు, ఏడుగురు పురుషుల ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఐఎం విభాగాలను వయో కేటగిరుల్లో 19 స్వర్ణం, 2 రజితం, 1 కాంశ్య పతకాలను సాధించినట్లు టీమ్ మేనేజర్ అన్నంనేడి కళ్యాణ్ వివరించారు. ఈసందర్భంగా కోచ్ పాండురంగారావు మాట్లాడుతూ పేదరికంలోవున్న స్విమ్మర్లు నేపాల్ వెళ్ళి పోటీల్లో పాల్గొనేందుకు తాహతు లేని పరిస్థితుల్లో ప్రభుత్వవిప్ ఉదయభాను అందించిన సహాయ సహకారాలు అద్వితీయమని టీమ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్విమ్మర్లకు అన్నిరకాల ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించిన కెసిపి సిమెంట్స్ యాజమాన్యానకి ధన్యవాదాలు తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, కృష్ణా స్విమ్మర్స్ అధ్యక్షులు పిన్నెల్లి పాంగురంగారావు, పూర్వ అధ్యక్షులు గోగుశెట్టి వెంకటమహేశ్వరరావు (మహేష్), చలపతిరావు, కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ,బాలాజీ తదితరులు పాల్గొని స్విమ్మర్లను అభినిందించారు.

# కళ్లున్న కబోదులు చంద్రబాబు, రామకృష్ణ, సోమువీర్రాజు!

### నీ కమ్యునిజాన్ని పక్కన పెట్టేసి మరో ఇజానికి వెళ్లిపోయావు రామకృష్ణ? - రాప్తాడులో మీరు గెలవాలంటే నన్నైనా చంపాలి లేదంటే నా క్యారెక్టర్ నైనా చంపాలి! - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.!

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** కల్లున్న కబోదులైన చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజుకు వాస్తవాలు మాట్లాడితే రుచించడం లేదు. వాస్తవం ఏదో వారికి తెలుసు. అయినా దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లు చంద్రబాబు ట్వీట్లు చేస్తున్నారు. అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం ఆలమూరు లే ఔట్ పెద్ద తోపుదుర్తి సహకార పాల డెయిరీ నిర్మాణం చోట విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడులో ఏర్పాటు కానున్న జాకీ కంపెనీ గుడ్‌విల్ ఇవ్వని కారణంగా తమిళనాడు రాష్ట్రం సేలం తరలిపోయిందని 2018 డిసెంబర్ 26న ఒక దిన పత్రిక వార్త కథనం రాసింది. కనీసం పునాదిరాళ్లు కూడా నోచుకోని ఒక కాగితం కంపెనీకి ఆ రోజుకు వంద కోట్లు విలువైన భూములు కేటాయించి గొప్పగా ప్రచారం కల్పించారు. నిర్మాణ ప్రక్రియ జరగకుండానే అది వెళ్లిపోతే.. ఆ రోజు గాడిద పళ్లు తోముతున్నావా సిపిఐ రామకృష్ణా..? ఎక్కడికి పోయావు నువ్వు ఈ నియోజకవర్గ ప్రజలకు జీవిత కాలం సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే 1994లో నిన్ను అనంతపురం ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆ తర్వాత నిన్ను నువ్వు అమ్మేసుకున్నావ్. పరిటాల కుటుంబానికి రాసిచ్చేశావు. నీ కమ్యునిజాన్ని పక్కన పెట్టేసి మరో ఇజానికి వెళ్లిపోయావు. నీ గురించి ఇక్కడ ఎవరూ మాట్లాడేవారు కూడా లేరు. నిన్ను మరిచిపోయారు. టిడిపికి మిత్ర పక్ష ఎమ్మెల్యేగా పని చేసిన నీవు గొప్పగా ఈ జిల్లాకు సాధించారని చెప్పుకునేందుకు ఏది లేదు. నీవు నాకు చెప్పే అర్హత లేదు. వయసు ఉండొచ్చు. ఒక గొప్ప రాజకీయ పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా ఉండవచ్చు. నీ గొప్పతనమేమీ లేకుండా, నీ కాంట్రిబ్యూషన్ జిల్లాకు ఏమీ లేకుండా నువ్వు ఏ విధంగా నన్ను విమర్శిస్తావ్ అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సిపిఐ రాష్ట్ర నేత రామకృష్ణపై ధ్వజమెత్తారు. జాకీ పరిశ్రమ తరిపోయిందని 2018లోనే ఒక దిన పత్రిక రాసినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు. ఈరోజు ఒక పెయిడ్ ఆర్టిస్టులాగా నీ వెంట పదిమందిని వేసుకుని వచ్చి డ్రామా నడిపి పోతావా..? అని ఆయన ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి డిపాజిట్లు కూడా రావ్దని 40 నెలలుగా నియోజకవర్గం వైపు చూడని పరిటాల కుటుంబం మాకు ధర్మవరం సీటు కావాలి, పెనుకొండ సీటు కావాలని పరారి మంత్రం పటిస్తున్నారన్నారు. చంద్రబాబు, ఆ సీటును ఇప్పటికే అమ్మేసుకున్నారు. కాబట్టి మీరు రాప్తాడులోనే పోరాడాలి. నేనూ ఉంటా.., సీపీఐ రామకృష్ణ ఉంటాడు. ఎల్లో మీడియా ఎలాగూ ఉన్నాయి. మీరు గట్టిగా పోరాటం చేయండి.. మేము వైకాపాపై బురదజల్లే కార్యక్రమాలు చేపడుతామని చంద్రబాబు పరిటాల కుటుంబానికి చెప్పి పంపారు. దీంతో పరిటాల సునీత ఈ మధ్య రైతుల గురించి మాట్లాడుతూ.. పాదయాత్రల పేరుతో తిరగడం ప్రారంభించింది అని ఎమ్మెల్యే ఆరోపించారు. వాస్తవారినిక కమ్యునిస్టులు ఏదైనా మాట్లాడితే దానికి చిత్తశుద్ధి ఉంటుంది. మరి కొందరు కుహానా కమ్యునిస్టులు ఏనాడో అమ్ముడుపోయారు. వీరి గురించి అనంతపురం పట్టణంతో పాటు జిల్లా ప్రజలందరికీ తెలుసు. ఇలాంటి వీళ్లను పంపించి నా గురించి మాట్లాడించారు అని ఆయన విమర్శించారు.



.సోము వీర్రాజుగారూ.. నేను అందరి వాడిని..!

సోము వీర్రాజు గారూ.. నా జీవిత కాలంలో సంపాదించిన ప్రతిరూపాయిని పేదలకు పంచినవాడిని.పేద రైతుల కోంస ఉచితంగా వేల బోర్లు వేశాను, వేస్తున్నాను. ఈ రోజు నేను ఇక్కడ కూర్చున్న ప్రాంతం కూడా పదివేల మంది మహిళా పాడి రైతులకు రూ.15 కోట్ల విలువ చేసే డెయిరీ నిర్మించి ఇస్తున్నదే. ఇక్కడే 7వేలమంది మహిళలకు ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నా. ఇతర ప్రాంతాల్లో వేలాది మందికి ఇళ్లు నిర్మిస్తున్నా.. ఇళ్ల నిర్మాణాలకు చిన్న కాంట్రాక్టర్ అయినా అడుగుకు కనీసం 1500 తీసుకుంటున్నారు. నేను 800తోనే నిర్మిస్తున్నా, నియోజకవర్గప్రజలకు భరోసాగా ఉన్నా, ఎవరికి ఆరోగ్యం బాగలేదన్నా, ఎవరికి చదువు కోవడానికి ఇబ్బందిగాఉందని చెప్పినా, ఎవరు పేదరికంగా ఉన్నా, ఎవరికి అప్పుల బాధ ఉన్నా అందరికీ అండగా నిలబడుతున్నా, నా గురించి మాట్లాడే ముందు ఒకసారి ఆలోచన చేయండి ఎల్లో మీడియా పత్రిక రాసిందల్లానిజాలు అని మీరు భావిస్తే ప్రజలు మిమ్మల్ని తరిమికొడతారు అని ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు.

.ఫేజ్ ఇండస్ట్రీస్.. లూటీ ఇండస్ట్రీస్!

.ఫేజ్ ఇండస్ట్రీస్ అనే సంస్థ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తోంది. 2019లో జార్ఖాండ్‌లో భూముల కోసం ప్రయత్నం చేసింది. ఇక్కడ జిఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకుంది. చతిస్‌ఘడ్‌కు వెళ్లి అక్కడ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుని భూముల కోసం ప్రయత్నం చేసింది. ఒరిస్సాలో ఇదే విధానమే, లూటీ విధానం గురించి మాట్లాడాల వేల మందికి ఉపాధి కల్పించే ఒక సంస్థ గురించి లూటీ చేస్తోందని మాట్లాడుతున్నానంటే వాస్తవం కాబట్టే మాట్లాడుతున్నా. జార్ఖండ్‌లో ఈ కంపెనీకి ఆఫీసు కూడా లేదు. రాంచి నగరంలో క్వాలిటీ అనే హోటళ్‌లో గది తీసుకుని ఆ గది అడ్రెస్‌తో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. రాయ్‌పూర్ నగరంలోనూ సిమ్రాన్ అనే హోటల్‌లో దిగి ఆ గది చిరునామాతో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. ఒరిస్సా కటక్ నగరంలో గ్రాండ్ రెసిడెన్సి హోటల్ గది అడ్రస్‌తో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. దీన్ని బట్టి చూస్తుంటే వేగంగా జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకోవడం, దరఖాస్తు చేసుకోవడం ప్రభుత్వంతో మాట్లాడుకుని భూములు కేటాయించుకోవడం నీకింత.. నాకింత అని వంచేనుకోవడంపెట్టుబడులు పెడతామని అనేక రాష్ట్రాలకు వెళ్లి సంస్థ ఎక్కడ పెట్టింది లేదు. రికార్డులను పరిశీలిస్తే.. ఒరిస్సా, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్‌లో వీరి జిఎస్‌టి నెంబర్లు రద్దయ్యాయి. అంతే అక్కడ వీరి వ్యాపారాలు లేవు అని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి వెల్లడించారు.

ఒరేయ్ కబోదుల్లారా..

అక్కడ పునాదిరాళ్లు కూడా పడలేదు ..!

.ఫేజ్ ఇండ్రస్ట్రీస్ సంస్థ ఎప్పుడు చత్తీష్‌ఘడ్ పోయినా, జారఖండ్‌కు పోయినా, ఒరిస్సాకు పోయినా, తెలంగాణకు పోయినా ఎల్లో మీడియా పత్రికలు నాపై రుద్దుతాయి. మా పార్టీపై రుద్దుతాయి. ఒరేయ్ కల్లున్న కబోదుల్లారా అక్కడ పునాది రాళ్లు కూడా పడలేదు. 2018లోనే ఈ సంస్థ పరారైందని ఒక దిన పత్రిక రాస్తే ఆ రోజు ఎల్లో మీడియా, సోము వీర్రాజు, రామకృష్ణ ఎక్కడికి వెళ్లారు. చంద్రబాబు నీ కొడుకు ఆ రోజు పరిశ్రమల మంత్రిగా ఉన్నాడు కాదా.. అని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా ఫేజ్ ఇండస్ట్రీస్ అన్ని చోట్ల తాము వ్యాపారాలు చేయమని రిజిస్ట్రేషన్లు, జిఎస్‌టిలు రద్దు చేసుకున్నా.. రాప్తాడు అడ్రస్‌లో ఉన్న ఆ సంస్థ జిఎస్‌టి కొనసాగిస్తూనే ఉంది.

ఆ రోజుల్లో వందల కోట్లు విలువైన భూములు కేవలం 3 కోట్లకు కంపెనీకి కేటాయించడంతో పరిటాల కుటుంబం ముడుపులు ఆశించారు. ఈ క్రమంలోనే కాంపౌండ్ నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేశారు. భూములు ఇచ్చింది మీరు.. లంచం అడిగింది మీరు.. ఎగ్గొట్టి పోయింది ఫేజ్ ఇండస్ట్రీస్ సంస్థ. మరి ఇందులోకి మేము ఎక్కడి నుంచి వచ్చాం అని ఆయన నిలదీశారు.

# కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న కేంద్రం



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

### ప్రజాస్వామ్య పరిరక్షణకే టిఆర్ఎస్‌తో పొత్తు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,నవంబరు23,ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని సిపిఐ జాతీయ కార్య వర్గ సభ్యులు జాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి,సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని విమ ర్శించారు.దేశంలో గవర్నర్ వ్యవస్థ అధ్వానంగా తయారైందని,ఈ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 7న చలో రాజ్‌భవన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశంలో నేరపూరిత చరిత్ర గల 5907మంది ఎమ్మెల్యేలు,ఎంపిలు మాజీ ప్రజా ప్రతినిధుల కేసులలో న్యాయ వ్యవస్థ సత్వరమే తీర్పులివ్వాలన్నారు. ఎమ్మెల్యేల ఎర కేసులో టిఆర్ఎస్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంలో దెబ్బకు,దెబ్బగా మంత్రుల ఆస్తులపై ఐటి దాడులు నిర్వహిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు.భారతీయ జనతా పార్టీ పాలనలో ప్రమాదపు అంచుల్లో ప్రజాస్వామ్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ఉప ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేఖ విధా నాలకు వ్యతిరేఖంగా ఉండడంతో పాటు దేశంలోని ప్రజా స్వామ్యాన్ని కాపాడేందుకే టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవాటు చేసుకోవాలని హితవు పలికారు.మునుగోడు ఉప ఎన్నికల తర్వాత టిఆర్ఎస్‌తో కమ్యూనిస్టు పార్టీకి దూరం ఏర్పడిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం సైతం వామపక్షాలను అర్థం చేసుకునేలా వ్యవహరించాలన్నారు.పొత్తు ఉన్నా లేకున్నా ఎన్నికల సమ యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,వేల్పుల బాలమల్లు,జాగిరి సత్య నారాయణ,లక్ష్మన్,ఎడల వనేష్,కనుకుంట్ల శంకర్,కౌన్సిల్ సభ్యులు కొమ్ముల భాస్కర్, కొమురయ్య, సుధర్శనచారి, గోపి, రూపేష్, పద్మ, వేల్పుల శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్,సంగె మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు బిజెపి ఏవిధంగా ఉపయోగపడుతుందో మర్రిశశిధర్‌రెడ్డి చెప్పాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు బిజెపి ఏవిధంగా ఉపయోగపడుతుందో చెప్పాలని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి స్పష్టం చేయాలని మల్లు రవి కోరారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిజెపి ఇప్పటి వరకు ఎందుకు తెలం గాణ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదో చెప్పాలన్నారు. తెలంగాణలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ఐఐఎం, ఐటిఐఆర్ ఇవన్నీ రాలేదని మీకు తెలియదా? అన్నారు. మీరిప్పుడు బిజెపిలో చేరడం వల్ల ఈ ఎనిమిది సంవత్సరాలలో జరగనిది ఇప్పుడు జరుగుతుందా అన్నారు. మీకు రాజకీయ జన్మను ఇచ్చిన తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని కేన్సర్ వచ్చిందని చెబుతూ పార్టీని వీడిపోతే అత్యంత దారుణమైన విషయం అన్నారు. భారతదేశంలో ఏ కొడుకు తల్లికి చేయనంత ద్రోహం మీరు చేశారన్నారు. అంటే కాన్సర్ తల్లిని నడి బజారులో వదిలిపెట్టి కొడుకులాగా ప్రజల ముందు నిలబడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం నెత్తినోరు మొత్తు కుని చెబుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులను ఈడి, సిబిఐ, ఐటి దాడులు చేస్తుందన్నారు. భారత్ జోడోయాత్రలో రాహుల్‌తో నడిచి మీ బాధను ఎం దుకు చెప్పుకోలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీని వీడాలనే యాత్రలో పాల్గొన లేదన్నారు. బిజెపిలోకి వెళ్లడానికి పిసిసి మీద ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరి డిఎన్ఏలో ఉందన్నారు.

## భ్రష్టు పడుతున్న శాసన, కార్యనిర్వహణ వ్యవస్థలు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవ స్థల మధ్య జరుగుతున్న ఘర్షణ విచారణ సంస్థలు అధికార పార్టీకి వ్యవహ రిస్తున్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసన, కార్యనిర్వహణశాఖలు భ్రష్టు పడుతున్నాయన్నారు. ప్రజలకు న్యాయ వ్యవస్థమీద నమ్మకం పోతుందన్నారు. ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్ ప్రసం గాలు హెచ్చరికల ధోరణి మంచిది కాదన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది, రాజకీయ కక్షసాధింపు కోసం కాదన్నారు. ఎన్నికల వ్యవస్థలో శేషన్ లాంటి వారు ఉండాలని చెప్పిందన్నారు. కాంగ్రెస్‌నుంచి కూడా సూచన చేస్తున్న ఎన్నికల వ్యవస్థ ఇండిపెండింట్ వ్యవస్థలాగా ఉండాలన్నారు. మల్లారెడ్డి ఓపెన్‌గానే సీట్లు అమ్ముకున్నారన్నారు. కబ్జా భూముల్లో కాలేజీలు కట్టార న్నారు. ఇన్నిరోజులు లేని విచారణ ఇప్పుడెందుకన్నారు. మోడి ప్రసంగం తరువాత ఇలాంటి చర్యలకు పాల్పడటం వ్యవస్థలపై అనుమానం కలిగిస్తుం దన్నారు. మర్రి శశిధర్‌రెడ్డి పార్టీని వీడటం బాధకరమన్నారు. గాంధీని చంపిన గాడ్సేల పార్టీలో చేరనని చెప్పిన ఆయన ఇప్పుడు అదే పార్టీలోకి చేరతాననడం బాధకరం అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ విధేయులకు ఒక మచ్చలాంటిది అన్నారు.

## భూమి కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్న గిరిజనులు

### ధరణిలో సమస్యల వల్లే ప్రజలకు ఇబ్బందులు: కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూమి కోసం చాలా మంది గిరిజనులు ఎదురుచూస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి కైలాష్‌నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెంలో అటవీశాఖ అధికారి చనిపోయారని, చాలా కాలంగా అక్కడ ఘర్షణ వాతవరణం నెలకొందన్నారు. భూమి కోసం గిరిజనులు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధరణిలో సమస్యల వల్లే ఇవన్ని జరుగుతున్నాయన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఎమ్మార్ చనిపోయిందని, గజ్వెల్ నియోజకవర్గం వర్గల్‌లో రైతు చనిపోయాడన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూమిని ఇప్పటి ప్రభుత్వం లాక్కులంటుందన్నారు. మల్లన్నసాగర్‌లో కూడా తన భూమిపోతుందని రైతు చనిపోయాడన్నారు. ప్రభుత్వం వీటికి బాధ్యత వహించాలన్నారు. ముఖ్య మంత్రి మొండివైఖరికి ఇది కారణం అన్నారు. భూ సమస్యలు పరిష్కారం చేయకపోగా క్లెయిమ్ అన్నారని, అది కూడా మీ దగ్గర ఉంది అన్నారు. నిషేదిత జాబితాలో ఉన్న భూములను కొనుకుంటున్నారన్నారు. భూ అంశాలపై సిఎస్‌కు వినతి పత్రం ఇచ్చామని,మూడు రోజులలో స్పందన రాకపోతే మండల, జిల్లా కేంద్రాలలో నిరసన తెలుపుతామన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే పోడు భూములకు పట్టాలు వస్తాయని కలలుకన్నారన్నారు.

పోడుభూముల సమస్య ఫారెస్టు అధికారులు, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టింది ముఖ్యమంత్రి అన్నారు ఎనిమిది సంవత్సరాలుగా ఒక్కరికి కూడా పట్ట ఇచ్చింది లేదన్నారు. పోడు భూములు ఉన్న దగ్గర హారితహారం మొక్కలు నాటాలంటూ సిఎం ఫారెస్టు అధికారులకు సూచిస్తున్నారన్నారు. ఫారెస్టు అధికారి చనిపోవడం బాధకరం అన్నారు. అక్కడ హారితహారం మొక్కలు నాటిన స్థలాల్లో పశువులు మేపుతున్నారని దాడి చేయబోయారన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే దీనికి బాధ్యత వహిం చాలన్నారు. సిఎస్‌కు వినతి పత్రం ఇచ్చామని, మంత్రులు, ఎమ్మెల్యేలతో కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజనులపై దాడుల ఆపాలన్నారు. లేదంటే ముఖ్య మంత్రిని ఏ1గా అధికారులు మార్చాలన్నారు.

# 110 కిలోల గంజాయి పట్టివేత

### భద్రాచలం టూ హైదరాబాద్ వయా షాద్‌నగర్ మీదుగా వెళ్లే ప్రయత్నం మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన ఏసీపీ కుషాల్కర్






**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త:**భద్రాచాలం నుంచి హైదరాబాద్‌కు వయా షాద్‌నగర్ మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని షాద్‌నగర్ పోలీసులు, శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులతో కలిసి షాద్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వివరించారు. టాటా వాహనంలో 110 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని ఎన్‌హెచ్44 పై రాయికల్ వద్ద ఉన్న టోల్ ప్లాజా వద్ద పట్టుకోవడం జరిగిందని ఏసీపీ వివరించారు. ప్రైవేటు డ్రైవర్‌గా పని చేసే మొగిలిగిద్ద గ్రామ సమీపంలోని ఎల్లంపల్లి, రంగసముద్రంకు చెందిన కుర్వ రమేష్ (35) టాటా వాహనంలో గుంటూరు, కర్నూల్ మీదుగా షాద్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలించే విధంగా పథకం ప్రకారం ఈ గంజాయిని తరలిస్తున్నాడని ఏసీపీ తెలిపారు.

ఈ కేసులో ఉన్న మరో నిందితుడు వీరన్న (30), గూడురు గ్రామం, నర్సాపేట్ మండలం, వరంగల్ జిల్లా, అదేవిధంగా మరో నింది తుడు సోమరాజు భద్రాచాలం గ్రామానికి చెందిన వీరు ఇద్దరు పరారీలో ఉన్నారని ఏసీపీ వివరించారు. కుర్వ రమేష్ వరంగల్‌కు చెందిన వీరన్న ఆదేశం మేరకు భద్రాచాలం వెళ్లి, అక్కడ సోమరాజు అనే వ్యక్తిని కలిసి

అతని ద్వార అందాజ 110 కిలోల ప్రభుత్వంచే నిషేదించిన గంజాయిని చిన్న చిన్న పాకెట్లుగా మొత్తం 110 పాకెట్లలో ప్యాక్ చేసుకొని, వాటిని నిందితుడు రమేష్ తన టాటా వాహనం టీఎస్ 10 ఈఎం 7999 గల వాహనంలో వెనుక భాగంలో పెట్టుకొని ఎవ్వరికి అనుమానం రాకుండా అద్దాలకు నల్లని షేడ్ వేసుకొని భద్రాచలం నుంచి బయలుదేరి నేరుగా హైదరాబాద్ వెళ్తే ఎక్కడైనా పోలీసులు పట్టుకుంటారేమో అని తెలివిగా గుంటూరు, కర్నూల్‌మీదుగా, హైదరాబాద్ వెళ్లే క్రమంలో రాయికల్ టోల్‌గేట్ దగ్గర నిన్న సాయంత్రం 7 గంటల సమయంలో పట్టుకోవడం జరిగిందని ఏసీపీ మీడియాకు వివరించారు.

టాటా వాహనం, ఒక మొబైల్ ఫోను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శంషాబాద్ డీసీపీ, షాద్‌నగర్ ఏసీపీ పర్యావేక్షణలో శంషాబాద్ ఎస్ఓటీ ఎస్సై రాజేశ్వర్‌రెడ్డి,

అతని సిబ్బంది సహాయంతో కేసు విచారణాధికారి షాద్‌నగర్ సీఐ నవీన్‌కుమార్, సిబ్బంది విజయ్, కానిస్టేబుల్ సిబ్బందితో కలిసి రాయికల్ టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూ,, నిందితుడిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ కేసులో చాక చాక్యంగా వ్యవహరించిన షాద్‌నగర్ సీఐ నవీన్‌కుమార్, షాద్‌నగర్ ఎస్సై విజయ్, కానిస్టేబుల్ సిబ్బంది, ఎస్వోటీ ఎస్సై రాజేశ్వర్‌రెడ్డి అతని సిబ్బందిని ఏసీపీ అభినందించారు. వారికి తగిన రివార్డులను పై అధికారుల ద్వార ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## తెల్ల బంగారానికి రికార్డు ధర

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెల్ల బంగారం ఆల్‌టైమ్ రికార్డు క్రియేట్ చేసింది. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్‌తో (ఈ నామ్) తెలంగాణలోని పత్తి రైతులకు రికార్డు ధర లభిస్తోంది. తెలంగాణలోని ఉమ్మడి మెదక్ జిల్లాలో తెల్ల బంగారం ధర కొత్త రికార్డును సృష్టించింది. గద్వేల్ వ్యవ సాయ మార్కెట్ యార్డ్‌లో క్వింటా పత్తి 9 వేల రూపాయలు దాటింది. అత్యధికంగా 9,330 రూపాయలు పలికింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు వెల్లడిస్తు న్నాయి. పత్తి క్వాలిటీ ప్రకారం క్వింటా 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయల లోపు ధర పలుకుతోందని చెబు తున్నాయి. ఇది ఒక్క గజ్వేల్ మార్కెట్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా క్వింటా పత్తి 9వేల రూపాయల వరకూ రేటు లభి స్తోంది. ఈ నామ్ విధానాన్ని అమలు చేయడంతో అంతర్జా తీయంగా ఉన్న ధరలు, ఆయా ప్రాంతాల నుండి వ్యాపారులు తెలంగాణలోని పత్తిని నేరుగా కొనుగోళ్లు చేయడంతో మంచి ధరలు లభిస్తున్నాయని వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ నామ్ విధానంతో మేలు జరుగుతోందని స్పష్టంచేస్తున్నాయి. పత్తి కొనుగోళ్లకు కచ్చితంగా ఈ నామ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నామ్ విధానం కారణంగా ఆన్‌లైన్ బిడ్డింగ్‌తో పత్తికి మంచి ధర లభిస్తోందని అంటున్నారు. కేంద్రం ప్రకటించిన 6,380 రూపా యల మద్దతు ధర కంటే అధికంగా చెల్లించి కొంటున్నారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# రాజసం నీ ఇంటి పేరు..

## 25న 'వీరసింహారెడ్డి' ఫస్ట్‌సింగిల్

నటసింహ నందమూరి బాలకృష్ణ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి' .. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.. వీరసింహారెడ్డి ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య.. నవంబర్ 25న లాంచ్ కానుంది.. ఈసందర్భంగా రాజసం నీ ఇంటి పేరు.. అనిపేర్కొంటూ మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ లుక్ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది.. వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో ట్రాక్టర్ నడుపుతూ రాయల్‌గా కన్పించారాయన.. ఈచిత్రంలోశ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్నిభారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాటలు అందిస్తున్నారు. 2023 సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లెజండరీ దర్శకుడిని కలిసిన 'విశ్వనటుడు'



ఇండియా సినిమా వద్ద సెన్సేషనల్ కాంబినేషన్స్ ఎప్పటికీ చెక్కుచెదరకుండా ఉంటాయి.. అలాంటి అరుదైన అపురూప కలయికలో కళాతపస్వి కె.విశ్వ నాథ్, 'లోకనాయకుడు' కమల్ హాసన్ కాంబినేషన్ కూడ ఒకటి.. మరి వీరి కలయికలో వచ్చిన ప్రతి చిత్రం కూడ ఒక ఆణిముత్యం కాగా, ప్రతి సినిమా ఓ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. మరి లేటెస్ట్‌గా కమల్ హాసన్ హైదరాబాద్ లోని విశ్వనాథ్‌గారి ఇంటికి వెళ్లి ఆయన్ని ఆప్యాయంగా పలకరించారు.. ఈ సంఘటన సినీ ప్రేమికులను ఆనందింపజేసింది.. కమల్ హాసన్ విశ్వనాథ్ చేతిని పట్టుకుని ఆశీర్వాదం తీసుకుంటున్నట్టుగా ఈ పిక్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. చాలా కాలం తర్వాత వీరు కలిసి ఉన్నఫొటో సోషల్‌మీడియా, సినీ వర్గాలోల వైరల్‌గా మారింది.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం కమల్‌హాసన్ ఇండియన్2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# అదరగొట్టిన ఫస్ట్ సింగిల్ బాస్ పార్టీ

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య. 2023లో విడుదల అవుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లోఒకటి.. ఈసినిమా విశేషమేమిటంటే..చిరంజీవి మాసియస్ట్ క్యారెక్టర్‌లో అభిమానులు, మాస్‌కు పూనకాలు తెప్పించను న్నారు.. మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు బాబీ కొల్లి , మెగా స్టార్‌ను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. కాగా బుధవారం విడుదలైన వాల్తేరు వీరయ్య ఫస్ట్‌సింగిల్ బాస్ పార్టీ వెండితెరపై సృష్టించబోయే మాస్ ప్రభంజనంకు సాక్ష్యంగా నిలిచింది.. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రోమో సోషల్‌మీడియా వేదికగా వైరల్‌గా మారింది. టీమ్ ప్రమోట్ చేసిన ప్రకారం..బాస్ పార్టీ పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కానుంది.. మెగాస్టార్ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుతూ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటను కంపోజ్ చేసి, ఆయనే రాసి పాడారు. బాస్ పార్టీ డిఎస్పీ స్టయిల్‌లో మాస్ మసాలా నెంబర్ ఇపుడు మెస్మరైజ్ చేస్తోంది..ఈచిత్రంలోరవితేజ కీలకపాత్రలోకన్పించనున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీమూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డులు -2020-22

సినీ పరిశ్రమకు కొత్తవారిని పరిచయం చేస్తూ టాలెంట్ ఉన్న వారికి గుర్తింపు నివ్వటంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎపుడూ ముందుంటుందని సినీ పరిశ్రమలోని నటీనటులతోపాటు వివిధ శాఖల్లో పనిచేసే ప్రతిభా వంతులకు టిఎఫ్‌సిసి-నంది అవార్డుల ద్వారా గుర్తింపు ఇవ్వనుంది..గత ఎనిమిది సంవత్సరాలుగా 10వేలమంది సభ్యులతో టిఎఫ్‌సిసి కొనసాగు తోంది.. టిఎఫ్‌సిసి నిర్వహించే టిఎఫ్‌సిసి-నంది అవార్డ్స్ కార్యక్రమం వచ్చేఏడాది ఉగాది పండుగ రోజున భారీస్థాయిలో నిర్వహించ నుంది.. ఈసం దర్భంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడా రు.. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి -నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 ఉగాది రోజున నిర్వ హిస్తున్నామ న్నారు.. ఈ కార్యక్రమానికి సంబం ధించి బిగ్‌బి అమితాబ్ బచ్చన్, సూపర్‌స్టార్ రజనీ కాంత్, మలయాళం హీరో మోహన్‌లాల్, కన్నడ స్టార్ హీరో యష్, మెగాస్టార్ చిరంజీవి గార్లను కలిసి టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై విజయవంతం చేయాలని కోరటమైందనానరు. విశేష ఆదరణ పొందిన తెలుగు,తమిళ, మలయాళం, కన్నడ భాషా చిత్రాలకు ఈ అవార్డులను అందజేయటం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం సహకారం , మరింత తోడ్పాటును అందజేయాలని ఇటీవల మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలవటం జరిగిందన్నారు.







# సుమన్‌కు కాంతారావు పురస్కారం

అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావుతెలుగు చలన చిత్ర పరిశ్రమలో అగ్రహీరోలుగా వెలుగొందిన సమయంలోనే వారికి ధీటుగా ప్రముఖ హీరో కాంతారావు నిలబడ్డారని ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. తాజాగా జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోజరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. డిసెంబర్‌లో రవీంద్ర



భారతి వేదికగా కాంతారావు శతజయంతి పురస్కార సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రసిద్ధి హీరో సుమన్ ఈ అవార్డును అందుకుంటారని అన్నారు. హీరోగా నిలదొక్కుకున్న తదనంతరం ఆయన సహాయ పాత్రల్లో చేయక తప్పలేదన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, కాంతారావు కత్తి యుద్ధాలు తనకు చాలా ఇష్టమని చెబుతూ సుందర్ సుబ్బారావులో ఆయనకు మంచి వేషం ఇచ్చానని గుర్తుచేసుకున్నారు. మరో దర్శకుడు పిసి ఆదిత్య మాట్లాడుతూ, కాంతారావు బయోపిక్ చేస్తున్నట్టు ఈ విషయమై వారి స్వ గ్రామం కోదాడ మండలం గుడిబండ వెళ్లి వచ్చినట్టు తెలిపారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిక్కీ సిఎండి అచ్యుత జగదీష్ చంద్ర, కాంతారావుకుమారుడు నటుడు రాజాతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# ఈ విజయం ప్రతిఒక్కరిదీ...

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన చిత్రం గాలోడు... గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి రాజశేఖరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మించింది. నవంబర్ 18న విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.





ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్ నిర్వహించింది.. ఈకార్య క్రమంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, కష్టాన్ని నమ్మినవాడికి అదృష్టం వస్తుంది అనే డైలాగ్ ఈచిత్రంలో ఉందని, సుధీర్ కష్టపడ్డాడని అన్నారు. అదృష్టం కూడ కలిసి వచ్చిందన్నారు. సుధీర్ ఎంతో సహజంగా నటించాడని అన్నారు. సినిమాలోఏదో మంచి థ్రిల్ ఉందనాన్రు. అందుకే సినిమా అద్భుతంగా ఆడుతోందని అన్నారు. సుధీర్ ఇంకా మంచి సినిమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ గెహ్నా సిప్పి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, సీనియర్ నటి ఇంద్రజ, దర్శక, నిర్మాత రాజశేఖర్‌రెడ్డి, సుడిగాలి సుధీర్ మాట్లాడారు.

# ఉత్కంఠగా 'హిట్-2' ట్రైలర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హిట్-2.. శైలేష్ కలను దర్శకత్వంలో రూపొందుతున్న ఈసినిమాను నాచురల్‌స్టార్ నానిసమర్పణలో వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పైప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్నారు.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..






డిసెంబర్ 2న ఈచిత్రం విడుదల కానుది..తాజాగా ఈచిత్రంట్రైలర్‌ను విడుదల చేశారు. సాధారణంగా ఈ క్రిమినల్స్ తెలివి తక్కువ వాళ్లు. కోడి బుర్రలు, ఐదునిముషాలు చాలు వీళ్లని పట్టుకోవటానికి అంటూ శేష్ చెప్పే డైలాగ్‌తోట్రైలర్ స్టార్ట్ అవుతుంది.. సంజన అనే ఒక యువతి హత్యకేసు పోలీసు ఆఫీసర్ రోల్‌లో శేష్ ఎలా పరిష్కరించాడన్నది ట్రైలర్‌లోని ప్రతి సీన్ ఉత్కంఠకు గురిచేసేలా ఉంది. రావు రమేష్ శ్రీనాధ్ మాగంటి, కోమలి ప్రసాద్ కీలకపాత్రల్లో నటించారు.

# ఇండియన్ పనోరమాలో అరుదైన గౌరవం

ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చిత్రం 'కిడ'.. గోవాలో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా లో ఈచిత్రానికి అరుదైన గౌరవం లభించింది. ఇండియన్ పనోరమాలో ఈచిత్రాన్నిప్రదర్శించారు. థియేటర్లో ఈచిత్రానికి స్టాండింగ్ ఒవేషన్ లభించింది.. కిడలో పూ రామన్, కాళీ వెంకట్ తదితరులుప్రధాన పాత్రల్లో నటించారు. ఓ తాత మనుమడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది..



తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంతో స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు. తమ సంస్థలో ఇది తొలి తమిళ చిత్రమన్నారు.. సినిమాకు భాషాపరమైన ఎల్లలు, హద్దులు లేవని, మంచి సినిమా వస్తే, సబ్‌టైటిల్స్‌తో కూడ చూస్తారన్నారు.అందుకనే తమిళంలో తీశానని అన్నారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు ఆర్ ఏ వెంకట్‌మాట్లాడుతూ, మధురైకి సమీపంలోని ఓగ్రామం నేపథ్యంలోఈసినిమాను తీయటం జరిగిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# గుణసుందరి కథ..సెన్సార్‌కు రెడీ

మార్త క్రియేషన్స్ బ్యానర్‌పై సునీత సద్గురు, త్రిలోక్ రేవంత్, ఆనంద చక్రపాణి, కార్తీక్ సాహస్ ప్రధాన పాత్రలుగా, ఓం ప్రకాష్ మార్త నిర్మాణ దర్శతకత్వంలో రూపొందిన చిత్రం గుణ సుందరి కథ. .సెన్సార్‌కు సిద్ధమైంది.. ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్‌లుక్‌ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ చైర్మన్ మామిడి హరికృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడరు.వి



ఫస్ట్‌లుక్, టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. ఇలాంటి కంటెంట్ ఉన్న చిత్రాన్నిఅందరూ ఆదరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు ఓం ప్రకాశ్ మార్తా, రచయిత కవి సిద్ధార్థ, డిఒపి విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాగరాజు గడమల్ల పాల్గొన్నారు.

# అంతర్జాలంలో వాడీవేడీ చర్చ



ఇటీవల మీడియాలోబ్యూటీ భామ దిశాపటానీ సంచలనంగా మారింది. ఆమె పార్టీలు, ఫంక్షన్లు అంటూ షికార్లు చేస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది..దిశాపటానీ కొత్తప్రియుడితో తరచూ కన్పింస్తోందని బాలీవుడ్ మీడియా కథనం.. ఈ మంగళవారం కార్తీక్ ఆర్యన్ బర్త్‌డే పార్టీకి దిశాపటానీ తనకొత్త స్నేహితుడితోకలిసి విచ్చేసింది. వాస్తవంగా దిశాపటానీతోఉన్న వ్యక్తి మరెవరోకాదు తన ఫిట్నెస్ శిక్షకుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్. అతను నటుడు కం మోడల్ కూడ.. అలెక్స్‌తో ఉన్న ఫొటోలు ఇటీవల సోషల్‌మీడియాల్లో వైరల్‌గా షేర్ అయ్యాయి.. దిశా ఆమెశిక్షకుడు అలెక్స్ ఇంతకుముందు రెండుసార్లు కలిసి కన్పించారు. ఆ ఇద్దరూ మంచి స్నేహితులు వాస్తవానికి అలెక్స్ తన వెబ్‌షో అరంగేట్రం కోసం హిందీ నేర్చుకోవటంలో దిశాపటానీ సహాయం చేస్తోందనే కథనాలు వచ్చాయి.. తాజాగా అలెక్స్‌తో వరుస ఫొటోషూట్లు అంతర్జాలంలో వాడివేడి చర్చకు తెరలేపాయి.



# పోలిస్వర్గం

కార్తీకమాసం చివరికి రాగానే గుర్తుకువచ్చే కథ 'పోలిస్వర్గం' ఇంతకీ ఎవరీ పోలి? ఆమె వెనుక ఉన్న కథ ఏంటి? దానిని తల్చు కుంటూ సాగే ఆచారం ఏమిటి? అంటే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. పోలిస్వర్గం అచ్చం తెలుగింటి మహిళల కథ. కార్తీకంలో దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ తెలియజేస్తుంది. పూర్వ కృష్ణా తీరంలోని ఓ గ్రామంలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారంట. వారిలోని చిన్న కోడలే పోలి. ఆమెకు చిన్నతనం నుంచే పూజలు, దేవుడు అంటే ఎనలేని భక్తి, కానీ అదే భక్తి ఆమె అత్తగారికి కంటగింపుగా మారింది. తనలాంటి మహాభక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలను పాటించే హక్కు ఆమెకే ఉందన్న అహంభావం. అందుకే కార్తీక మాసం రాగానే చిన్న కోడలిని కాదని మిగతా కోడళ్లను వెంటబెట్టుకుని నదికి వెళ్లి స్నానం చేసి దీపాలను వెలిగించి తిరిగొచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనన్న అనుమానంతో అవసరమైన సరంజమ ఇంట్లో అందుబాటులో లేకుండా జాగ్రత్తపడి వెళ్లేదు. అయితే, పోలిదీపం పెట్టకుండా అత్తగారు చేసిన ప్రయత్నాలు సాగలేదు. పెరట్లోని పత్తి చెట్టునుంచి కాసింత పత్తిని తీసుకుని దానితో వత్తి చేసి, కవ్వానికి ఉన్న వెన్నను రాసి దీపాన్ని వెలిగించేంది. ఆ దీపం కూడా ఎవరికంటా పడకుండా దానిపై మేదర బుట్టను బోర్లించేంది. ఇలా కార్తీక సమాంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి మార్గశిర అమా వాస్య రోజురానే వచ్చింది. కార్తీకం చివరి రోజు కాబట్టి ఆ నాడు కూడా నదీస్నానం చేసి ఘనంగా దీపాలను వదదిలేందుకు అత్తగారు బయ ల్దేరింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా నదీస్నాం చేసి ఘనంగా దీపాలను వదిలేందుకు అత్తగారు బయల్దే రింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా దీపాలను వెలిగించే తీరిక లేకుండా పనులన్నీ అప్ప గించింది. కానీ, పోలి ఎప్పటిలాగే ఇంటిపనులు చకచకా ముగించి, కార్తీక దీపాన్ని వెలిగించింది.



ఎన్ని అవాంతరాలు ఎదురై, ఎంత కష్టమైనా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవదూతలు ముచ్చ పడ్డారు. వెంటనే ఆమెను బొందితో స్వర్గానికి తీసుకు వెళ్లేందుకు పుష్ప విమనం దిగి వచ్చింది. అప్పుడే ఇంటికి చేరు కుంటున్న అత్తగారూ, ఆమె మిగతా కోడళ్లూ.. ఆ విమానాన్ని చూసి, అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండే సరికి నిర్ఘాంత పోయ్యారు. ఎలాగైనా ఆమెతోపాటు తాము కూడా స్వర్గానికి వెళ్లాలను కునే ఆత్రంలో పోలి కాళ్ల పట్టుకుని వేలాడే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. విమానం లోని దేవ దూతలు, పోలికి మాత్రమే స్వర్గానికి చేరుకునేంతటి నిష్కల్మ షమైన మనసుందని చెబుతూ వారిని కిందకి దింపారు. ఈ నేపథ్యంలో తెలుగునాట మహిళలంతా పోలిని తల్చు కుంటూ అమావాస్య రోజు ఉదయాన్నే అరటిదొప్పలలో వత్తులను వెలిగించి నీటిలో వదులుతారు. ఇలా వదిలిన అరటిదీపాలను చూస్తూ పోలిని తల్చుకుంటారు.

కార్తీక మాసంలో ఏ రోజు దీపాన్ని వెలుగించలేక పోయినా ఈ రోజున 30వత్తులతో దీపం వెలిగించి నీటిలో వదిలితే.. ఆ మాస మంతా దీపా రాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజున బ్రహ్మణులకు దీపాన్ని లేదా స్వయం పాకాన్ని దానం చేస్తారు. తెలుగు వారు ఇటు పోలిని, అటు దీపాన్నీ కూడా శ్రీమహాలక్ష్మీ రూపంగా భావిస్తుం టారు. కాబట్టి చాలా మంది ఈ పోలి దీపాలను అమా వాస్య రోజున వెలిగిస్తే పోలి అమావాస్య కాకుండా, మర్నాడు పాడ్యమి రోజున వెలు గించుకుంటారు. అందుకే దీన్ని పోలి పాడ్యమి అంటారు. కార్తీకంలో దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరు కుంటా మా లేదా అన్న మాట అటుంచితే, ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంత్యం. భగవంతుని కొలవడానికి కావల్సిందే శ్రద్ధే కానీ ఆడంబరం కాదు. అన్నింటికీ మంచి ఆహంకారంతో సాగే పూజలు ఎందుకూ కొరగా నివని ఈ కథ హెచ్చరి స్తుంది. అత్తాకోడళ్ల మధ్య సఖ్యత ఉండా లన్న నీతినీ బోధిస్తోంది. అందుకే కార్తీకమాసంలో ప్రతి తెలుగు ఇంట్లో పోలి స్వర్గం కథ వినిపిస్తూనే ఉంటుంది. ❑

### చెలి చిట్కా



వంకాయరంగు..కూర పూర్తయ్యే సరికి మారి పోతుంది. అలా కాకూడదంటే రెండు చుక్కల నిమ్మరసం పిండండి. రంగు మారదు, అదనపు రుచి కూడా.

# ఆమె ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి

బ్యూటీ పరిశ్రమల లక్ష్యం ఆడవారే! మాకేం కావాలన్నది మాకు కాక ఇంకెవరికి బాగా తెలుస్తుందన్న ఆలోచన పూజను ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టేలా చేసింది. సహజ పదార్థాలతో చేసే ఈమె ఉత్పత్తులు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. అనుకోకుండా వచ్చి ఈ స్థాయికి ఎలా ఎదిగింది?



ఎవరి అండా లేకుండా వ్యాపారంలో ఎదిగిన నాన్నే పూజా నాగ్‌దేవ్‌కి స్ఫూర్తి. ఆయనలాగే సొంత వ్యాపారం ప్రారంభించాలనుకుంది. వీళ్లది ఢిల్లీ. ఎంబిఎ చేసింది. తనకు బ్యూటీ పరిశ్రమంటే ఇష్టం. అందుకని యుకెలో కాస్మెటాలజీ చదివింది. ఎసెన్షియల్ ఆయిల్స్ పై ఆసక్తితో కెనడాలో అరోమా థెరపీ కోర్సు చదివింది. ఆయుర్వేదం గురించి అధ్యయనం చేసింది. తర్వాత తిరిగొచ్చి నాన్న వ్యాపార బాధ్యతలను స్వీకరించింది. ఎసెన్షియల్ ఆయిల్స్‌తో క్యాండిల్స్ మొదలైనవి తయారు చేయాలనుకుంది. పూజకి పర్యావరణంపై ప్రేమ. సమస్య ఏదైనా దానికి ప్రకృతిలో సమాధానం దొరుకుతుందన్నది తన నమ్మకం. అలాంటప్పుడు సహజ పదార్థాలతోనే అందానికి ఎందుకు మెరుగులు దిద్దకూడదనుకుంది. పైగా మార్కెట్‌లో ఉన్నవన్నీ రసాయనాలతో కూడినవే. వాటిని నడిపించేదీ ఎక్కువగా మగవారే. మహిళల అవసరాలు మహిళలకే బాగా అర్థమవుతాయి కానీ, మగవారికెలా తెలుస్తాయి అని అనుకుంది. దీంతో ఆయుర్వేదంపై లోతుగా పరిశోధన ప్రారంభించింది.

**ప్రకృతికి దేశభక్తి జోడించి..** తన పరిజ్ఞానం, అరోమా థెరపీ జోడించి ఉత్పత్తులు తయారు చేసింది. వివిధ పరీక్షల తర్వాత ఫలితం బాగున్నాక 2007లో 'ఇనాతుర్' ప్రారంభించింది. దీనిలో 'ఐ' ఇండియాకి గుర్తు. నేచర్ నుంచి 'నాతుర్' తీసుకొంది. 'సౌందర్యోత్పత్తుల కోసం వన్యప్రాణుల్ని చంపడం, రసాయనాల్ని ఉపయోగించడం పరిపాటిగా ఉండేది. కొందరు వీటిని వ్యతిరేకించే వారు కూడా. అప్పటికి పెద్దగా ప్రాచుర్యంలేని వీగన్ ఉత్పత్తులపై దృష్టి పెట్టా. ఇవి జంతువులతో నిమిత్తం లేకుండా చేసినవి. పెటా సర్టిఫికేషన్‌నీ పొందా. దీంతో త్వరగానే ఆదరణ వచ్చింది. మా ఉత్పత్తులు అందాన్ని పెంచుతాయని కాకుండా సహజమైన వాటిని వాడటం వల్ల ప్రయోజనాలేంటో చెప్పే వాళ్లం. నాణ్యతలో రాజీ ప్రశ్నేలేదు. దీంతో మొదటి ఏడాదే లాభాలు మొదలయ్యాయి. అవార్డులూ అనుసరించాయి. సొంత స్టోర్, వెబ్‌సైట్‌తోపాటు ఈ కామర్స్ వేదికల్లోనూ ఉంచాం. మా ఉత్పత్తులు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. వ్యాపారంలో ఏటా కనీసం 30% పెరుగుదల ఉంటోంది. ఇప్పుడు మా వ్యాపారం రూ.50 కోట్లకు పైబాటే' అని చెబుతున్న పూజ ప్రారంభంలో మార్కెటింగ్‌లో ఎన్నో ఇబ్బందుల్నీ వైఫల్యాల్నీ చూసింది. అయినా వెనకడుగు వేయలేదు. ఆ పట్టుదలే తనని 18 దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేర్చింది. చేసేపనిపై నమ్మకం ఉంటే తనలాగే ఎవరైనా విజయపథాన సాగొచ్చనేది ఈమె సలహా. ❑

# పండ్లతో మెరిసిపోండి



చలి మొదలైంది. చల్లగాలులకు ముఖం కాంతిని కోల్పయి నిర్జీవంగా తయారవుతుంది. తిరిగి కళకళలాడాలా?

- స్పూను చొప్పున నారింజ తొక్కల పొడి, ఓట్స్‌ను తీసుకోండి. దానికి చెంచా తేనె, తగినంత వీటిని కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ముఖానికి పుట్టించి, అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఓట్స్ మృతకణాలను పోగొడితే, నారింజ చర్మాన్ని కాంతిమంతం చేస్తుంది. తేనె చర్మానికి కావాల్సిన తేమను అందిస్తుంది.
- బాగా పండిన అరటిపండు సగం ముక్కను మెత్తగా చేయండి. దానికి చక్కెర, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు వృత్తాకారంలో రుద్ది చల్లటి నీటితో కడిగేయండి. అరటిలో ఎక్కువగా దొరికే విటమిన్‌ఎ చర్మాన్ని మృదువుగా చేయడమే కాదు. శరీర ఛాయల్లో పొడలనీ సరిచేస్తుంది. దీన్లోని పోషకాలు కొల్లాజెన్ ఉత్పత్తికి సాయపడటమే కాదు వృద్ధాప్య ఛాయల్నీ దరిచేరనివ్వవు.
- పండిన బొప్పాయి చిన్న ముక్కను బాగా మెదపాలి. దానికి స్పూను పెరుగు, అయిదు చుక్కల నిమ్మరసం కలిపి అయిదు నిమిషాలు ముఖానికి రుద్దండి. ఆపై చల్లని నీటితో కడిగేయాలి. పెరుగు చర్మాన్ని లోతుగా శుభ్రం చేస్తుంది. యాక్నేను దూరంగా ఉంచుతుంది. బొప్పాయి తేమనిస్తుంది. ట్యాన్‌నీ దరిచేర నివ్వదు. చర్మాన్నీ మృదువుగా మారుస్తుంది. నిమ్మ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి, మచ్చలను తగ్గించడంలో సాయపడుతుంది.
- స్క్రబ్‌కు ముందు ముఖాన్ని మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రం చేయాలి. చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే స్క్రబ్ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించి, వృత్తాకారంలో రుద్ది కడగాలి. అవసరమైతే మధ్యమధ్యలో నీటితో తడి చేసుకోవచ్చు. కడిగేశాక మాయిశ్చరైజర్ రాయడం మర్చిపోవద్దు. వీటిని సాయంత్రం వేళల్లో ప్రయత్నించడం మేలు. ❑

# అందమైన వంకీ జాకెట్టు







వస్త్రాలేవైనా ఆధునికత, తమదైన ప్రత్యేకత ఉండాలంటుంది ఈ తరం. వాళ్లను దృష్టిలో ఉంచుకొని వచ్చినవే ఈ వంకీ బ్లవుజులు. పట్టుచీర, బ్లవుజంతా భారీ ఎంబ్రాయిడరీని పక్కకు నెట్టి.. చీర ఏదైనా చూడగానే ఆకట్టుకునేలా మోడరన్ వంకీలను అద్దేసుకుంటున్నాయిలా. తక్కువ నగలతో ఎరిసిపోవాలనుకునే వాళ్లకు ఈ తరహా డిజైన్లు ఉత్తమ ఎంపిక. మీ మనసునూ కట్టిపడేశాయా మరి?













# మీ ఇద్దరికీ కౌన్సెలింగ్ అవసరం

## వ్యధ

నా శారీరక బాధల నొప్పులకు ఏ మందులు శాశ్వత పరిష్కారం చూపలేక పోతున్నాయి. డాక్టర్లు పరీక్షలు చేసి ఏ లోపం లేదని చెపుతున్నారు. అయితే తాత్కాలిక ఉపశమనం కోసం నొప్పులు తగ్గించే మందులు రాసిస్తున్నారు. ఒక్కోసారి ఆ మందులు వాడినా నొప్పి తగ్గక బాధపడవలసివస్తున్నది. నెలలో మూడు నాలుగుసార్లు తీవ్రమైన తలనొప్పి మెడనొప్పి వస్తుంది. ఎదలో తెలియని వ్యధ, బాధ కలుగుతుంది. ఒక్కోసారి ఊపిరి ఆగిపోతుందేమో అన్నంత భయం వేస్తుంది. మాత్రలు వేసుకున్నా ఒక్కోసారి తగ్గక పోవడంతో తలచుట్టూ తాడుతో గట్టిగా కట్టి బిగిస్తుంటాను. ఐదేళ్లనుంచి ఈ నొప్పులు, బాధలు భరిస్తున్నాను. రెండుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసాను. ఈ మధ్య డాక్టరు ఒకతను ఇది మానసిక సమస్య కావచ్చని చెప్పారు. మనం బాగాలేకపోతే ఇంత తీవ్రమైన నొప్పులు వస్తాయంటే నమ్మలేకపోతున్నాను. నా వివరాలు పరిశీలించి నాది మానసిక సమస్యా లేక శారీరక సమస్యా చెప్పగలరు. నా వయస్సు 30 యేళ్ళు. ఇంటర్ వరకు చదువుకున్నాను. ఏడేళ్ళ క్రితం పెళ్లయింది. మా వారికి 35 యేళ్ళు. ఒక చిన్న కంపెనీలో పనిచేస్తుంటారు. పెళ్లయిన రెండేళ్ళు సరదాగానే ఉన్నాము. రాను రాను ఆయన నన్ను పూర్తిగా విస్మరించారు. ఒకే ఇంటిలోనే ఉన్నాము కానీ దంపతుల్లా ప్రేమను పంచుకోవడం మానేశాం. ఆయనకు కొన్ని శారీరక సమస్యల వల్ల దాంపత్య జీవితానికి దూరంగా ఉన్నారు. దీనివల్ల మాకు పిల్లలు కలగలేదు. ఇద్దరం పరీక్షలు చేయించుకుంటే లోపాలు ఏమీలేవని చెప్పారు. అయితే ఇద్దరం శారీరకంగా కలవక పోవడంవల్లే పిల్లలు కలుగలేదని పైకి చెప్పుకోలేకపోతున్నాము. ఆ విషయం చెపితే అతను మరింత కోపం పెంచుకుని నన్ను పూర్తిగా వదిలించుకుంటారేమోనని భయపడి దాచిపెట్టాను. ఆయన కనీసం పది నిమిషాలు ప్రక్కన కూర్చుని ప్రేమగా మాట్లాడితే చాలనుకుంటాను. వారానికి ఒకసారైనా ఆయనతో కలిసి బయటికి వెళ్ళాలని తలుస్తాను. అయితే ఈ చిన్న కోర్కెలు కూడా తీరడం లేదు. ఆయన ఇంటికి రాగానే సెల్‌ఫోన్‌లో లీనమైపోతారు. తరువాత టివితో గడిపేస్తారు. ఆయన కోసం ఎదురుచూసి నిద్రపోయిన తరువాత వచ్చిపడుకుంటారు. కనీసం ఒక బిడ్డనైనా కందామని అడిగితే, బాగా సంపాదించిన తరువాత చూద్దామంటూ దాటివేస్తారు. దీనివల్ల నాలో తీవ్ర మైన ఒత్తిడి, మనోవేదన కలుగుతుంటుంది. అయితే అంత తీవ్రంగా నొప్పులు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు. తగిన పరిష్కారం చూపగలరు. **- నీలిమ కడప**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

అమ్మా, మీ సమస్యను మనోశారీక రుగ్మతగా భావించాలి. దీనినే సైకోసొమాటిక్ డిజార్డర్ అంటాం. ఈ సమస్య ఉన్నవారికి శరీరంలో రకరకాల నొప్పులు వస్తుంటాయి. డాక్టర్లు పరీక్షించినపుడు శారీరకంగా ఎలాంటి లోపాలు కనిపించవు. ఈ సమస్యను సొమటిక్ డిజార్డర్ అనికూడ అంటుంటారు. దీనికి చాల కారణాలు ఉంటాయి. సహజంగా జీవనశైలిలో లోపం, ఉద్వేగాల నిర్వహణ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అలాగే బాల్యంలో విస్మరణకు గురికావడం లేదా అణచివేతతో బాధపడడం కూడ కారణం కావచ్చు. అలాగే ఒత్తిడి, డిప్రెషన్, వ్యసనాలను కారణాలుగా చెప్పవచ్చు. ఈ రుగ్మత ఉన్నవారిలో వివిధ లక్షణాల్లో కొన్ని కనిపిస్తుంటాయి. నీరసం, నిస్సత్తువ, తలనొప్పి మైగ్రెయిన్, శ్వాస సంబంధిత సమస్యలు, కడుపులో గుడగుడ అనిపించడం అలాగే హార్మోన్ల ప్రధానంగా ఒత్తిడి కలిగించే హార్మోన్ల ప్రభావం కారణం కావచ్చు. ఇక మీ విషయానికి వస్తే దాంపత్య లోపం ప్రధాన కారణంగా భావించక తప్పదు. మీ భర్త మీకు ఎందుకు దూరమవుతున్నారో తెలియడం లేదు. అతనికి శారీరక లోపాలు ఉన్నాయన్నారు. కానీ అవియేవో చెప్పలేదు. పెళ్లయిన కొత్తలో సరదాగా ఉన్నామని, తరువాత క్రమంగా మీకు దూరమయ్యారని చెప్పారు. కాబట్టి ఆయనలో మధుమేహం, రక్తపోటులాంటి సమస్యలు వచ్చి ఉండవచ్చు. లేదా యేవైనా సమస్యల వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతుండవచ్చు. వివాహేతర సంబంధం ఉండే అవకాశం కూడా ఉండవచ్చు. ఇవన్నీ ఊహలే తప్ప నిజంకావచ్చు, కాకపోవచ్చు. కాబట్టి మీరిద్దరూ కలిసి మంచి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. అవసరం అనిపిస్తే సెక్స్ సైకాలజిస్టును కలవండి. దీనితో పాటు ఇద్దరు ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. ఓర్పుగా అతన్ని మీ దారికి తెచ్చుకోండి. ఇద్దరూ రోజు వాకింగ్, వ్యాయామాలు, యోగలాంటివి సాధన చేయడం మంచిది. అలాగే మీరు ధ్యానం చేయడం అలవర్చుకోండి. వీటితో పాటు చక్కని అభిరుచులు అలవర్చుకోవడం, స్నేహ సంబంధాలు మెరుగుపరచుకోవడం మంచిది. మసాజ్ థెరపీకూడ కొన్ని సందర్భాలలో బాగా పనిచేస్తుంది. దీంతోపాటు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవడం చాలా అవసరం. అలాగే ఒత్తిళ్ళ నిర్వహణ, ఉద్వేగనిర్వహణ పట్ల అవగాహన పెంపొందించుకోవడం మంచిది. నొప్పి వచ్చినపుడు డాక్టర్లు రాసిన మందులు వేసుకుంటూ, దాంపత్య జీవితం మెరుగుపరచుకోండి. అలాగే జీవన శైలిని మార్చుకుంటే ఈ నొప్పులు, బాధల నుంచి బయటపడవచ్చు. ❑




# చలికాలంలో క్యారట్ హల్వా

**శీతాకాలంలో** ఏది తిన్నా వేడివేడిగా తినాలని కోరుకుంటాం. అంతేకాదు. శరీరానికి వెచ్చదనాన్ని పంచే పదార్థాలనూ మన మెనూలో చేర్చుకుంటాం. అలాంటి పదార్థాల్లో క్యారట్ హల్వా ముందుంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ స్వీట్ తయారీలో మన వాడే నెయ్యి, పాలు, నట్స్.. వంటి పదార్థాల్లో క్యాల్షియం, ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి వెచ్చదనాన్ని పంచడానికి తోడ్పడతాయి. అంతేకాదు. చలి వాతావరణం కారణంగా పెరిగే బద్ధకాన్ని దూరంచేసి తక్షణ శక్తిని, ఉత్సాహాన్ని అందించే సూపర్ రెసిపీ క్యారట్ హల్వానే అంటున్నారు నిపుణులు. సాధారణంగా స్వీట్ అనగానే చక్కెరే గుర్తొస్తుంది. చాలామంది క్యారట్ హల్వా తయారుచేసే క్రమంలో చక్కెరనే ఉపయోగిస్తుంటారు కూడా! కానీ చక్కెరకు బదులుగా బెల్లంతో ఈ హల్వా తయారుచేస్తే అటు రుచి పెరగడంతోపాటు ఇటు ఆరోగ్యం కూడా రెట్టింపవుతుందంటున్నారు నిపుణులు. మరి, చక్కెరకు బదులుగా బెల్లం ఉపయోగించి క్యారట్ హల్వా ఎలా తయారుచేయాలో చూద్దాం.



**కావాల్సినవి :** క్యారట్ తురుము - కప్పు, వెన్నతోకూడిన పాలు-కప్పు, బెల్లం తురుము -పావుకప్పు, నెయ్యి- టేబుల్ స్పూన్, జీడిపప్పు, బాదంపప్పులు-,పిస్తా, కిస్‌మిస్-గుప్పెడు, యాలకుల పొడి-టీస్పూన్.

**తయారీ :** ముందుగా స్టౌపై ప్యాన్ పెట్టి నెయ్యి కరిగించుకోవాలి. ఇందులో క్యారట్ తురుము వేసి పచ్చిదనం పోయేంతవరకు వేయించుకోవాలి. అపై ఇందులో పాలు పోసి మరగనివ్వాలి. ఈ క్రమంలో మిశ్రమం అడుగంటకుండా కలుపుతూ ఉండాలి. కాస్త దగ్గరపడుతున్నప్పుడు బెల్లం పొడి వేసి ఆగా కలపాలి. బెల్లం కరిగి మిశ్రమం చిక్కబడేంత వరకు కలుపుతూనే ఉండాలి. ఆపై ఇందులో యాలకుల పొడి, నట్స్ వేసికలపాలి. ఐదు నిమిషాల తర్వాత కాస్త నెయ్యి వేసి ఒకసారి కలిపి దించేసి సర్వ్ చేసుకుంటే హెల్దీ, టేస్టీ క్యారట్ హల్వా రెడీ ! ❑






# టి20లకు కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీ20ల్లో టీమిండియాకు కొత్తకెప్టెన్ రాక ఖాయం అయింది. త్వరలోనే హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా అధికారికంగా ప్రకటించనున్నారు. బిసిసిఐ పెద్దలు రోహిత్‌శర్మకు ఈ సమాచారం కూడా చేరవేసినట్లు తెలుస్తోంది. బోర్డులో సీనియర్ సభ్యుడు ఒకరు హార్ధిక్‌కు టి20 పగ్గాలు అప్పగించే విషయమై అధికారికంగా రోహిత్‌తోమాట్లాడారని బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. పొట్టిఫార్మాట్‌లో పాండ్యకు కెప్టెన్సీ కట్టబెట్టే ఆలోచనపట్ల రోహిత్‌కు ఎలాంటి అభ్యంతరాలు లేవని కూడా బిసిసిఐ అధికారి చెప్పినట్లు స్పోర్ట్స్ పత్రిక కథనం ఒకటి వెలుగులోకి వచ్చింది. వన్డేలు, టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగుతాడని బిసిసిఐ వర్గాలు వెల్లడించినట్లు ఆపత్రికి వెల్లడించింది. నూటన ఎంపిక కమిటీ నియామకం తర్వాత హార్ధిక్‌కు టి20 కెప్టెన్సీ అప్పగిస్తున్నట్లు అధికారికంగాప్రకటిస్తారని బిసిసిఐ వర్గాలేతెలిపాయి. శ్రీలంక సిరీస్‌కు ముందే ఈప్రకటన ఉంటుందని సమాచారం. 2023 వన్డే వరల్డ్‌కప్‌వరకూ రోహిత్‌శర్మ వన్డే కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఈ వరల్డ్‌కప్ సైకిల్‌ముగిసేంతవరకూ టెస్టుల్లోకూడా రోహిత్ టీమిండియాకు సారథ్యం వహిస్తాడు. జట్టుకోసం ఇంకా చాలాచేయగల సత్తా రోహిత్‌శర్మకు ఉన్నప్పటికీ ఆతడిపై భారం పెరుగుతుంది.

వయసును దృష్టిలోఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నారని బిసిసిఐ అంతర్గత సమాచారం. 2024 టి20 ప్రపంచకప్‌కోసం ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని సంస్థ భావిస్తోంది. కెప్టెన్సీ రోల్‌కు హార్ధిక్ సరైన ఎంపిక అని బోర్డు భావిస్తోంది. కొత్త సెలక్షన్ కమిటీ ఎన్నికయ్యాక నియామకం ప్రకటిస్తుందని అంచనా. టి20 ప్రపంచప్‌లో భారత్ ఫైనల్‌కు చేరలేకపోవడాన్ని బిసిసిఐ సీరియస్‌గా తీసుకుంది. కప్ గెలిచే జట్టును ప్రక్షాళన చేయాలిందేనని భావనతో ఉంది. ముందుగా సెలక్షన్ కమిటీపై వేటువేసింది. మూడుఫార్మాట్లకు ఒకే కెప్టెన్ అనే నిర్ణయానికి కట్టుబడిన బిసిసిఐ ఫార్మాట్ల వారీగా కెప్టెన్లను నియమించేందుకు సిద్ధం అయింది. కెప్టెన్లపై భారం తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. హార్ధిక్ పాండ్యను టి20ల్లో కెప్టెన్‌గాప్రకటిస్తే టీమిండియా చరిత్రలో ఇద్దరుకెప్టెన్లు అధికారికంగా ఉండటం ఇదే తొలిసారి అవుతుంది. టి20లకు ప్రత్యేక కెప్టెన్‌ను నియమించడంతోపాటు ధోనీకి డైరెక్టర్‌పదవిని అప్పగించి ఆఫార్మాట్‌పూర్తిబాధ్యతలను అప్పగిస్తారని ప్రచారం.

# బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు సూర్యకుమార్!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ వన్డేసిరీస్‌ముగిసాక టీమిండియా బంగ్లాదేశ్‌పర్యటనకు వెళుతోంది. బంగ్లాతోమూడు వన్డేలు, రెండు టెస్టులకు ప్లాన్‌చేసింది. వచ్చేనెల నాలుగు, ఏడు, పదితేదీల్లో 3వన్డేలుజరుగుతాయి. డిసెంబరు14న తొలి




టెస్టు, 22వ తేదీ రెండోటెస్టుజరుగుతుంది. ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాను బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు ఎంపికచేసారు. అయితే ఆనాటిక ఇజడేజాపూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడా అన్న డౌట్ లేకపోలేదు. ఆఫ్‌స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఎడమచేతివాటం స్పిన్నర్ అక్షర్‌ఫటేల్; లెఫ్ట్‌ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కల్దీప్‌యాదవ్‌లరూపంలో భారత్‌ముందు మూడు స్పిన్ ఆప్షన్లు ఉన్నాయి.నాలుగో స్పిన్నర్ కావాలనుకుంటే సౌరభ్ కుమార్‌ను ఆడించేఛాన్స్ ఉంది. ఇపుడు టి20ల్లో మంచి ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌ను బంగ్లా టెస్టుసిరీస్‌కు ఆడించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. సూర్యకుమార్ కూడా టెస్టు క్రికెట్‌కోరికను వెల్లడించాడు. సూర్యకుమార్‌కు టెస్టుజట్టులో స్థానం వస్తేటెస్టుక్రికెట్‌ను కూడా సూర్యకుమార్ తనకు అనుగుణంగా మలుచుకుని రాణిస్తాడని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.




# నోటికి చేతులు అడ్డుపెట్టి జర్మనీ ప్లేయర్ల నిరసన

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్‌పోటీల్లో జర్మనీ జట్టుసభ్యులు అనుసరించిన తీరు ఇపుడు ఆసక్తిగా మారింది. జట్టుప్లేయర్లు మొత్తం తమ చేతులతో నోళ్లమూసుకుని ఫోటోలకు ఫోజులిచ్చారు. ఫిఫా విధించిన నిబంధనలు, ఆతిథ్యదేశం ప్రవేశపెట్టిన నిబంధనలకు నిరసన తెలుపుతూ ఈచర్యలకు దిగారు.

బుధవారం నాటి గేమ్‌కు ముందే 11 మంది ప్లేయర్లు తమ నోటిని చేతులతో మూసుకుని ఫోజులిచ్చారు. జర్మనీ జపాన్‌తో తలపడాల్సి ఉంది. చేతి బాండ్లను వినియోగించడానికి వీలులేదని ఖతార్ ఆంక్షలు విధించడంపై నిరసన తెలిపారు. వన్‌లవ్ ఆర్మ్ బాండ్స్ ధరించినపక్షంలో వారిపై జరిమానా విధిస్తామని ఫిఫా ఆతిథ్యదేశం ఏడు యూరోపియన్ దేశాలను హెచ్చరించింది. ఈచేతి బాండ్లు సమ్మిళితశక్తి, భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని ఏడుజట్ల కెప్టెన్లు వాదిస్తున్నారు. అయితే వారు మాత్రం చేతిబాండ్లను ధరిస్తామని స్పష్టంచేస్తున్నారు.

ఖతార్‌లో మానవహక్కుల రికార్డు, చట్టాలు, స్వలింగసంపర్కులపట్ల నేరపూరిత చర్యలు చేపట్టడంపై ఇపుడు సర్వత్రా చర్చజరుగుతోంది. బుధవారం మ్యాచ్‌కు ప్రారంభం ముందే సాకర్ బాడీ ఫిఫా కెప్టెన్ చేతిబాండ్‌ను ధరించి ఉండటాన్ని హెచ్చరించింది. జర్మనీకోచ్ హాన్సీ ఫ్లిక్, సాకర్ సమాఖ్య అధ్యక్షుడు బెర్న్ న్యూడ్రాఫ్‌లు ఫిఫా నిర్ణయంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు.





# స్టేడియంలో చెత్తను ఏరిపారేసిన జపాన్‌ఫాన్స్

## ఫిఫా ఆతిథ్యదేశంలో జపనీయులకు ప్రశంసలు

**దోహా:** ఖతార్ వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో జపాన్ ఫ్యాన్స్ తమ పనితో అందరినీ ఆకర్షించారు. చెత్తగాళ్ల చెంప చెళ్లుమనిపించారు. పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే జపానీయులు ఫిఫా ప్రపంచకప్‌లోభాగంగా ఖతార్ ఈక్వెడార్ మ్యాచ్‌జరిగినతర్వాత చిందరవందరగా చెత్తతో నిండిన స్టేడియం చూసి తట్టుకోలేకపోయారు.

తమపనికాకపోయినా చెత్తను ఏరిశుభ్రంచేసారు. ఫిఫాప్రారంభం అయిన 20వతేదీ వేడుకలు ముగిసాక ఖతార్ ఈక్వెడార్‌మ్యాచ్‌జరిగింది. ఫ్యాన్స్ రచ్చరచ్చచేసారు. తినుబండారాలు, కూల్‌డ్రింక్స్ వాటర్‌బాటిళ్లు చెత్తడబ్బాల్లో వేయకుండా అక్కడేపడేసారు. దాంతో జపాన్‌కు చెందిన ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ కొంతమంది స్టేడియంలో కలియతిరుగుతూ ఇతర దేశాల ఫ్యాన్స్ పడేసిన చెత్త నంతా సంచుల్లోకి ఎత్తుతూ కనిపించారు. ఖతార్‌లోని యూట్యూబర్ ఈ దృశ్యాలను తన సోషల్‌మీడియాలో పంచాడు. తమ దేశం కాకపోయినా చూడటానికి వచ్చినసజపనీయులు తమచుట్టూపరిసరాలను శుభ్రంచేయడంపట్ల ఖతార్‌వాసులు కూడా వేనోళ్లప్రశంసించారు. జపాన్‌లో చాక్లెట్‌తిన్నా పేపరు జేబులో పెట్టుకుని చెత్తడబ్బా కనిపిస్తే అందులో వేస్తారు. అదే మనదేశంలో ఏంచేస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

# మార్టిన్ గప్తిల్‌ను రిలీజ్‌చేసిన కివీస్ క్రికెట్ బోర్డు!




**వెల్లింగ్టన్:** కివీస్ సీనియర్ ఆటగాడు మార్టిన్ గప్తిల్‌ను న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు సెంట్రల్ కాంట్రాక్టునుంచి విడుదలచేసింది. 36ఏళ్ల గప్తిలక్ష్ తనను కాంట్రాక్టునుంచి తప్పించాలని గతంలోనే కోరడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బోర్డుప్రకటించింది. సెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకోవడంతో గప్తిల్ ఇకపై ఐపిఎల్ వంటి టోర్నీల్లో ప్రపంచంలో ఎక్కడైనా ఆడేందుకు వీలు కలుగుతోంది. గప్తిల్ అభ్యర్థనను సమ్మతించడంతోపాటు వెంటనే విడుదలచేసామని న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. కివీస్ తరపున టి20ల్లో ఎక్కువ పరుగులుచేసిన ఆటగాడిగా గుర్తింపు పొందిన గప్తిల్ వన్డేల్లో కివీస్‌తరపున మూడో గరిష్ట స్కోరరుగా నిలిచాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌జట్టులో గప్తిల్‌సభ్యుడిగా ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లోకూడా ఆతడికి ఆడే అవకాశం లభించలేదు. గప్తిల్ బదులు టాప్ ఆర్డర్‌లో ఫిన్ అలెన్‌ను ఆడించేందుకు మేనేజ్‌మెంట్ ఆసక్తిచూపించింది. ప్రస్తుతం భారత్‌తోజరుగుతున్న సిరీస్‌కు గప్తిల్‌ను కివీస్‌బోర్డు ఎంపికచేయలేదు. కివీస్‌బోర్డును కాంట్రాక్టునుంచి విడుదలచేయాలనికోరడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. ట్రెంట్ బౌల్ట్, కాలిన్ డి గ్రాండ్‌హోం సైతం ఇదే విధంగా కోరారు. కాంట్రాక్టునుంచి విడుదలయినా తాను టి20లనుంచి రిటైర్‌కావడంలేదని, అందుబాటులో ఉంటే ఎంపికకకు పరిగణనలోనికి తసీఉకోవాలని కోరుతున్నట్లు గప్తిల్ తెలిపాడు. గప్తిల్‌స్థానంలో ఎవరిని తీసుకునేది తర్వాతప్రకటిస్తామని న్యూజిలాండ్ బోర్డుప్రకటించింది. మార్టిన్ మాకు అద్భుతబ్యాట్స్‌మాన్ అని వేరే అవకాశాలు అన్వేషించాలనుకుంటున్నపుడు అడ్డుకోవాలని భావించడంలేదని, కివీస్‌క్రికెట్‌చీఫ్ ఎగ్జిక్యూటివ్ డేవిడ్ వైట్ అన్నాడు. గప్తిల్‌నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపాడు.

# మాంచెస్టర్ యునైటెడ్‌కు రొనాల్డో గుడ్‌బై




**దోహా:** క్రిస్టియానో రోనాల్డో ఇపుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మాంచెస్టర్ యునైటెడ్‌నుంచి తక్షణమే వైదొలిగాడు. ఇపుడు తదుపరి చర్యలేమిటన్న అంశంపైపే సాకర్ ఫాన్స్‌లో ఉత్కంఠగా ఉంది. పోర్చుగల్ స్టార్ తన కాంట్రాక్టును మాంచెస్టర్‌తో ముగిసినట్లు వెల్లడించారు. 37 ఏళ్ల రోనాల్డో ఇప్పటికీ తన సమర్థతను శక్తి సామర్థ్యాలను నిరూపించుకోగలనని చెపుతున్నాడు. రోనాల్డోకు మాంచెస్టర్ క్లబ్‌నుంచి వారానికి 5.94 లక్షల డాలర్లు ఫీజురూపంలో అందేది. ఇపుడు చాంపియన్స్ లీగ్ క్లబ్‌కు సంతకంచేసేందుకు రొనాల్డో ఆసక్తితోఉన్నట్లు తెలుస్తోంది.యునైటెడ్ క్లబ్‌మేనేజర్ ఎరిక్ టెన్ హాగ్,క్లబ్ యాజమాన్యంపై ఇటీవలే రొనాల్డో విమర్శలు చేసాడు. ఇంచుమించు 50 లక్షలమంది ఇన్‌స్టా ఫాలోవర్లు ఉన్న రొనాల్డో ఎక్కువగా ఇతర ఆఫర్లు వస్తున్నా చాంపియన్స్ లీగ్ క్లబ్‌తరపునే ఆడేందుకు ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

# హెచ్‌పిలోనూ ఉద్యోగుల కోత

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో ఎదురవుతున్న సవాళ్లకు ఉద్యోగుల తొలగింపే ఏకైక సమాధానం అన్నట్లుగా కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటి తర్వాత మరొక కంపెనీ తన ఉద్యోగుల తొలగింపు ప్రణాళికలను ప్రారంభించాయి. తాజాగా ఇందులో కంప్యూటర్ల తయారీ కంపెనీ హెచ్‌పి కూడా చేరిపోయింది. హెచ్‌పి ఇది చిన్నప్పటి నుంచి మనలో చాలా మందికి పరిచయం ఉన్న కంప్యూటర్ల తయారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన దీని వ్యాపారాన్ని కూడా ప్రస్తుత మాంద్యం అతలాకుతలం చేస్తోంది. దీంతో ఫేస్‌బుక్, అమెజాన్, ట్విట్టర్ వంటి దిగ్గజాల తర్వాత హ్యూలెట్ ప్యాకర్డ్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. తన ప్లాన్‌లో భాగంగా కంపెనీ సుమారు 6వేల మందిని తొలగించేందుకు సిద్ధంగా ఉంది. మాంద్యం ఆవరించిన వేళ చాలా మంది ప్రజలు కొత్త వస్తువులను కొనేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో పర్సనల్ కంప్యూటర్లకు




భారీగా డిమాండ్ తగ్గింది. ఇది కంపెనీ ఆదాయం, లాభదాయకతలపై పెద్ద ప్రభావాన్నిచూపింది. రానున్న మూడేళ్లలో మొత్తంగా 10శాతం ఉద్యోగులను తొలగించాలని హెచ్‌పి యాజమాన్యం నిర్ణయంతీసుకుంది. గతంలో అమెరికాకు చెందిన చిప్ మేకర్ ఇంటెల్ కూడా ఇదే కారణంతో ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 వేల మందిలో 10 శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు కంపెనీ సిఇఒ ఎన్రిక్ లోర్స్ వెల్లడించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ఖర్చులు మొత్తం ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసినట్లు చెప్పారు. ఆ ఖర్చుల్లో దాదాపు 60శాతం కొత్త ఆర్థిక సంవత్సరంలో 2023లో తగ్గుతాయని వెల్లడించారు. ఈ ప్రణాళిక 2025 ఆర్థిక సంవత్సరం చివరినాటికి యేడాదికి 1.4బిలియన్ డాలర్లకు ఆదా చేస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుతంమూడవత్రైమాసికంలోప్రపంచ పిసి షిప్‌మెంట్‌లలో దాదాపు 20శాతం క్షీణత నమోదైందన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ లాభాలు నమోదు చేసినట్లయింది. అయితే చివరి అరగంటలో అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. త్వరలో ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే దేశీయంగా ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోవడంతో ఎట్టకేలకు సూచీలు లాభాలను నిలబెట్టుకోగలిగాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 91.62 పాయింట్లు పెరిగి 61,510.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 23.05 పాయింట్లు పెరిగి 18,267.25 పాయింట్ల వద్ద




నిలిచింది. ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెపిఐటి షేరు బుధవారం 6.38 శాతం పెరిగి రూ.727 వద్ద ముగిసింది. డెలివరీ స్టాక్స్ వరుసగా ఆరో రోజూ నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 5.3శాతం క్షీణించి రూ.317 వద్ద యేడాది కనిష్టానికి చేరింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.81 వద్ద స్థిరపడింది.

# వేలానికి ల్యాంకో అమర్‌కంటక్ పవర్

**ముంబై, నవంబరు 23:** అప్పుల్లో కూరుకు పోయిన ల్యాంకో అమర్ కంటక్ పవర్ అమ్మకానికి సిద్ధమైంది. దీనిని వేలం పాటలో దక్కించుకునేందుకు రెండు ప్రధాన దిగ్గజ కంపెనీలు పోటీ పడనున్నాయి. దేశంలోని ఇద్దరు ధనవంతులైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ ముఖాముఖి పోటీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) కూడా ఆర్ఇసి లిమిటెడ్ భాగస్వామ్యంతో వేలంలో నిలబడింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని




రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్ట్ కొనుగోలు రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం కంపెనీ ముందస్తుగా ఆఫర్ చేసింది. రిలయన్స్ ఈ బిడ్‌ను గెలిస్తే, దీని ద్వారా కంపెనీ తొలిసారిగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తుంది. నవంబరు 25న జరుగనున్న వేలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అదాని పవర్ తలపడనున్నాయి. దేశంలోని రెండు అతిపెద్ద కార్పొరేట్ సంస్థలు ఒకరిపై ఒకరు నేరుగా పోటీపడడం ఇదే తొలిసారి. పవర్ ఫైనాన్స్ కార్ప్, రిలయన్స్ లిమిటెడ్ కన్సార్టియం కూడా ఈ బిడ్ ప్రక్రియలో పాల్గొంటుంది. ఈ బిడ్‌ను ఆర్ఐఎల్ దక్కించుకుంటే కంపెనీ తొలిసారిగా థర్మల్ విద్యుత్ రంగంలోకి ప్రవేశిస్తుంది. రిజల్యూషన్ ప్లాన్ సమర్పణలో మొదటి రౌండ్‌లో ఆర్ఐఎల్ అత్యధిక బిడ్డర్‌గా నిలవగా, రెండో రౌండ్‌లో అదానీ పవర్ అగ్రస్థానంలో ఉందని నివేదికలో నిపుణులు తెలిపారు. పిఎఫ్‌సి- ఆర్ఇసి కన్సార్టియం రెండు రౌండ్లలో మూడవ స్థానం లో ఉంది. రెండో రౌండ్‌లో అదానీ రూ.2,950 కోట్లను బిడ్ చేసింది. అందులో 1800 కోట్ల రూపాయలు అడ్వాన్స్ పేమెంట్, మిగిలిన 1150 కోట్ల రూపాయలు ఐదేళ్లలో ఇవ్వనున్నారు. రిలయన్స్ రూ.2వేల కోట్లు ముందస్తు చెల్లింపు ప్రణాళికను రూపొందించింది. అయితే పిఎఫ్‌సి 10-12 సంవత్సరాలలో 3,870 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఆఫర్ చేసింది. నవంబరు 25న నిర్వహించనున్న వేలానికి అత్యధిక ధర పలికిన అదానీ పవర్ ఆఫర్ చేసిన 2,950 కోట్ల రూపాయలు బేస్ ధర. ఐదు రోజుల పాటు జరిగిన 51వ కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ సమావేశంలో వేలం పాటను నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై ఇప్పటి వరకు ఆర్ఐఎల్, అదానీ, పిఎఫ్‌సి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఐనాక్స్ గ్రీన్ లిస్టింగ్

**ముంబై, నవంబరు 23:** విండ్ పవర్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ అయిన ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లో లిస్టయింది. అయితే లిస్టింగ్ సమయంలో ఈ ఐపిఒ ఇష్యూ ధర కంటే తక్కువ ధరకు అంటే డిస్కౌంట్‌కు ఎక్ఛేంజీల్లోకి అరంగేట్రం చేసింది. ఎన్‌ఎస్‌ఇలో ఈస్టాక్ దాదాపు 8శాతం తగ్గింపుతో అంటే రూ.60.5, బిఎస్‌ఇలో దాదాపు రూ.60కి లిస్టయింది. స్టాక్ వాస్తవ ఇష్యూ బ్యాండ్ ధర రూ.61-65గా ఉంది. నవంబరు 11న ప్రారంభమైన ఈ ఐపిఒ ద్వారా కంపెనీ దాదాపు రూ.740కోట్లను సమీకరించింది. మార్కెట్లో స్టాక్ ఫ్లాట్‌గా లిస్టయింది. పునరుత్పాదక ఇంధన తయారీ రంగంలోని ఈ కంపెనీ ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మ్యూట్ రెస్పాన్స్ వచ్చిందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



అందుకే ఐపిఒ కేవలం 1.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన భాగం కేవలం 50 శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారులు 4.7 రెట్లుసబ్‌స్క్రైబ్ చేశారు. ఇష్యూలో రూ.370 కోట్ల విలువైన తాజా ఈక్విటీ విక్రయం మరియు దాని మాతృ సంస్థ ఐనాక్స్ విండ్ నుంచి అదే మొత్తంలో అమ్మకానికి ఆఫర్ ఉంది.

# వేదాంత మధ్యంతర డివిడెండ్ రూ.17.50

**న్యూఢిల్లీ, నవంబరు 23:** మైనింగ్ కంపెనీ వేదాంత లిమిటెడ్ మరోసారి భారీ డివిడెండ్‌ను వాటాదారులకు ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.17.50 చొప్పున 2022-23 సంవత్సరానికి మూడో మధ్యంతర డివిడెండ్ ఇవ్వాలని బోర్డు సమావేశంలో నిర్ణయించింది. ఈరూపంలో కంపెనీ రూ.6,505 కోట్లను చెల్లించనుంది. సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ స్థూల రుణ భారం రూ.58,597కోట్లుగా ఉంది. రుణాలు తీర్చడానికి బదులు వాటాదారులకు భారీ మొత్తంలో డివిడెండ్ ఇవ్వడానికి కంపెనీ ప్రాధాన్యం ఇచ్చింది. ఎందుకంటే కంపెనీలో ప్రమోటర్లకు పెద్ద మొత్తంలో వాటా ఉంది. దీంతో డివిడెండ్ రూపంలో



ప్రమోటర్లకు పెద్దమొత్తంలో నిధులు సమకూరనున్నాయి. డివిడెండ్ చెల్లింపునకు రికార్డ్ తేదీగా నవంబరు 30ని ప్రకటించింది. వేదాంత లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొదటి మధ్యంతర డివిడెండ్ కింద రూ.31.50, రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.19.50 చొప్పున ఇచ్చింది. ఈ మొత్తం కలిపి చూస్తే యేడాది కాలంలో 68.50 రూపాయల వరకు డివిడెండ్ కింద ఇచ్చింది.

# చైనా ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్తత !

**బీజింగ్, నవంబరు 23:** చైనాలో కరోనా మరోసారి విజృంభిస్తోంది. రోజుకి దాదాపు 20వేలకుపైగా కేసులు నమోదవుతున్నట్లు అంతర్జాతీయంగా తెలిసింది. తాజాగా ఆపిల్ ప్రధాన తయారీ భాగస్వామి అయిన ఫాక్‌కాన్‌కు చెందిన యూనిట్లలో కార్మికులు బయటకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న విడియోలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్‌తో పాటు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. వీరిని నిలువరించేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందితో వారు ఘర్షణకు దిగినట్లు తెలిసింది. దీంతో జెంగ్‌ఝౌలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు తెలుస్తోంది. పరిస్థితిని




అదుపులోకి తెచ్చేందుకు నిరసనకారులపై బాష్పవాయువు కూడా ప్రయోగించినట్లు సోషల్ మీడియాతో విడియోలు చక్కర్లు కొడుతున్నాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తమ వసతి గృహాల నుంచి బుధవారం వేకువజామున కార్మికులు ఒక్కసారిగా బయటకు వచ్చి నిరసనలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న కొంతమంది కార్మికులపై సెక్యూరిటీ సిబ్బంది చేయిచేసుకుంటున్న విడియోలు దర్శనమిస్తున్నాయి. అయితే ఈ విడియోలను ధ్రువీకరించడానికి ఎలాంటి అధికారిక ఆధారాలు లేకపోవడం విశేషం. దాదాపు నెలన్నర క్రితం కొవిడ్ లాక్‌డౌన్లకు భయపడి అనేక మంది సిబ్బంది జెంగ్‌ఝౌ ప్లాంట్ నుంచి పారిపోయినట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. ఈ ప్లాంటులో దాదాపు రెండు లక్షలకుపైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో లక్ష మంది బయటకు వెళ్లిపోవడంతో కంపెనీ భారీ ఎత్తున కొత్త సిబ్బందిని నియమించుకుంది.

# డాక్టర్ రెడ్డీస్‌పై అమెరికాలో దావా

**వాషింగ్టన్, నవంబరు 23:** రెవ్‌లిమిడ్ ఔషధానికి సంబంధించి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ (డిఆర్‌ఎల్)తో పాటు సెల్‌జీన్, బ్రిస్టల్ మయర్స్ స్క్విబ్ తదితర దేశీయ జనరిక్ ఔషధ కంపెనీలపై అమెరికాలో యాంటీ-ట్రస్ట్ దావా దాఖలైంది. రెవ్‌లిమిడ్ పేటెంట్ వివాద పరిష్కార విషయంలో ఆయా సంస్థలు వ్యవహరించిన తీరును తప్పుబడుతూ నవంబరు 18న ఈ దావా దాఖలైనట్లు డిఆర్‌ఎల్ వెల్లడించింది. తమపై ఆరోపణల్లో ఎలాంటి పస లేదని, లిటిగేషన్‌ను దీటుగా ఎదుర్కొంటామని డిఆర్‌ఎల్ స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.